RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973

SRAVANTHI Enterprises

OFFSET PRINTERS



We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ 07 జూన్ 2026 ఆదివారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:22 | సంచిక:7

# కోహెడ ఫ్రూట్ మార్కెట్ రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు

## కోహెడ అంతర్జాతీయ సమీకృత ఫ్రూట్ మార్కెట్ తెలంగాణ వ్యవసాయ రంగానికి కొత్త దిశ

## రైతుల ఆదాయ వృద్ధి, వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తులే ప్రభుత్వ లక్ష్యం: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**రంగారెడ్డి ప్రజాబలం ప్రతినిధి:** శనివారం సాయంత్రం కోహెడ లో అంతర్జాతీయ సమీకృత ఫ్రూట్ మార్కెట్ నిర్మాణానికి,ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ కాంప్లెక్స్ కు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసారు.

శంకుస్థాపన కార్యక్రమంలో ఎంపీ లు వేం నరేందర్ రెడ్డి,చామల కిరణ్ కుమార్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు,శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎంఎల్ ఏ లు మల్ రెడ్డి

మిగతా 4 లో

# ఆర్థిక సలహా మండలి(ఈఏసీ) సభ్యులతోప్రధాని సమావేశం



న్యూఢిల్లి జూన్ 6 ; ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అనిశ్చితులు నెలకొన్న వేళ భారత ప్రధాని నరేంద్ర మోదీ శనివారం ఆర్థిక సలహా మండలి(ఈఏసీ) సభ్యులతో సమావేశమయ్యారు. మన దేశ ఆర్థిక వృద్ధిని మరింత బలోపేతం చేసేందుకు అవసరమైన వ్యూహాలు, చర్యలు గురించి చర్చించారు. సామాన్య ప్రజల జీవన సౌలభ్యం, వ్యాపార నిర్వహణ సౌలభ్యాలను మెరుగుపరచడమే లక్ష్యంగా చేపట్టాల్సిన సంస్కరణలపై ఈ సమావేశంలో ప్రధానం గా చర్చించారు. ప్రస్తుతం పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు భారత్?పై, అలాగే ప్రపంచంపై చూపే ప్రభావంపై కూడా ఈ సమావేశంలో చర్చించారు. రిజర్వ్? బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్?బీఐ) మానిటరీ పాలసీ కమిటీ (ఎంపీసీ) సమావేశం జరిగిన మరుసటి రోజే ఈ సమావేశం జరగడం గమనార్హం.

మిగతా 2లో

## విశ్వవేదికపై సింగరేణి జెండా

వార్తా 2 లో

# కేంద్ర ప్రభుత్వ ఉదాసీనత వల్లే నీట్ పరీక్షల వైఫల్యం

## టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్

**నాంపల్లి ప్రజాబలం ప్రతినిధి:**ప్రధాని చేతగాని తనం వల్ల లక్షలాది విద్యార్థులు రోడ్డున పడే పరిస్థితి దాపురించింది





దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో కేంద్ర ప్రభుత్వం చెలగాటమాడుతోంది.

నీట్-యూజీ 2026 పరీక్ష పేపర్ లీక్ ఆరోపణల నేపథ్యంలో పరీక్షను రద్దు చేయడం కేంద్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం.



నీట్ పరీక్ష వైఫల్యానికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలివిద్యార్థులు నెలల తరబడి కష్టపడి సిద్ధమైతే, ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా వారి శ్రమ వృథా అయింది.చైనా వారు దేశంలో చొచ్చుకొని కేంద్ర ప్రభుత్వ చేతగాని తనం కేంద్ర ప్రభుత్వ ఉదాసీనత వల్లే నీట్ పరీక్షల వైఫల్యంనష్టపోయిన విద్యార్థుల కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందిసిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా పాలన ప్రభుత్వం విద్యా వైద్యంపై ప్రత్యేక దృష్టి ఐదు రాష్ట్రాలు ఎన్నికలు పూర్తికాగానే సామాన్య ప్రజలపై కేంద్ర ప్రభుత్వం భారాన్నివేస్తూ ఎల్పిజి పెట్రోల్ డీజిల్ ధరలు పెంచింది

# మెగా జాబ్ మేళాను ప్రారంభించనున్న మంత్రి మహమ్మద్ అజారుద్దీన్

వార్తా 2 లో

# సెమీ కండక్టర్ పరిశ్రమలకు తెలంగాణ అనుకూలం

## ఇక్కడ పెట్టుబడులు పెట్టేలా మలేషియా కంపెనీలను ప్రోత్సహించండి
## భవిష్యత్తు అవసరాలు, సవాళ్లను ఎదుర్కొనేలా 'ఎకో సిస్టం' అభివృద్ధి
## మలేషియా అత్యున్నత స్థాయి బృందం భేటీలో మంత్రి శ్రీధర్ బాబు

సెమీకండక్టర్ పరిశ్రమల ఏర్పాటుకు దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణ అత్యంత అనుకూలమని... ఇక్కడ పెట్టుబడులు పెట్టేలా మలేషియా కంపెనీలను ప్రోత్సహించాలని ఆ దేశ ప్రతినిధుల బృందాన్ని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా, రాబోయే రోజుల్లో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనేలా ప్రపంచస్థాయి సదుపాయాలతో కూడిన సెమీ కండక్టర్ 'ఎకో సిస్టం'ను అందుబాటులోకి తెచ్చేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామన్నారు. మలేషియా -- పెనాంగ్ డిప్యూటీ సీఎం వైబీ





జగదీప్ సింగ్ దియో నేతృత్వంలోని ఆ దేశ అత్యున్నత స్థాయి ప్రతినిధుల బృందం శనివారం డా. బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసింది. 'తెలంగాణ-మలేషియా(పెనాంగ్)' మధ్య సెమీ కండక్టర్లు, ఎలక్ట్రానిక్స్ తయారీ, ఏఐ, ఇన్నోవేషన్స్, హ్యూమన్ క్యాపిటల్ డెవలెప్ మెంట్ తదితర రంగాల్లో పరస్పర సహకారానికి గల అవకాశాలపై ప్రత్యేకంగా చర్చించారు. చిప్ డిజైన్, ఎలక్ట్రానిక్స్, అధునాతన సాంకేతిక రంగాల్లో హైదరాబాద్ అంతర్జాతీయ కేంద్రంగా ఎదుగుతోందని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. సెమీ కండక్టర్స్, ఎలక్ట్రానిక్స్ తయారీ, అడ్వాన్స్ మ్యానుఫ్యాక్చరింగ్, ఎమర్జింగ్ టెక్నాలజీస్, లైఫ్ సైన్సెస్, బయో టెక్నాలజీ, క్లీన్ ఎనర్జీ, ఏరో స్పేస్, డిఫెన్స్, ప్రెసిషన్ ఇంజినీరింగ్ తదితర రంగాల్లో తెలంగాణలో అపార అవకాశాలు ఉన్నాయన్నారు. 'గ్లోబల్ ఇన్వెస్ట్ మెంట్ డెస్టినేషన్'గా తెలంగాణను తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున తీసుకుంటున్న చర్యలను వివరించారు. తెలంగాణ ను దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా తీర్చిదిద్దేందుకు అంతర్జాతీయ భాగస్వామ్యాలకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందన్నారు. సెమీకండక్టర్ అసెంబ్లీ, టెస్టింగ్, ప్యాకేజింగ్ రంగాల్లో పెనాంగ్‌కు ఉన్న అనుభవం... గ్లోబల్ సెమీకండక్టర్ హబ్‌గా తెలంగాణ ఎదిగేందుకు ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. "తెలంగాణ లాంటి ప్రగతిశీల రాష్ట్రంతో కలిసి పనిచేసేందుకు ఆసక్తిగా ఉన్నాం. ఇరు ప్రాంతాల మధ్య పరస్పర సహకారాన్ని బలోపేతం చేసేలా సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసుకుని ముందుకెళ్తాం" అని వైబీ జగదీప్ సింగ్ దియో పేర్కొన్నారు.





**నాంపల్లి ప్రజాబలం ప్రతినిధి:**చేప పంపిణీ ప్రసాదం .. ఏర్పాట్లను సహచర మంత్రి వాకిటి శ్రీహరి, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్ తో కలిసి ఏర్పాట్లను పరిశీలిస్తున్న రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

## జలమండలి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో మొగుళ్ళ రాజి రెడ్డి ఘన విజయం

వార్తా 4 లో

## ములుగు జిల్లాలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి సీతక్క

వార్తా 12 లో

ప్రజాబలం

07 జూన్ 2026 ఆదివారం

## భారత ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపు.

భారత ఆర్థిక వ్యవస్థ మరోసారి బలమైన వృద్ధిని నమోదు చేసింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి విడుదలైన ప్రొవిజనల్ అంచనాల ప్రకారం దేశ స్థూల దేశీయోత్పత్తి 7.7 శాతం వృద్ధి చెందింది. నామినల్ జీడీపీ 8.9 శాతం పెరిగింది. తయారీ, సేవలు, వాణిజ్య రంగాల అద్భుత ప్రదర్శనతో ఆర్థిక వ్యవస్థకు ఊతం లభించగా, వ్యవసాయం, మత్స్య రంగాలు కూడా కీలక పాత్ర పోషించాయి.ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అనిశ్చిత పరిస్థితులు కొనసాగుతున్నప్పటికీ, భారత్ మరోసారి తన ఆర్థిక శక్తిని చాటుకుంది. గణాంకాలు, కార్యక్రమ అమలు మంత్రిత్వ శాఖ విడుదల చేసిన 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ప్రొవిజనల్ అంచనాల ప్రకారం దేశ స్థూల దేశీయోత్పత్తి 7.7 శాతం వృద్ధి నమోదు చేసింది. గత ఆర్థిక సంవత్సరంలో నమోదైన 7.1 శాతం వృద్ధితో పోలిస్తే ఇది మరింత మెరుగైన ఫలితం. ముఖ్యంగా తయారీ, సేవలు, వాణిజ్య రంగాల అద్భుత ప్రదర్శన దేశ ఆర్థిక వ్యవస్థను ముందుకు నడిపించగా, వ్యవసాయం, మత్స్య రంగాలు కూడా కీలక పాత్ర పోషించాయి.ఆర్థిక నిపుణుల అభిప్రాయం ప్రకారం, ప్రపంచంలోని ప్రధాన ఆర్థిక వ్యవస్థలు మందగమన ఒత్తిడిని ఎదుర్కొంటున్న సమయంలో భారత్ 7.7 శాతం వృద్ధిని నమోదు చేయడం దేశ ఆర్థిక పునాదులు ఎంత బలంగా ఉన్నాయో చూపిస్తోంది. దేశీయ వినియోగం పెరగడం, పెట్టుబడులు విస్తరించడం, పారిశ్రామిక ఉత్పత్తి పెరగడం వంటి అంశాలు ఈ వృద్ధికి దోహదపడ్డాయి. జీడీపీ అంటే ఒక దేశంలో ఒక ఆర్థిక సంవత్సరంలో ఉత్పత్తి అయిన అన్ని వస్తువులు, సేవల మొత్తం విలువ. ఒక దేశ ఆర్థిక ఆరోగ్యాన్ని కొలిచే ప్రధాన ప్రమాణంగా జీడీపీను పరిగణిస్తారు పెరగడం అంటే ఆర్థిక కార్యకలాపాలు విస్తరించడం, ఉద్యోగాలు పెరగడం, ఆదాయాలు మెరుగుపడటం వంటి సంకేతాలను ఇస్తుంది.ప్రొవిజనల్ అంచనాల ప్రకారం 2025-26 ఆర్థిక సంవత్సరంలో రియల్ స్థిర ధరల వద్ద రూ.323.12 లక్షల కోట్లకు చేరుకుంది. 2024-25లో ఇది రూ.299.89 లక్షల కోట్లుగా ఉంది. మరోవైపు నామినల్ (ప్రస్తుత ధరల వద్ద) రూ.346.36 లక్షల కోట్లకు చేరుకుని 8.9 శాతం వృద్ధిని నమోదు చేసింది.ఇది కేవలం సంఖ్యల పెరుగుదల మాత్రమే కాదు. దేశంలో ఉత్పత్తి, వినియోగం, పెట్టుబడులు, సేవల రంగ కార్యకలాపాలు మరింత విస్తరించాయని సూచించే సంకేతం.దేశ ఆర్థిక వ్యవస్థను ముందుకు నడిపించడంలో సేవల రంగం మరోసారి ప్రధాన పాత్ర పోషించింది. బ్యాంకింగ్, బీమా, రియల్ ఎస్టేట్, ఐటీ, కమ్యూనికేషన్, రవాణా, హోటళ్లు, వాణిజ్య రంగాల్లో నమోదైన వృద్ధి ఆర్థిక వ్యవస్థకు బలాన్ని ఇచ్చింది. సేవల రంగం 9.3 శాతం వృద్ధిని నమోదు చేయడం ద్వారా జీడీపీ పెరుగుదలలో అత్యధిక వాటా అందించింది. ప్రపంచవ్యాప్తంగా డిజిటల్ సేవలకు పెరుగుతున్న డిమాండ్ కూడా దీనికి తోడ్పడింది.'మేక్ ఇన్ ఇండియా', ఉత్పత్తి అనుసంధాన ప్రోత్సాహక పథకాలు, మౌలిక వసతుల అభివృద్ధి వంటి చర్యల ప్రభావంతో తయారీ రంగం బలంగా ముందుకు సాగుతోంది. తయారీ, వాణిజ్యం, రవాణా, కమ్యూనికేషన్ వంటి రంగాలు రెండంకెల వృద్ధి నమోదు చేయడం దేశ పారిశ్రామిక సామర్థ్యం పెరుగుతున్నదనే సంకేతం.పారిశ్రామిక, సేవల రంగాలతో పోలిస్తే వ్యవసాయ రంగ వృద్ధి తక్కువగా ఉన్నప్పటికీ, 3.2 శాతం వృద్ధితో ఆర్థిక వ్యవస్థకు స్థిరత్వాన్ని అందించింది. ముఖ్యంగా వ్యవసాయం, మత్స్య రంగాలు ప్రాథమిక రంగ వృద్ధికి కారణమయ్యాయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడటం దేశీయ వినియోగాన్ని పెంచడంలో కూడా సహకరించింది.ఆర్థిక నిపుణులు ఎక్కువగా గమనించే సూచికల్లో ఒకటి. ఇది దేశంలో కొత్త ఫ్యాక్టరీలు, యంత్రాలు, మౌలిక వసతుల నిర్మాణం వంటి పెట్టుబడులను సూచిస్తుంది. 2025-26లో ఉఈఅఈ 7.5 శాతానికి పైగా వృద్ధి నమోదు చేయడం పెట్టుబడిదారుల విశ్వాసాన్ని సూచిస్తోంది. ఇదే భవిష్యత్తులో ఉద్యోగాల సృష్టికి, ఆర్థిక విస్తరణకు బాటలు వేస్తుంది.2025-26 ఆర్థిక సంవత్సరం చివరి మూడు నెలలు (జనవరి-మార్చి) కూడా దేశ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉందని నిరూపించాయి.అమెరికా, యూరప్, చైనా వంటి ప్రధాన ఆర్థిక వ్యవస్థలు వృద్ధి మందగమనాన్ని ఎదుర్కొంటున్న సమయంలో భారత్ 7.7 శాతం ఉఆఖ వృద్ధిని నమోదు చేయడం విశేషం. ప్రపంచ పెట్టుబడిదారులకు, అంతర్జాతీయ సంస్థలకు ఇది సానుకూల సంకేతంగా మారింది.ఆర్థిక వ్యవస్థలో సేవలు, తయారీ, పెట్టుబడులు, వినియోగం వంటి కీలక రంగాలు ఒకేసారి బలపడటం భారత వృద్ధికి ప్రధాన కారణమని నిపుణులు చెబుతున్నారు. రాబోయే సంవత్సరాల్లో కూడా ఇదే ఊపు కొనసాగితే భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించే లక్ష్యానికి మరింత చేరువ కానుంది.రాబోయే ఆర్థిక సంవత్సరంలో వివిధ త్రైమాసికాల వారీగా జీడీపీ వృద్ధి రేటు హెచ్చుతగ్గులతో సాగనుందని ఆర్‌బీఐ నివేదిక స్పష్టం చేస్తోంది. ఇందులో భాగంగా మొదటి త్రైమాసికంలో వృద్ధి రేటు 6.6 శాతంగా నమోదవుతుందని అంచనా వేయగా, అది రెండూ త్రైమాసికం నాటికి స్వల్పంగా తగ్గి 6.3 శాతానికి పరిమితం కానుంది. అయితే ఆ తర్వాత నుంచి ఆర్థిక వ్యవస్థ మళ్లీ పుంజుకుని మూడో త్రైమాసికంలో 6.5 శాతానికి, ఇక ఆఖరిదైన నాలుగో త్రైమాసికంలో అత్యధికంగా 6.8 శాతానికి చేరుకుంటుందని ఆర్‌బీఐ లెక్కగట్టింది.మరోవైపు దేశంలో ఆహార ఉత్పత్తుల ధరలు , వాటి లభ్యతపై ప్రస్తుతం అనిశ్చితి కొనసాగుతోందని ఆర్‌బీఐ ఆందోళన వ్యక్తం చేసింది. సాధారణం కంటే తక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్న నైరుతి రుతుపవనాల అంచనాలు, అలాగే 'ఎల్ నినో' ప్రభావం వల్ల వ్యవసాయ రంగానికి ఇబ్బందులు ఎదురై, ఆహార రంగంపై తీవ్ర ఒత్తిడి ఉంటుందని గవర్నర్ వివరించారు. దేశంలో ద్రవ్యోల్బణం (ధరల పెరుగుదల) మరింత పెరిగే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని సమీక్షా కమిటీ అభిప్రాయపడింది. అయినప్పటికీ, ప్రస్తుత క్లిష్ట పరిస్థితుల్లో ఎలాంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోకుండా, అంతర్జాతీయ , దేశీయ మార్కెట్లపై మరింత స్పష్టత వచ్చే వరకు వేచి చూడడమే ఉత్తమమని ద్రవ్య విధాన కమిటీ భావించినట్లు గవర్నర్ స్పష్టం చేశారు.

# ఆర్థిక సలహా మండలి(ఈఏసీ) సభ్యులతోప్రధాని సమావేశం

మొదటి పేజీ తరువాయి

భారత్ వృద్ధి పథం

కాగా, శుక్రవారం ఆర్?బీఐ గవర్నర్ కీలక ప్రకటనలు చేశారు. ప్రస్తుతం భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, ద్రవ్యోల్బణంపై ఆందోళనలు, సప్లై చెయిన్ అంతరాయాలు ఉన్నప్పటికీ, రెపోరేటును 2.52 శాతం వద్ద యథాతథంగా ఉంచుతున్నట్లు ప్రకటించారు. ఈ విషయంలో తాము తటస్థ వైఖరిని అవలంబిస్తున్నామని స్పష్టం చేశారు.

ఆర్?బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా మాట్లాడుతూ, స్థూల ఆర్థిక పరిస్థితులను సమీక్షించిన తర్వాత, లిక్విడిటీ అడ్జస్ట్?మెంట్? ఫెసిలిటీ కింద రెపో రేటును మార్చకుండా 5.25 శాతం వద్దే ఉంచాలని ఎంపీసీ నిర్ణయించిందని చెప్పారు. దీని ప్రకారం, స్టాండింగ్ డిపాజిట్ ఫెసిలిటీ 5 శాతం వద్ద, మార్జినల్? స్టాండింగ్ ఫెసిలిటీ, బ్యాంక్? రేటు 5.5 వద్ద కొనసాగుతాయని స్పష్టం చేశారు. ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక వ్యవస్థ తీవ్రమైన అనిశ్చితితో ఉందని, కీలకమైన వాణిజ్య మార్గాలు, సప్లై చెయిన్?లకు అవాంతరాలు ఏర్పడుతున్నాయని అన్నారు. వీటికి తోడు మార్కెట్ ఒడుదొడుకులు లాంటి సవాళ్లు ఎదుర్కొంటున్నామని ఆయన పేర్కొన్నారు. అయితే గతంలో వచ్చిన ఇలాంటి పరిస్థితులతో పోల్చితే, నేడు భారత్? మరింత పటిష్టంగా ఉందని, సంక్షోభాలను సమర్థవంతంగా ఎదుర్కొంటోందని అన్నారు. అయితే ప్రస్తుతం ఎదురవుతున్న అవాంతరాలను మనదేశ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి వచ్చిన ఒక అవకాశంగా పాలసీదారులు ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు.

ఇంధన దిగుమతులు తగ్గించుకోవాలి!

పశ్చిమాసియా సంక్షోభం తీవ్రమవుతున్న నేపథ్యంలో, గత నెలలో ప్రధాని మోదీ భారత పౌరులకు 7 విజ్ఞప్తులు చేశారు. ప్రధానంగా దిగుమతి చేసుకునే ఇంధనంపై ఆధారపడడం తగ్గించాలని, ప్రత్యామ్నాయ ఇంధన వనరులను ఉపయోగించి, దేశ ఆర్థిక రక్షణకు సహకరించాలని ప్రజలను కోరారు. వీటితోపాటు ఇంటి నుంచి పనిచేయడం (వర్క్? ఫ్రమ్? హోమ్?)కు ప్రాధాన్యత ఇవ్వాలని, ఇంధన వినియోగాన్ని తగ్గించాలని అన్నారు. కనీసం ఒక ఏడాదిపాటు విదేశీ ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని సూచించారు. స్వదేశీ ఉత్పత్తులను మాత్రమే వాడాలని, వంట నూనెల వినియోగాన్ని తగ్గించాలని అన్నారు. ప్రకృతి వ్యవసాయం (నేచురల్ ఫార్మింగ్?) వైపు మళ్లాలని, బంగారం కొనుగోళ్లను నియంత్రించాలని పేర్కొన్నారు.

అంతేకాదు ముడి చమురు ధరల్లో వచ్చే ఒడుదొడుకులను తట్టుకోవడానికి, భారతదేశ రవాణా విధానంలో మార్పు రావాలని ప్రధాని మోదీ కోరారు. మెట్రో, ప్రభుత్వ రవాణా సౌకర్యాలను ఉపయోగించాలని, పెట్రోల్?, డీజిల్ వినియోగాన్ని తగ్గించాలని విజ్ఞప్తి చేశారు. ప్రైవేటు వాహనాలు తప్పనిసరి అయినప్పుడు 'కార్ పూలింగ్?' పద్ధతిని ఎంచుకోవాలని, వీలైనంత వరకు ఎలక్ట్రిక్ వాహనాలు వినియోగాన్ని పెంచాలని సూచించారు. వస్తువుల రవాణా కోసం రైల్వే మార్గాలను వాడుకోవాలని అన్నారు.

అంచనాలను మించి

ఇదిలా ఉండగా, జూన్ 5న విడుదలైన అధికారిక గణాంకాల ప్రకారం, 2025-26 ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికం (క్యూ4)లో భారత ఆర్థిక వ్యవస్థ మార్కెట్ అంచనాలకు మించి రాణించింది. వార్షిక ప్రాతిపదికన వాస్తవ స్థూల దేశీయోత్పత్తి (రియల్ జీడీపీ) వృద్ధిరేటు 7.8 శాతంగా ఉండగా, పూర్తి సంవత్సర వృద్ధి రేటు 7.7 శాతంగా నమోదు అయ్యింది.

స్థిర ధరల ప్రకారం, 2025-26 నాలుగో త్రైమాసికంలో వాస్తవ జీడీపీ రూ.87.77 లక్షల కోట్లుగా అంచనా వేశారు. ఇది గత ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.81.40 లక్షల కోట్ల కోట్ల కంటే చాలా ఎక్కువ. ఇక ప్రస్తుత త్రైమాసికానికి నామినల్ జీడీపీ రూ.94.65 లక్షల కోట్లుగా అంచనా.

# మెగా జాబ్ మేళాను ప్రారంభించనున్న మంత్రి మహమ్మద్ అజారుద్దీన్



హైదరాబాద్, జూన్ 6:తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ (ు+వీఖీజ) ఆధ్వర్యంలో నిరుద్యోగ మైనారిటీ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో జూన్ 9, 2026న నాంపల్లిలోని రెడ్ రోజ్ ప్యాలెస్‌లో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ప్రకటించింది.

ఈ జాబ్ మేళాను గౌరవ మైనారిటీస్ వెల్ఫేర్, పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ మరియు గవర్నమెంట్ రిలేషన్స్ శాఖ మంత్రి జనాబ్ మహమ్మద్ అజారుద్దీన్ ప్రారంభించనున్నారు. ఈ నియామక కార్యక్రమంలో ఐటీ, బ్యాంకింగ్, ఫైనాన్స్, హెల్త్‌కేర్, మాన్యుఫాక్చరింగ్, లాజిస్టిక్స్, హాస్పిటాలిటీ మరియు కస్టమర్ సర్వీసెస్ తదితర రంగాలకు చెందిన 40 నుండి 50 ప్రముఖ సంస్థలు పాల్గొననున్నాయి.

మైనారిటీ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించి వారిని ఆర్థికంగా బలోపేతం చేయాలన్న గౌరవ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ గారి సంకల్పానికి ఈ కార్యక్రమం నిదర్శనంగా నిలుస్తుందని అధికారులు తెలిపారు. అర్హత కలిగిన మైనారిటీ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

టీజీఎంఎఫ్‌సీ చైర్మన్ మొహమ్మద్ ఒబేదుల్లా కొత్వాల్ మాట్లాడుతూ, ఈ జాబ్ మేళా ఉద్యోగార్థులను ప్రముఖ కంపెనీలతో అనుసంధానం చేసే ముఖ్యమైన వేదికగా నిలుస్తుందని తెలిపారు.

ఈ సందర్భంగా టీజీఎంఎఫ్‌సీ చైర్మన్ మొహమ్మద్ ఒబేదుల్లా కొత్వాల్, మైనారిటీ సంక్షేమ శాఖ సీనియర్ అధికారులు, పాల్గొనే సంస్థల ప్రతినిధులు మరియు ఇతర ప్రముఖులు హాజరయ్యారు.

# విశ్వవేదికపై సింగరేణి జెండా

**మైన్స్ రెస్క్యూ పోటీల్లో ప్రథమ బహుమతి**

**అంతర్జాతీయ స్థాయిలో సరికొత్త రికార్డు**

**చైనా, కెనడా, ఆస్ట్రేలియా దేశాల జట్లను వెనక్కినెట్టి ఘన విజయం**

**రెస్క్యూ జట్టును అభినందించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**



అంతర్జాతీయ వేదికపై తెలంగాణ ఖ్యాతిని చాటిన సింగకేణి రెస్క్యూ జట్టును ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శనివారం అభినందించారు. హైదరాబాద్‌లోని మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను సింగరేణి సీఎండీ జ్యతి బుద్ధ ప్రకాష్ తో కలిసి రెస్క్యూ జట్టు మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా వారు సాధించిన ప్రతిష్ఠాత్మక ట్రోఫీలను, మెడల్స్ ను డిప్యూటీ సీఎంగారికి అందించారు. ఈ సందర్భంగా రెస్క్యూ టీం సభ్యులను ఉప ముఖ్యమంత్రి ప్రత్యేక అభినందించారు.

భూగర్భ గనుల రక్షణలో తామెప్పుడూ అగ్రగామినే అని సింగరేణి సంస్థ ప్రపంచ వేదికపై మరోసారి నిరూపించిందన్నారు. జాంబియా దేశంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన అంతర్జాతీయ మైన్స్ రెస్క్యూ పోటీలలో (×త్వతీఅఫ్ఊశీఝశ్రీ వీఱఅవం =వంఎబవ జశీఎజూవ్‌ఱశీఅ) సింగరేణి రెస్క్యూ జట్టు అద్భుత ప్రదర్శనతో విశ్వవిజేతగా నిలవడం సంతోషకరమని అన్నారు. చైనా, కెనడా, ఆస్ట్రేలియా, పోలాండ్, కొలంబియా వంటి గనులు అధికంగా ఉండే దిగ్గజ దేశాల జట్లతో పోటీపడి... భూగర్భ రెస్క్యూ విభాగంలో (ఖఅనవతీస్త్రతీశీబఅన వీఱఅవం =వంఎబవ) ప్రథమ బహుమతి కైవసం చేసుకోవడం గర్వకారణమని అన్నారు. గనుల్లో ప్రమాదాలు జరిగినప్పుడు, విపత్కర పరిస్థితులు ఎదురైనప్పుడు రెస్క్యూ సిబ్బంది తమ ప్రాణాలను పణంగా పెట్టి అందించే సేవలు అసమానమైనవని కొనియాడారు.

సింగరేణిని కేవలం ఒక బొగ్గు ఉత్పత్తి సంస్థగానే కాకుండా, అన్ని రంగాల్లోనూ అగ్రగామిగా నిలిపేందుకు మా ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని డిప్యూటీ సీఎం అన్నారు. గనుల్లో అత్యంత కఠినమైన పరిస్థితుల్లో పనిచేసే మన రెస్క్యూ సిబ్బంది నైపుణ్యం, అంతర్జాతీయ పోటీల ద్వారా ప్రపంచానికి తెలిసిందన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్ (పి అండ్ పి) కె. వెంకటేశ్వర్లు, జీఎం (కో-ఆర్డినేషన్, మార్కెటింగ్) టి. శ్రీనివాస్, రెస్క్యూ జీఎం శ్రీనివాసరెడ్డి, రెస్క్యూ జట్టు సభ్యులు మరియు సింగరేణి ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రెండు ప్రభుత్వాల్లో తేడా లేదు...

నెల్లూరు, జూన్ 6, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అంటే ఒకప్పుడు ఎమ్మెల్యేలు భయపడే వారు. ఆయన నిత్యం డేగకళ్లతో వారి పనితీరును గమనించే వారని ఒకింత కంట్రోల్ లో ఉండేవారు. కానీ 2024 ఎన్నికల్లో కొత్తవారు ఎన్నికయిన తర్వాత పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. చంద్రబాబు ఎదుట ఒకింత భయం నటిస్తున్నా నియోజకవర్గాల్లో వారు చేయాల్సింది చేస్తున్నారు. చంద్రబాబు ఇచ్చిన వార్నింగ్ లను అసలు లెక్క చేయడం లేదు. తమ పని తాము చేసుకుబోతున్నారు. గెలిచింది ఒకేసారి అయినప్పటికీ గత ఎన్నికల్లో ఖర్చు చేసిన డబ్బును సంపాదించుకోవడం కోసమే ఎక్కువ దృష్టి పెట్టారు. ఇది పార్టీని నియోజకవర్గాల్లో డ్యామేజీ చేస్తుంది.జనంలోనూ గత ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి పెద్దగా తేడా ఏం లేదన్న భావన ప్రజల్లో కలుగుతుంది. గత వైసీపీ ప్రభుత్వం చేసిన తప్పులనే ఇప్పటి కూటమి ప్రభుత్వం కూడా చేస్తుంది. అభివృద్ధి, సంక్షేమం, పెట్టుబడులు ఇవేమీ ఓట్లు సంపాదించి పెట్టే అవకాశాలు లేవని గుర్తించకపోవడమే అధికార పార్టీ చేస్తున్న తప్పిదం. గత ఎన్నికల్లో 164 స్థానాలు రావడంతో ఇక తమకు తిరుగులేదన్న ధీమాలో ఉన్నారు. కానీ పెరుగుతున్న ధరలు, లంచాలు, అవినీతి, అరాచకాలు ఈ ప్రభుత్వంలో కూడా ప్రజలకు స్పష్టంగా కనపడుతున్నాయి. దీంతో దెందూ దొందే అని ప్రజలు డిసైడ్ అయినట్లు కనిపిస్తుంది. రానున్న కాలంలో ఇది కూటమి ప్రభుత్వానికి రాజకీయంగా ఇబ్బందులుగా మారే అవకాశముందన్న విశ్లేషణలు కూడా వెలువడుతున్నాయి.వీళ్లకీ వాళ్లకీ పెద్దగా తేడా లేనప్పుడు ఎవరు వస్తే ఏం అన్న భావనలో ప్రజలు ఉన్నట్లు కనపడుతుంది. అమరావతినే తీసుకుంటే ఎన్నికలకు ముందు చెప్పింది వేరు. ఇప్పుడు జరుగుతుంది వేరు.

# ఘనంగా కోటి పార్థివలింగార్చన మహోత్సవం



నర్సాపూర్ జూన్ 6 : శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి ఆధ్వర్యంలో నర్సాపూర్ లోని ఆర్య వైశ్య సంఘం కన్యకాపరమేశ్వరి దేవాలయ ప్రాంగణము లో శ్రీ లక్ష్మీ సౌభాగ్యవతి కల్వకుంట్ల జ్యోతి మిత్ర బృందం పర్యవేక్షణలో కోటి పార్థివలింగార్చన మహోత్సవము అత్యంత వైభవముగా జరిగినది . ముందుగా దీపారాధన, కలశస్థాపన ,గణపతి ,గౌరీపూజ ,నవగ్రహ ఆరాధన ,మరియు భక్తులు పుట్టమన్ను చేత 108 పార్థివ లింగములు చేసి ఆ శివలింగాలకు పంచామృత అభిషేకము



రుద్రాభిషేకము, భస్మార్చన ,పుష్పార్చన ,బిల్వార్చన, ధూప, దీప ,నైవేద్యములతో పూజ చేసిరి. శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి మరియు బాసర శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధా శ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు శివ శ్రీ నిర్మల అంబికానాథ శర్మ పూజాది కార్యక్రమములు చేయించి మాట్లాడుతూ బాసర క్షేత్రంలో 12 జ్యోతిర్లింగాల దేవాలయం ఈశాన్య భాగమున కోటి పార్థివలింగ స్తూపము నిర్మించినామని అందులో కోటి (పార్థివ)శివలింగములను ఈనెల 23వ తారీకు స్థాపన చేయ దలచినామని, మరియు ఆసక్తి గల ఆర్యవైశ్య సంఘం మహిళా బృందం వారు 9948332032 సంప్రదించి వారి వివరాలు తెలిపినచో పుట్టమన్ను ఉచితముగా ఇచ్చి మీతో శివలింగాలు మరియు పూజ కార్యక్రమాలు చేయించి అట్టి లింగములను కోటి పార్థివలింగ స్తూపం యందు నిక్షిప్తం చేయబడును అని శర్మతెలిపినారు.. నర్సాపూర్ ఆర్యవైశ్య సంఘ సభ్యులు శ్రీ మల్లేశం మాట్లాడుతూ అధిక మాసంలో పంచమి తిథి రోజు ప్రదోషకాలంలో శివార్చన పార్థివలింగార్చన చేయడం , చేయించడం మిక్కిలి ఆనందం కలగజేసిందని, బాసర క్షేత్రంలో ఈనెల 23న జరిగే మాసోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు హోమాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని అన్నారు. బాసర సరస్వతీ స్తూప పార్థివ లింగస్తుప సహిత ద్వాదశ జ్యోతిర్లింగ మందిర వ్యవస్థాపక అధ్యక్షులు శివశ్రీ నిర్మల అంబికానాథశర్మ ను నిర్వాహకులు ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. దేవాలయ పరిసర కాలిని వాసులు మరియు దేవాలయ ప్రధాన అర్చకులు మరియు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# డ్రైవర్ వైద్యానికి వెస్సో సహాయం




హైద్రా బాద్ జూన్6 : వృత్తి రీత్యా నాగర్‌కర్నూలు లో ఉంటున్న గన్నోజు రమేష్ చారి(40) కారు డ్రైవర్‌గా పనిచేస్తూ నెలకు కేవలం పన్నెండు వేల ఆదాయంతో 4500 అద్దె చెల్లిస్తూ అద్దె ఇంటిలో జీవనం సాగిస్తున్నారు. వీరికి 7 మరియు 8 సం.ల వయసు గల ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు.
రమేష్ చారి గత నాలుగు నెలలుగా తీవ్రమైన గ్యాస్ నొప్పితో బాధపడుతూ పలుచోట్ల



ఆసుపత్రుల్లో చికిత్స పొందినప్పటికీ వ్యాధి నిర్ధారణ కాలేదు. అనంతరం కాళ్లు పనిచేయక పోవడంతో మహబూబ్ నగర్ లోని మారుతి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో చేరగా వెన్నెముకలో ఇన్ఫెక్షన్ గుర్తించి అత్యవసర శస్త్రచికిత్స చేశారు. శస్త్రచికిత్స అనంతరం బయాప్సీ నివేదికల ద్వారా క్యాన్సర్ వ్యాధి కూడా ఉన్నట్లు నిర్ధారణ అయింది. తదుపరి చికిత్స కోసం ఆయన ను హైదరాబాద్ లో బసవ తారకం క్యాన్సర్ హాస్పిటల్ కు తరలించారు. అక్కడ నిర్వహించిన పరీక్షల్లో ఆయనకు అడ్వాన్స్‌డ్ స్టేజ్ పేగు క్యాన్సర్ ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు.
ప్రస్తుతం వైద్యుల సూచన మేరకు రక్త మార్పిడి సహా ఇతర చికిత్సలు కొనసాగు తున్నాయి. ఇప్పటి వరకు వారి కుటుంబ సభ్యులు, బంధువులు మరియు స్నేహితుల వద్ద అప్పులు చేసి నాలుగు లక్షల వరకు ఖర్చు చేశారు. ఇంకా చికిత్స కొనసాగించ డానికి చాలా ఖర్చు అవసరమవుతున్నది. వారి బంధువులు, స్థానిక నాయకుల ద్వారా వెస్సో ట్రస్ట్ గురించి తెలుసుకొని ఆర్థిక సహాయం అందించమని రమేష్ చారి అభ్యర్థించగా, వెస్సో ట్రస్టీలు గౌరవ దాతల సహకారంతో రమేష్ చారి భార్య యామిని కి 50500 రూపాయలు అందజేశారు.
ఈ సందర్భంగా వెస్సో ట్రస్ట్ అధ్యక్షుడు బంగారు తాతారావు మాట్లాడుతూ తీవ్ర అనారోగ్యం మరియు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రమేష్ చారి కి ఆర్థిక సహాయం చేసి వారిని ఆదుకొన్న గౌరవ దాతలకు హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.

## నైరుతి రుతుపవనాల రాకతో హైదరాబాద్ వ్యాప్తంగా పలుచోట్ల వర్షం ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది



హైద్రాబాద్ జూన్ 6 భానుడి భగభగలతో ఉక్కిరిబిక్కిరవుతున్న భాగ్యనగరాన్ని వరుణుడు కరుణించాడు. నైరుతి రుతుపవనాల రాకతో హైదరాబాద్ వ్యాప్తంగా పలుచోట్ల వర్షం కురిసింది. ఫలితంగా ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. జూబ్లీహిల్స్, ఫిలింనగర్, బోరబండ, యూసఫ్‌గూడ, ఎస్?ఆర్?నగర్, సనత్‌నగర్, రాయదుర్గం, మాదాపూర్, గచ్చిబౌలి, ఎల్బీనగర్, వనస్థలిపురం, హయత్ నగర్ ప్రాంతాల్లో వర్షం కురుసింది. హైదర్‌గూడ, ఉప్పరపల్లి పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం పడింది. ఈ వాన జల్లులతో నగరవాసులకు ఉపశమనం లభించినట్లైంది. ఇంకోవైపు రంగారెడ్డి జిల్లా కోహెడ, పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది.

# బిజెపి నేత తల్లోజు ఆచారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన విశ్వకర్మ మహాసభ



హైదరాబాద్ జూన్ 6 ; అఖిల్ భారతీయ విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలే జగన్నాథం, ఉపాధ్యక్షులు కాసోజు శ్రీనివాస చారి మరియు మాజీ అమీర్పేట కార్పొరేటర్ పసునూరి బిక్షపతి ఈరోజు మాజీ నేషనల్ బిసి కమిషన్ మెంబర్ మరియు కల్వకుర్తి కంటెస్టెంట్ ఎమ్మెల్యే తల్లోజు ఆచారిని వారి నివాసములో కలిసి శాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా తల్లోజు ఆచారి అన్నగారికి హృదయపూర్వక జన్మదిన శభాకాంక్షలు తెలియ జేసిన వర్కింగ్ ప్రెసిడెంట్ గుండోజు గంగాధర్, ప్రధాన కార్యదర్శి సంకోజు లింగా చారి, కోశాధికారి ఆవంచ మురళీధరాచారి , అధికార ప్రతినిధి పడాల సతీష్ చారి, గౌరవ సలహాదారు కనపర్తి లక్ష్మణ్ చారి మహిళా గౌరవ అధ్యక్షురాలు సావిత్రి పట్నాల, కస్తోజు శ్రావణి మహిళా అధికార ప్రతినిధి, ఇంద్రాల అశ్విని మహిళా ఉపాధ్యక్షురాలు, బోనాల ఇందిర మహిళాకార్య దర్శి , దాసోజు లక్ష్మణా చారి ఉపాధ్యక్షులు, కొల్లోజు సురేష్ చారిప్రచార కార్యదర్శి, నరహరి చారి ముఖ్య సలహా దారు వీరాచారి జాయింట్ సెక్రటరీ, రాష్ట్ర కార్యదర్శి కర్ణకంటి నరసింహాచారి. ఉపాధ్యక్షుడు కట్ట వెంకటేష్. అధ్యక్షుడు దాసోజు లక్ష్మణ్ చారి, ఉపాధ్యక్షుడు శ్రీరామ్ మహిపాల్ చారి, వెంకట్ చారి సలహా దారు, ఎడవల్లి రాఘవాచారి యూత్ సెక్రటరీ, కొండోజు సురేష్ చారి అధ్యక్షుడు అంబర్ పేట, కె లోకనాథం జుజ మెంబర్, తదితరులు అభినందించారు .

## నేపాల్ మాజీ ప్రధాని లోకేంద్ర బహదూర్ చంద్‌నుమర్యాదపూర్వకంగా కలిసిన డాక్టర్ జాస్తి వీరాంజనేయులు



ఖాట్మండు (హైద్రాబాద్) జూన్ 6: నేపాల్ పర్యటనలో భాగంగా అఖిల భారత పంచాయతీ పరిషత్ (న్యూఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షులు, అమరావతి అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ జాస్తి వీరాంజనేయులు శనివారం సాయంత్రం నేపాల్ మాజీ ప్రధానమంత్రి ను ఖాట్మండులోని లోకంతాలీలో ఉన్న ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.
ఈ సందర్భంగా డాక్టర్ జాస్తి వీరాంజనేయులు జన్మదినోత్సవం సందర్భంగా మాజీ ప్రధాని లోకేంద్ర బహదూర్ చంద్ దంపతులు ఆయనకు హృదయపూర్వక జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. పుష్పగుచ్చం అందజేసి, నేపాలీ సంప్రదాయ ఖాదాతో సన్మానించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం ప్రత్యేకంగా కేక్ తెప్పించి డాక్టర్ జాస్తి వీరాంజనేయులుతో జన్మదిన కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు.
అదేవిధంగా డాక్టర్ జాస్తి వీరాంజనేయులు కూడా మాజీ ప్రధాని దంపతులను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇరు దేశాల మధ్య సాంస్కృతిక, ఆధ్యాత్మిక, చారిత్రక సంబంధాలపై స్నేహపూర్వకంగా చర్చించారు.
ఈ సందర్భంగా భారతదేశంలోని ప్రస్తుత రాజకీయ, సామాజిక, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన పలు అంశాలను మాజీ ప్రధాని లోకేంద్ర బహదూర్ చంద్ అడిగి తెలుసుకున్నారు. భారతదేశ అభివృద్ధి ప్రస్థానం, ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతం, గ్రామీణాభివృద్ధి తదితర అంశాలపై డాక్టర్ జాస్తి వీరాంజనేయులు వివరించారు.
భారత్--నేపాల్ దేశాల మధ్య స్నేహ, సాంస్కృతిక సంబంధాలు మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు

# ప్రభుత్వం హామీలను అమలు చేయాలి



## 12వ వార్డు కౌన్సిలర్ తంజిమ్

**జహీరాబాద్, జూన్ 6 ప్రజాబలం ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని 12వ వార్డు కౌన్సిలర్ తంజిమ్ అన్నారు. జహీరాబాద్ మున్సిపల్ పరిధిలో 12వ వార్డులో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక లో భాగంగా వార్డు సభ నిర్వహించారు. కార్యక్రమంలో మెప్మా సి ఓ అనిత, ఎస్సై శ్రీనివాసరెడ్డి, వార్డు ఆఫీసర్ దేవదాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో తాడిపూడి చెత్తను వేరు చేసి చెత్త సేకరణ వాహనాల్లో వేయాలన్నారు. వార్డుల్లో ఎక్కడపడితే అక్కడ చెత్తను పడవేయవద్దని పర్యావరణాన్ని కాలుష్యం చేయొద్దన్నారు. ఆసరా పెన్షన్ లబ్ధిదారులు తమ లైవ్ ఫోటోను అప్డేట్ చేసుకోవాలని సూచించారు. ఎస్సై శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ షీ టీమ్ యొక్క కర్తవ్యాలను వివరించారు. అత్యవసర సమయాల్లో పోలీసుల సేవలు నియమించుకోవాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చిన వినతులు, ఫిర్యాదులను స్వీకరించి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం హామీలను అమలు చేయాలి 12వ వార్డు కౌన్సిలర్ తంజిమ్



**జహీరాబాద్, జూన్ 6 ప్రజాబలం ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని 12వ వార్డు కౌన్సిలర్ తంజిమ్ అన్నారు. జహీరాబాద్ మున్సిపల్ పరిధిలో 12వ వార్డులో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక లో భాగంగా వార్డు సభ నిర్వహించారు. కార్యక్రమంలో మెప్మా సి ఓ అనిత, ఎస్సై శ్రీనివాసరెడ్డి, వార్డు ఆఫీసర్ దేవదాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో తాడిపూడి చెత్తను వేరు చేసి చెత్త సేకరణ వాహనాల్లో వేయాలన్నారు. వార్డుల్లో ఎక్కడపడితే అక్కడ చెత్తను పడవేయవద్దని పర్యావరణాన్ని కాలుష్యం చేయొద్దన్నారు. ఆసరా పెన్షన్ లబ్ధిదారులు తమ లైవ్ ఫోటోను అప్డేట్ చేసుకోవాలని సూచించారు. ఎస్సై శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ షీ టీమ్ యొక్క కర్తవ్యాలను వివరించారు. అత్యవసర సమయాల్లో పోలీసుల సేవలు నియమించుకోవాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చిన వినతులు, ఫిర్యాదులను స్వీకరించి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నా

# కోహెడ ఫ్రూట్ మార్కెట్ రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు

మొదటి పేజీ తరువాయి



రంగా రెడ్డి , వీర్లపల్లి శంకరయ్య, నవీన్ యాదవ్ ,కసిరెడ్డి నారాయణ రెడ్డి, జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్లు చంద్రా రెడ్డి, కిరణ్మయ, గడ్డిఅన్నారం మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు , తదితరులు పాల్గొన్నారు.

రంగారెడ్డి జిల్లా కోహెడలో అంతర్జాతీయ సమీకృత ఫ్రూట్ మార్కెట్ నిర్మాణానికి శంకుస్థాపన సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ



ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అవుటర్ రింగ్ రోడ్ పరిధిలోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 12 క్లస్టర్లుగా విభజించి సమీకృత ఆధునిక కార్యాలయ సముదాయాల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం రిజిస్ట్రేషన్ల ద్వారా రాష్ట్రానికి భారీ ఆదాయం వస్తోందని, ఆ ఆదాయానికి అనుగుణంగా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు.

వ్యవసాయ రంగానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, వరి పంటకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో రికార్డు స్థాయిలో ధాన్యం ఉత్పత్తి నమోదైందని చెప్పారు.

సంక్షేమ కార్యక్రమాల అమలులో భాగంగా రాష్ట్రంలో 15 లక్షల కొత్త రేషన్ కార్డులు జారీ చేశామని, 3.28 కోట్ల మందికి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, రైతులకు రూ.20 వేల కోట్ల రుణమాఫీ, మహిళలకు వడ్డీ రాయితీతో బ్యాంకు లింకేజ్ రుణాలు, మహిళల ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.

రాష్ట్రం ఎదుర్కొంటున్న ఆర్థిక సవాళ్లను అధిగమిస్తూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా కొనసాగిస్తున్నామని, తెలంగాణను దేశంలో ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.



వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించడంతో పాటు రైతులకు మెరుగైన మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

గతంలో రైతులు పండించిన పండ్లు, కూరగాయలు, పాలు హైదరాబాద్ నగర ప్రజల అవసరాలను తీర్చేవని, అయితే పట్టణీకరణ మరియు రియల్ ఎస్టేట్ విస్తరణ కారణంగా వ్యవసాయ భూముల విస్తీర్ణం తగ్గిందన్నారు. ప్రస్తుతం కోటి ముప్పై లక్షలకు పైగా జనాభా కలిగిన హైదరాబాద్ అంతర్జాతీయ నగరంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ఆహార అవసరాలను తీర్చేందుకు ఆధునిక వ్యవసాయ మౌలిక వసతులు అవసరమని తెలిపారు.

గతంలో తాత్కాలిక షెడ్లలో నిర్వహించిన మార్కెట్‌లో ప్రమాదాలు చోటుచేసుకున్నాయని గుర్తు చేస్తూ, రైతులకు భద్రతతో కూడిన అంతర్జాతీయ ప్రమాణాల మార్కెట్‌ను ఏర్పాటు చేస్తామన్న హామీ మేరకు 240 ఎకరాల్లో ఆధునిక ఫ్రూట్ మార్కెట్‌ను నిర్మిస్తున్నామని చెప్పారు. అంతర్జాతీయ విమానాశ్రయం తర్వాత కోహెడ ఫ్రూట్ మార్కెట్ రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు తీసుకువస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో పండ్లు, కూరగాయల ఉత్పత్తిని పెంచాల్సిన అవసరం ఉందని, కందుకూరు ప్రాంతంలో ఉత్పత్తి అయ్యే టమోటా ఆధారంగా సాస్ తయారీ పరిశ్రమను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. రైతులకు మార్కెటింగ్, నిల్వ, ప్రాసెసింగ్ సదుపాయాలు కల్పించడం ద్వారా వ్యవసాయాన్ని లాభదాయకంగా మారుస్తామని తెలిపారు.

ఫ్రూట్ మార్కెట్ నిర్మాణ పనులు వేగంగా పూర్తయ్యేలా అవసరమైన నిధులను గ్రీన్ ఛానల్ ద్వారా విడుదల చేస్తామని, ఈ ఏడాది డిసెంబర్ నాటికి మార్కెట్ కార్యకలాపాలు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రెండు సంవత్సరాల్లో ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయాలని సూచించారు.

రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణం చేపడుతున్నామని, ప్రపంచ ప్రసిద్ధి చెందిన సంస్థలను అక్కడకు ఆకర్షించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. అలాగే రీజనల్ రింగ్ రోడ్, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, వరంగల్ మరియు ఆదిలాబాద్ విమానాశ్రయాల అభివృద్ధి వంటి కీలక ప్రాజెక్టులను ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందన్నారు.

# జలమండలి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో మొగుళ్ళ రాజి రెడ్డి ఘన విజయం







జలమండలిలో గుర్తింపు కార్మిక సంఘం హోదా కోసం జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఐఎన్‌టీయూసీ అనుబంధ తెలంగాణ జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష అభ్యర్థి మొగుళ్ళ రాజి రెడ్డి ఘన విజయం సాధించారు. ఐఎన్‌టీయూసీ అనుబంధ తెలంగాణ జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ మరియు బి.ఆర్.టి.యు అనుబంధ హెచ్.ఎం.డబ్ల్యూ.డబ్ల్యూ కామ్ యూనియన్ లు ఈ గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో పోటీ చేసాయి. జలమండలిలో మొత్తం 2900 మంది ఓటర్లు ఉండగా 95% పోలింగ్ నమోదు అయింది. శనివారం జలమండలి వివిధ సెక్షన్లు, కార్యాలయాలలో జరిగిన పోలింగ్ అనంతరం హైదరాబాద్, ఖైరతాబాద్, జలమండలి కేంద్ర కార్యాలయంలో ఓట్ల లెక్కింపు రాత్రి 8 గంటలకు ప్రారంభమైంది. ఓట్ల లెక్కింపు అనంతరం తెలంగాణ జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష అభ్యర్థి మొగుళ్ళ రాజి రెడ్డి ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. ఐఎన్‌టీయూసీ అనుబంధ తెలంగాణ జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ ఈ ఎన్నికల్లో స్పష్టమైన మెజారిటీ సాధించి గుర్తింపు హోదాను దక్కించుకుంది. ఐఎన్‌టీయూసీ అనుబంధ టిజెఈయు భారీ మెజారిటీతో విజయకేతనం ఎగరేసిన సందర్భంగా జలమండలి కార్మికులు సంబరాలు చేసుకున్నారు.

జెండా లతో నినాదాలు చేస్తూ బాణాసంచా కాలుస్తూ విజయోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మొగుళ్ళ రాజి రెడ్డి మాట్లాడుతూ ప్రత్యర్థులు ప్రలోభాలు పెట్టినా అంతిమంగా జలమండలి ఉద్యోగ, కార్మికులు న్యాయంగా కార్మిక లోకానికి దిక్సూచి ఐఎన్‌టీయూసీ అనుబంధ తెలంగాణ జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ కి పట్టం కట్టడం గర్వనియం అని అన్నారు. కార్మికులను వంచించిన కాంగర్ యూనియన్ అధ్యక్షులు రాంబాబు యాదవ్ ను కార్మికులు చిత్తుగా ఓడించి తగిన బుద్ధి చెప్పారన్నారు. గత రెండున్నర ఏళ్ళ కాలంలో తాను దాదాపు అన్ని సమస్యలను పరిష్కరించానని, జలమండలి ఉద్యోగ, కార్మికులు గుర్తించి నన్ను భారీ మెజారిటీతో గెలిపించి, అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు.

అలాగే ఈ ఎన్నికల్లో మద్దతు తెలిపిన వివిధ కార్మిక సంఘాలు టి.ఎన్.జి.ఓ సంఘం, ఏఐటీయూసీ, మేవ, వాటర్ వర్క్స్ ఎంప్లాయిస్ యూనియన్ తెలంగాణ, బిసి ఎంప్లాయిస్ అసోసియేషన్, తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్, ఎస్.సి/ ఎస్.టి ఎంప్లాయిస్ యూనియన్, ఎఫ్‌డఏ పిడఏ యూనియన్ ల నేతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పెండింగ్ లోఉన్న కారుణ్య నియామకాలు, హెల్త్ కార్డుల సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని ...

## చైన్ స్నాచింగ్ నిందితుల అరెస్ట్ - వివరాలు వెల్లడించిన డి.ఎస్.పి సైదా



**జహీరాబాద్, జూన్ 6 ప్రజాబలం ప్రతినిధి:** ఒంటరిగా ఉంటున్న మహిళలను ఆసరాగా చేసుకుని చైన్ స్నాచింగ్ కు పాల్పడుతున్న నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు జహీరాబాద్ డిఎస్పి సైదా తెలిపారు. హద్నూర్ పోలీస్ స్టేషన్లో రూరల్ సీఐ హనుమంతు తో కలిసి డిఎస్పి వివరాలను వెల్లడించారు .జహీరాబాద్ రూరల్ సర్కిల్ పరిధిలోని ముంగి, బసంత్ పూర్ గ్రామాల్లో ఈనెల 1వ తేదీన చేలల్లో పనులు చేసుకుంటున్న ఒంటరి మహిళల వద్ద గుర్తు తెలియని వ్యక్తులు బంగారం చోరీ చేసినట్లు ఫిర్యాదు రావడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామన్నారు. శనివారం గంగ్వార్ చౌరస్తా వద్ద వాహనాల తనిఖీ చేపట్టి నిందితులను అరెస్టు చేశామన్నారు. వారి వద్ద నుండి 1.5 తులాల బంగారం, పదిహేను వేల రూపాయల నగదు, చోరీకి ఉపయోగించిన పల్సర్ బైక్ స్వాధీనం చేసుకున్నామన్నారు. కేసులో నిందితులను పట్టుకునేందుకు తీవ్రంగా శ్రమించిన హద్నూర్ ఎస్సై సుజిత్, సిబ్బంది ఆనంద్, ఓం దేవ్, రవి, మహేష్ లను డి.ఎస్.పి అభినందించారు. నిందితులు కర్ణాటక రాష్ట్రంలోని బీదర్ కు చెందిన వారన్నారు.

# అందోళనకు కాక్రోచ్ పార్టీ సిద్ధం

న్యూఢిల్లీ కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే అమెరికా నుండి ఢిల్లీ చేరుకున్నారు. ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ఆందోళనకు కాక్రోచ్ జనతా పార్టీ పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. నీట్ పేపర్ లీక్, సీబీఎస్ఈ, సియూఈటీ, ఎస్ఎస్సి జీడీ పరీక్షల అవకతవకలపై నిరసన తెలుపుతున్నారు. కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని కాక్రోచ్ పార్టీ ఖ డిమాండ్ చేస్తోంది.

## పవన్ కళ్యాణ్ ఓజీ సినిమా చూపిస్తూ మహిళకు బ్రెయిన్ సర్జరీ



ఒంగోలు ప్రకాశం జిల్లా దర్శికి చెందిన కోటేశ్వరమ్మకు మెలకువలో ఉండగా డాక్టర్లు శస్త్ర చికిత్స చేసారు. కొంతకాలంగా అనారోగ్యంతో ఇబ్బంది పడుతూ, కోటేశ్వరమ్మ ఇటీవల మూర్ఛతో కింద పడిపోయింది. ఎంఆర్ఐ స్కాన్ చేసి మెదడులో గడ్డ ఉందని గుర్తించి, ఆమె మెలకువలో ఉన్నప్పుడే గడ్డ తొలగించాలని వైద్యులు నిర్ణయించుకున్నారు. దీంతో ఆమె అభిమాన నటుడు పవన్ కళ్యాణ్ ఓజీ సినిమాను చూపిస్తూ శస్త్రచికిత్స చేసి గడ్డను తొలగించారు.

# పెమ్మసాని ఔట్...

గుంటూరు, జూన్ 6, ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి విషయంలో మంత్రి నారాయణ మాత్రమే అంతా చూసుకుంటారు. ఆయన పర్యవేక్షణలోనే పనులు జరగాలి. మంత్రి నారాయణ కూడా పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అధికారులను ఆదేశిస్తున్నారు. అయితే ఇటీవల కాలంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాత్రం ఇక్కడ కనిపించకపోవడం చర్చనీయాంశమైంది. పెమ్మసాని తప్పుకున్నారా?. తప్పించారా? అన్న చర్చ టీడీపీ వర్గాల్లోనే జరుగుతుంది. అమరావతి రాజధాని లో రైతుల నుంచి భూమిని సేకరించాలంటే కేంద్ర మంత్రి పెమ్మసాని వచ్చి రైతులకు కొంత నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. అయితే నారాయణ మాత్రం పెమ్మసాని జోక్యాన్ని పెద్దగా ఇష్టపడటం లేదని తెలిసింది. ఈ విషయాన్ని గ్రహించిన నాయకత్వం పెమ్మసానికి ఏవైనా పరోక్షంగా ఆదేశాలిచ్చిందా? అన్న అనుమానాలు కలుగుతున్నాయి.2014లోనూ మంత్రి నారాయణ అంతా తానే అయి అమరావతి పనులను చూశారు. నాడు రాష్ట్రమంత్రి పత్తిపాటి పుల్లారావు కూడా తోడుగా ఉన్నారు. మరొక విషయం ఏంటంటే...మంత్రి నారాయణపై చంద్రబాబు, లోకేశ్ పై అపార నమ్మకం ఉంది. ఆయన తనకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా పూర్తి చేస్తారన్న విశ్వాసం ఉంది. మంత్రి నారాయణకు, చంద్రబాబు కుటుంబానికి సంబంధం ఈనాటిది కాదు. కొన్ని దశాబ్దాలుగా వారి మధ్య నమ్మకమైన మైత్రి నడుస్తుంది. అయితే అమరావతి రాజధాని నిర్మాణంలో మరొకరు క్రెడిట్ కొట్టేయడానికి మంత్రి నారాయణ ఇష్టపడటం లేదని తెలిసింది. మంచైనా, చెడైనా తానే చూసుకుంటానన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేసినట్లు తెలిసింది. చంద్రబాబు, లోకేశ్ లు కూడా రాజధాని అమరావతి పనుల విషయంలో మంత్రి నారాయణకే పూర్తి బాధ్యతలను అప్పగించారు. అలాగే ఏ విషయం ఉన్నా నారాయణతోనే చర్చిస్తున్నారు. అందుకే అమరావతి రాజధాని పనుల పర్యవేక్షణ, భాధ్యతలనుండి నుంచి, కేందమంత్రి పెమ్మసాని తెలివిగా తప్పుకున్నారా? అన్న అనుమానాలు కూడా కలుగుతున్నాయి. అధికారులు కూడా మంత్రి నారాయణ మాటకు మాత్రమే విలువ ఇస్తుండటంతో ఇక తన అవసరం ఇక్కడ లేదని పెమ్మసాని చంద్రశేఖర్ తనంతట తానుగానే అమరావతి పర్యవేక్షణ బాధ్యతల నుంచి తప్పుకున్నారన్న చర్చ టీడీపీ వర్గాల్లోనూ నడుస్తుంది. అందుకే అమరావతి రాజధాని ప్రాంతాలలో కేంద్ర మంత్రి పెమ్మసాని హడావుడి పూర్తిగా కన్పించడం మాయమైందంటున్నారు. మరి ఇందులో నిజానిజాలు మాత్రం తెలియదు. ప్రచారం మాత్రం ఇలాగే జరుగుతుంది.

# అన్నదమ్ముల మధ్య ట్వీట్

విజయవాడ, జూన్ 6, విజయవాడ టీడీపీ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఆయన సోదరుడు మాజీ ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని) మధ్య మళ్లీ ట్వీట్ వార్ మొదలైంది. దాదాపు ఏడాది విరామం తర్వాత ఈ ఇద్దరు సోషల్ మీడియా వేదికగా పరస్పరం విమర్శలు చేసుకుంటుండగా, వారి సన్నిహితులు కూడా పరుష వ్యాఖ్యలతో కామెంట్లు పెడుతూ రాజకీయాన్ని వేడెక్కిస్తున్నారు. ఎంపీ చిన్న అనుచరుల మధ్య అక్రమ సంపాదన విషయమై గొడవలు జరుగుతున్నాయని, ఓ వ్యక్తి చేతులపై యాసిడ్ తో దాడి చేశారని ఆరోపిస్తూ మాజీ ఎంపీ నాని అనుచరుడు పెట్టిన వాట్సాప్ సందేశం తీవ్ర రచ్చకు దారితీసిందని చెబుతున్నారు. ఇదే వ్యవహారంపై జాతీయ మానవహక్కుల సంఘంతోపాటు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఫిర్యాదు చేశారు మాజీ ఎంపీ నాని.ఎంపీ చిన్ని, మాజీ ఎంపీ నాని సొంత అన్నదమ్ములే అయినప్పటికీ, రాజకీయంగా ఇద్దరి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి నెలకొందని అంటున్నారు. గత ఎన్నికల్లో ఓటమి తర్వాత రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు కేశినేని నాని ప్రకటించారు. కానీ, తమ్ముడు, ఎంపీ చిన్నిని టార్గెట్ చేస్తూ ఆయన సోషల్ మీడియాలో పెద్ద యుద్ధమే చేస్తున్నారని చెబుతున్నారు. అయితే ఏం అయిందో కానీ, నాని కొన్నాళ్లుగా సైలెంటు అయ్యారు. దాదాపు ఏడాది క్రితం ఎంపీ చిన్ని టార్గెట్ గా వరుస ట్వీట్ లు పెడుతూ తమ్ముడిని గుక్క తిప్పుకోనీయకుండా చేశారని అంటున్నారు. ఇదే సమయంలో ఎంపీ చిన్ని కూడా అదే స్థాయిలో ఫైర్ అయ్యారు. ఈ ఇద్దరి మధ్య ఫైట్ తో విజయవాడ రాజకీయం వాడివేడిగా ఉండేది ఇక ఏడాదిగా ఇద్దరి మధ్య డైలాగ్ వార్ కు విరామం వచ్చిందని అంటున్నారు. ఇదే సమయంలో ఎంపీపై దుష్ప్రచారం చేస్తున్నారని మాజీ ఎంపీ కేశినేని నాని అనుచరుడిపై ఎంపీ చిన్ని అనుచరులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బుధవారం మధ్యాహ్నం మాజీ ఎంపీ అనుచరుడి నుంచి ఎంపీ చిన్ని అనుచరుడికి వాట్సాప్ లో ఓ సందేశం వచ్చినట్లు చెబుతున్నారు. అందులో రూ.27 కోట్ల అక్రమ లావాదేవీలకు సంబంధించి ఆరోపణలు చేయడంతోపాటు ఓ వ్యక్తిపై యాసిడ్ దాడి జరిగిందని, దీనికి సంబంధించి కొందరు వ్యక్తులు పరారీలో ఉన్నారని ఆ సందేశంలో పేర్కొన్నారు.". ఈ విషయం ఎంపీ దృష్టికి వెళ్లడంతో వాట్సాప్ లో సందేశం పంపిన వ్యక్తిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కొన్నాళ్లుగా సైలెంటుగా ఉన్న మాజీ ఎంపీ నాని రంగంలోకి దిగారని చెబుతున్నారు. నా చిన్ననాటి స్నేహితుడిపై తప్పుడు ఆరోపణలతో క్రిమినల్ కేసులు పెడుతున్నారని, ముందస్తు సమాచారం లేకుండా ఆయన ఇంటిలో పోలీసులు తనఖీలు చేస్తున్నారని మండిపడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబును ట్యాగ్ చేస్తూ జాతీయ మానవహక్కుల కమిషన్ కు సోషల్ మీడియా ద్వారా ఫిర్యాదు చేశారు. ఆ తర్వాత మరో పోస్టు చేస్తూ ఎంపీ అక్రమ సంపాదనపై తీవ్ర ఆరోపణలు చేశారు. దీంతో స్పందించిన ఎంపీ చిన్న ఘాటుగా స్పందించారు. 'కొందరు తమ జీవితాలను పుకార్లు సృష్టించడంలో ఇతరులను రెచ్చగొట్టడంలో ప్రతికూలతలను వ్యాప్తి చేయడంలో అవే అబద్దాలను పదేపదే చెప్పడంలో గడిపేస్తారు. నేను నా జీవితాన్ని నిర్మాణానికి సేవ చేయడానికి ఫలితాలను అందించడానికి విజయవాడను ముందుకు నడిపించడానికి కేటాయించాలని ఎంచుకున్నాను' అంటూ ట్వీట్ చేశారు. ఇదే సమయంలో ఎంపీకి మద్దతుగా ఆయన అనుచరులు సైతం భారీగా ట్వీట్ చేశారు. అటు మాజీ ఎంపీ అనుచరులు సైతం అంతే దీటుగా స్పందించడంతో గురువారం రోజంతా ఇద్దరి మధ్య విమర్శలు, ప్రతివిమర్శలు హోరెత్తాయి.

## జిల్లా అంతా ఇంతేనా

ఏపీలో అధికార తెలుగుదేశం పార్టీకి కృష్ణాజిల్లా తలనొప్పిగా మారుతోంది. తెలుగుదేశం పార్టీకి ఈ జిల్లా పెట్టని కోట. కానీ గత కొంతకాలంగా జరుగుతున్న పరిణామాలతో టిడిపిలో ఒక రకమైన విభేదాలు కనిపిస్తున్నాయి. దానికి కారణం లేకపోలేదు. కొత్త, పాత నేతల మధ్య ఆధిపత్య పోరే కారణం. మొన్నటివరకు విజయవాడ ఎంపీ కేసినేని చిన్ని వర్సెస్ తిరువూరు ఎమ్మెల్యే కొలిక పూడి శ్రీనివాసరావు అన్నట్టు నడిచింది వ్యవహారం. ఇంకోవైపు మైలవరంలో ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ వర్సెస్ మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నట్టు ఉంది పరిస్థితి. మరోవైపు విజయవాడ ఎంపీ కేసినేని చిన్ని వ్యవహారం కూడా తీవ్ర దమారం రేపు తోంది. నిత్యం ఆయన సోదరుడు కేశినేని నాని సంచలన ఆరోపణలు చేస్తూనే ఉన్నారు. అయితే పరిస్థితి మాత్రం తెలుగుదేశం పార్టీలో అదుపుతప్పుతోందని అర్థం అవుతోంది.తిరువూరు ఎమ్మెల్యేగా ఉన్నారు కొలికపూడి శ్రీనివాసరావు. అమరావతి ఉద్యమ నేపథ్యం నుంచి వచ్చిన శ్రీనివాసరావుకు మంచి పేరు ఉండేది. విద్యావేత్త కూడా. సబ్జెక్టు పై స్పష్టమైన అవగాహన ఉంది. కానీ ఆయన దూకుడుగా ఉంటారు. చాలా ఆవేశంగా మాట్లాడతారు. ఈ అంశం పైన అయినా వేగంగా స్పందిస్తారు. ఈ క్రమంలోనే ఆయన అత్యంత వివాదాస్పదుడు అయ్యారు. సొంత పార్టీ శ్రేణులు వ్యతిరేకించడంతో టీడీపీ హై కమాండ్ ఎంపీ కేసినేని చిన్నికి తిరువూరు బాధ్యతలు అప్పగించింది. అప్పటినుంచి అక్కడ ఎమ్మెల్యే వర్సెస్ ఎంపీ అన్నట్టు పరిస్థితి మారిపోయింది. కేశినేని చిన్ని పై ఎమ్మెల్యే శ్రీనివాసరావు నిత్యం సంచలన ఆరోపణలు చేస్తూ వస్తున్నారు. అయితే తిరువూరు ఎమ్మెల్యేను పార్టీ నుంచి సస్పెండ్ చేసేందుకు మాత్రం టిడిపి వెనుకడుగు వేస్తోంది.మరోవైపు మైలవరం నియోజకవర్గంలో కూడా తెలుగుదేశం పార్టీలో విభేదాలు పతాక స్థాయికి చేరుకుంటున్నాయి. ఇక్కడ ఎమ్మెల్యేగా వసంత కృష్ణ ప్రసాద్ ఉన్నారు. మొన్నటి ఎన్నికలకు ముందు ఆయన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి టిడిపిలో చేరారు. అంతకుముందు ఎన్నికల్లో వైసీపీ తరఫున పోటీ చేసిన వసంత కృష్ణ ప్రసాద్ దేవినేని ఉమామహేశ్వరరావు పై గెలిచారు. అయితే వసంత కృష్ణ ప్రసాద్ రాకతో దేవినేని ఉమామహేశ్వరరావు సీటు త్యాగం చేయాల్సి వచ్చింది. అయితే గెలిచిన తర్వాత వసంత కృష్ణ ప్రసాద్ వర్గం దేవినేని ఉమామహేశ్వరరావు వర్గాన్ని అణచివేస్తోందన్న ఆరోపణలు ఉన్నాయి. పైగా దేవినేని ఉమామహేశ్వరరావుకు ఇప్పటివరకు నామినేటెడ్ పదవి సైతం లభించలేదు. దీంతో ఆయన వర్గంలో సైతం తీవ్ర అసంతృప్తి ఉంది. అందుకే అక్కడ తరచూ విభేదాలు తలెత్తుతున్నాయి.మరోవైపు కేశినేని సోదరులు ఇద్దరు ఇప్పుడు జిల్లా రాజకీయాల్లో హీటెక్కిస్తున్నారు. మొన్నటి ఎన్నికలకు ముందు టిడిపికి గుడ్ బై చెప్పారు కేసినేని నాని. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరి ఆ పార్టీ అభ్యర్థిగా పోటీ చేశారు. టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన సోదరుడు చిన్ని చేతిలో ఓడిపోయారు. అంతకుముందు రెండు ఎన్నికల్లో టిడిపి తరఫున గెలిచిన నాని పదేళ్లపాటు ఎంపీగా కొనసాగారు. అయితే టిడిపి నాయకత్వం పట్ల మంచి భావం ఉన్న స్థానిక పరిస్థితుల వల్ల ఆయన వైసీపీలోకి జంప్ చేయాల్సి వచ్చింది. అయితే ఈ పరిస్థితికి కారణం తన సోదరుడు చిన్ని అని రగిలిపోతున్నారు నాని. అందుకే టిడిపి నాయకత్వానికి దగ్గరయ్యే క్రమంలో సోదరుడు చిన్ని పై సంచలన ఆరోపణలు చేస్తూ వస్తున్నారు. అయితే కృష్ణాజిల్లాలో జరుగుతున్న ఈ విభేదాలను చెక్ పెట్టాల్సిన అవసరం నాయకత్వంపై ఉంది. లేకుంటే మాత్రం ఇబ్బందికరమే

# మద్యం కేసులో జగన్ కు నోటీసులు



చిత్తూరు, జూన్ 6, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో త్వరలోనే సంచలనం చోటు చేసుకోనంది. మద్య కుంభకోణం దర్యాప్తు చేస్తున్న ఈడీ అధికారులు వైసీపీ అధినేత వైఎస్ జగన్‌కు నోటీసులు ఇవ్వబోతున్నారని ప్రచారం జరుగుతోంది. ఇన్నాళ్లు గత ప్రభుత్వంలో కీలక పాత్ర పోషించిన వారి చుట్టూ తిరిగిన దర్యాప్తు ఇప్పుడు అంతి లబ్ధిదారులను గుర్తించే దిశగా సాగుతోందని టాక్ నడుస్తోంది. ఇప్పటికే కీలక ఆధారాలు సేకరించిన అధికారులు ఇప్పుడు జగన్ పాత్రపై విచారించేందుకు రెడీ అయ్యారనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ కేసులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ అభియోగాలు ఆధారంగా ఈడీ అధికారులు కూడా వందల మందిని విచారించారు. బండిళ్ల కొద్ది సమాచారాన్ని సేకరించారు. వాటి ఆధారంగా కేసు దర్యాప్తును ముగించాలనే ఆలోచనలో ఉన్నారు. అందుకే ఇప్పటి వరకు లభించిన సాక్ష్యాలు, ఆధారాలను బట్టి కీలక వ్యక్తులను విచారిస్తారని తెలుస్తోంది. అందులో భాగంగానే త్వరలోనే జగన్‌కు నోటీసులు ఇచ్చి విచారణకు పిలుస్తారని అధికార వర్గాల్లో చర్చ నడుస్తోంది. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త మద్యం పాలసీ తీసుకొచ్చింది. రేట్లు పెంచి మద్యం వినియోగం తగ్గిస్తామని చెప్పిన వైఎస్ జగన్ కొత్త పాలసీతో ఆ పని చేస్తామన్నారు. అయితే ఇష్టం వచ్చినట్టు రేట్లు పెంచారు. ఇలా పెంచడం వెనుక వ్యక్తిగత లబ్ధి ఉందని కూటమి ప్రభుత్వం ఆరోపిస్తూ వచ్చింది. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత దర్యాప్తునకు ఆదేశించింది. ప్రత్యేకంగా సిట్ ఏర్పాటు చేసింది.అధికారంలోకి వచ్చిన మొదట్లో వైసీపీ ప్రభుత్వ పెద్దలు ఇష్టం వచ్చినట్టు రేట్లు పెంచారు. దీని వల్ల మద్యం విక్రయాలు భారీగా పడిపోయాయి. ప్రభుత్వ ఆదాయం కూడా తగ్గిపోయింది. అయితే మళ్లీ మద్యంపై ధరలు తగ్గించారు. దీంతో ఒక్కసారిగా విక్రయాలు పెరిగాయి. ఇలా చేయడంలో ఆర్థిక లావాదేవీలు ఉన్నాయనే ఆరోపణలు మొదటి నుంచి ఉన్నాయి. ఇలా భారీగా విక్రయాలు పెంచుకునే క్రమంలో లంచాలు ఇచ్చిన బ్రాండ్స్‌ను మాత్రమే ప్రమోట్ చేశారని, మిగతా బ్రాండ్స్‌ను ప్రజలకు అందుబాటులో ఉంచలేదని ప్రధాన ఆరోపణ. ఇలా చేయడం వల్ల బ్రాండ్ల బేస్ ప్రైస్‌ను బట్టి ఒక్కో బాటిల్‌పై 150 నుంచి 600 రూపాయలు వసూలు చేసినట్టు వచ్చిన ఆరోపణలపై ఇప్పుడు దర్యాప్తు సాగుతోంది. దీనికి తోడు మద్యం దుకాణాల్లో కేవలం డిజిటల్ పేమెంట్స్‌ను అనుమతి ఇవ్వకపోవడంపై కూడా అనుమానాలు ఉన్నాయి. అందుకే కూటమి వచ్చిన వెంటనే ఈ వ్యవహారంపై సమగ్రమైన దర్యాప్తుకు ఆదేశించింది. ఈ దర్యాప్తులో రాజ్‌కసిరెడ్డి కీలకంగా వ్యవహరించినట్టు తేలింది. అతన్ని అరెస్టు చేసి విచారిస్తున్న అధికారులు, సప్లై చెయిన్‌ను పట్టుకున్నట్టు తెలుస్తోంది. ఈ మొత్తం వ్యవహారంపై సిట్ ఇప్పటికే అభియోగపత్రం దాఖలు చేసింది. అందులో సంచలన విషయాలు వెల్లడించింది.

ఇప్పటి వరకు విచారణ ఎదుర్కొన్న వ్యక్తులు
మిథున్ రెడ్డి
విజయసాయి రెడ్డి
చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి
చెవిరెడ్డి మోహిత్ రెడ్డి
రాజ్ కసిరెడ్డి
కృష్ణ మోహన్ రెడ్డి
ధనుంజయ్ రెడ్డి
పీ. నాగేశ్వర్ రెడ్డి

3500 కోట్ల రూపాయలు ప్రజాధనం లూటీ అయ్యిందని, అక్రమ మార్గాల్లో చెలామణి అయ్యిందని సిట్ స్పష్టం చేసింది. విదేశాలకు చేరిందని కూడా సిట్ గుర్తించింది. ఈ కేసులో హవాలా హస్తం ఉందని రావడంతో ఈడీ ఎంట్రీ ఇచ్చింది. కీలక నిందితులను, సాక్ష్యులను విచారించింది. వాటి ఆధారంగానే జగన్‌కు నోటీసులు ఇచ్చేందుకు సిద్ధమవుతున్నట్టు తెలుస్తోంది.

# ఎస్ ఐ ఆర్ ప్రక్రియ...

## యాక్టివ్ అవుతున్న బూత్ లెవల్ కమిటీలు

హైదరాబాద్, విజయవాడ, జూన్ 5 భారత ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో అత్యంత హాట్ టాపిక్‌గా మారింది. ఈ ప్రక్రియ ప్రారంభం కావడంతోనే అధికార, ప్రతిపక్ష పార్టీలన్నీ తీవ్ర అప్రమత్తమయ్యాయి. తమ సానుభూతిపరుల ఓట్లు ఎక్కడైనా గంపగుత్తగా తొలగిపోతాయేమోననే భయంతో అన్ని రాజకీయ పార్టీలు క్షేత్రస్థాయిలో తమ బూత్ లెవెల్ ఏజెంట్ల ను రంగంలోకి దించాయి. ఎన్నికల సంఘం సాధారణంగా ప్రతి ఏటా ఓటర్ల జాబితా సవరణ చేపడుతుంది. కానీ, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ అనేది చాలా ప్రత్యేకమైనది. ఈ ప్రక్రియలో బూత్ లెవెల్ అధికారులు నేరుగా ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారు. ఒకే ఇంట్లో పదుల సంఖ్యలో ఓట్లు ఉండటం, చనిపోయిన వారి ఓట్లు, శాశ్వతంగా వలస వెళ్లిన వారి ఓట్లు, ఒకే ఓటరుకు రెండు మూడు చోట్ల ఉన్న డబుల్ ఓట్లను గుర్తించి జాబితా నుండి పూర్తిగా తొలగిస్తారు. అలాగే అర్హులైన కొత్త ఓటర్లను చేర్చుతారు.రాజకీయ పార్టీలకు ఈ ప్రక్రియ ఒక పెద్ద పరీక్ష లాంటిది.

ఒక నియోజకవర్గంలో గెలుపోటములను కొన్ని వందల లేదా వేల ఓట్లు నిర్ణయిస్తుంటాయి. ఈ తీవ్రమైన ఇంటెన్సివ్ రివిజన్ సమయంలో.. స్థానిక అధికారులు పొరపాటునో లేదా ఏకపక్షంగానో తమ పార్టీ సానుభూతిపరుల ఓట్లను వలస వెళ్లారు లేదా చిరునామా లేదు అనే నెపంతో తొలగిస్తే.. ఆ నష్టం పూడ్చలేనిది అవుతుంది. అందుకే ఓట్లు తగ్గిపోకూడదని, తమ క్యాడర్ ఓట్లు గల్లంతు కాకూడదని పార్టీలు విపరీతమైన టెన్షన్ పడుతుంటాయి.ఈ పరిస్థితిని తట్టుకోవడానికి ప్రతి పార్టీ తమ బూత్ లెవెల్ ఏజెంట్ల ను అప్రమత్తం చేస్తున్నాయి. ప్రభుత్వ బూత్ లెవెల్ అధికారి ఇంటింటికీ తిరిగేటప్పుడు.. ఈ పార్టీ బీఎల్ఏలు కూడా వారితో పాటు తిరిగి, ఏ ఒక్క సానుభూతిపరుడి ఓటు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా కాపలా కాస్తారు. ఒకవేళ ప్రతిపక్ష ఓటర్ల వివరాల్లో ఏవైనా తప్పులుంటే చనిపోయిన వారివి, డబుల్ ఓట్లు వాటిని తొలగించాలంటూ ఫామ్–7 ద్వారా అధికారులపై ఒత్తిడి తెస్తుంటారు. డిజిటల్ డేటా ద్వారా ఈ ప్రక్రియను పార్టీల ఐటీ విభాగాలు కూడా నిశితంగా గమనిస్తున్నాయి.సాంకేతికంగా ఓటు పోతే మళ్లీ చేర్పించుకోవడానికి ఫామ్–6 ద్వారా దరఖాస్తు చేసుకునే అవకాశం ఎప్పుడూ ఉంటుంది. కానీ, ప్రాక్టికల్‌గా అది చాలా కష్టతరమైన ప్రక్రియ. ఒకసారి ఇంటెన్సివ్ రివిజన్ పూర్తయి, ఫైనల్ రోల్ విడుదలయ్యాక.. మళ్లీ ఓటు చేర్పించాలంటే సదరు ఓటరు వ్యక్తిగతంగా ఆసక్తి చూపించాలి. సాధారణంగా సాధారణ ఓటర్లు అంత శ్రద్ధ తీసుకోరు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే సమయానికి వేలాది మంది ఓట్లు పోయాయని గ్రహించినా.. అప్పటికప్పుడు లక్షలాది ఓట్లను తిరిగి చేర్పించడం ఏ రాజకీయ పార్టీకైనా అసాధ్యమైన టాస్క్. అందుకే నివారణే మేలు అన్నట్లు ముందే అలర్ట్ అవుతారు.ఇక్కడ అసలు ట్విస్ట్ ఉంది. సిద్ధాంతపరంగా స్వచ్ఛమైన ఓటర్ల జాబితా కావాలని అన్ని పార్టీలు పైకి చెప్తాయి. కానీ, క్షేత్రస్థాయి ప్రాక్టికల్ రాజకీయాల్లో ఏ పార్టీకి కూడా వంద శాతం క్లీన్ లిస్ట్ ఇష్టం ఉండదు. ఎందుకంటే, ప్రతి నియోజకవర్గంలోనూ దొంగ ఓట్లు , డబుల్ ఓట్లు లేదా చనిపోయిన వారి ఓట్లు తమకు అనుకూలంగా పోల్ అవుతాయని స్థానిక లీడర్లు నమ్ముతారు. తమకు అనుకూలమైన దొంగ ఓట్లను కాపాడుకుంటూ.. ప్రత్యర్థి పార్టీకి చెందిన నకిలీ ఓట్లను తొలగించాలనే ద్వంద్వ నీతి ని అన్ని పార్టీలు అవలంబిస్తుంటాయి.

ఓటర్ల జాబితా అనేది ప్రజాస్వామ్యానికి పునాది. ఈ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ద్వారా ఎన్నికల సంఘం నకిలీ ఓట్లకు గండి కొట్టాలని చూస్తుంటే.. రాజకీయ పార్టీలు మాత్రం తమ ఓటు బ్యాంకు చెదరకుండా చూసుకునే వ్యూహాల్లో మునిగిపోయాయి. ఈ ప్రక్రియ ముగిసేసరికి ఏ పార్టీ తన బూత్ స్థాయి యంత్రాంగాన్ని సమర్థవంతంగా వాడుకుంటుందో.. ఆ పార్టీ రాబోయే ఎన్నికల్లో ఖచ్చితంగా ముందంజలో ఉంటుంది.

# ఆగని జాగీర్ లొల్లి....

హైదరాబాద్, జూన్ 6, చిలికి చిలికి గాలివానలా మారిందన్న మాటకు తగ్గట్లే ప్రస్తుతం తెలంగాణ రాజకీయాలు మొదలయ్యాయి.తాజాగా తెలంగాణ సెంటిమెంట్ ను పెద్ద ఎత్తున రాజేసే ప్రయత్నం చేస్తున్నారు. ఇందులో భాగంగానే పలు రాజకీయ పార్టీలు ఎవరికి వారు గళాన్ని విప్పుతున్నారు. ఈ సందర్భంలోనే జనసేన గచ్చిబౌలిలో రెండు వేల మందితో సభను నిర్వహించాలని భావించిన జనసేనాని అందుకు తగ్గట్లే పోలీసు పర్మిషన్ కోసం ప్రయత్నించటం.. అందుకు పోలీసులు నో చెప్పటం తెలిసిందే. కోర్టు సైతం సానుకూలంగా స్పందించని నేపథ్యంలో.. తన ఇంటి వద్దే మీడియా భేటీ నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఎవరబ్బ జాగీర్ కాదంటూ గళం విప్పారు. దీనికి మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. మిస్టర్ పవన్ కల్యాణ్.. తెలంగాణ తమ జాగీర్ అని.. ఇంకెవరిది కాదని తేల్చేశారు. పవన్ నోటి నుంచి వచ్చిన జాగీర్ మాటపై అభ్యంతరం వ్యక్తం చేయటం తెలిసిందే. తాజాగా బీఆర్ఎస్ ముఖ్యనేత కేటీఆర్ సైతం పవన్ వ్యాఖ్యల్ని వ్యతిరేకించారు.

# అత్యాచారం కేసు.. పోలీసుల ఎదుట లొంగిపోయిన మాజీ సీఐ..చిన మల్లయ్య



పల్నాడు ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన అత్యాచారం కేసులో మాజీ సీఐ చిన్న మల్లయ్య పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఈ రోజు (శనివారం) తెల్లవారుజామున వినుకొండ పోలీస్ స్టేషన్‌లో ఆయన సరెండర్ అయ్యారు. వినుకొండ మండలానికి చెందిన ఓ మహిళ తనపై సీఐ చిన్న మల్లయ్య అత్యాచారం చేసినట్లు ఈ ఏడాది ఏప్రిల్ 29న పోలీసులకు ఫిర్యాదు చేసింది. నాటు కోళ్ల ఫారం వ్యవహారంలో సీఐతో పరిచయం ఏర్పడిందని.. ఆ తర్వాత తనను బెదిరించి లైంగిక దాడికి పాల్పడినట్లు ఆమె ఆరోపించింది.ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. దీనిపై సీరియస్ అయిన ఉన్నతాధికారులు తొలుత చిన్న మల్లయ్యను సస్పెండ్ చేయగా.. అనంతర పరిణామాలతో ఐజీ త్రిపాఠి ఆయన్ని విధుల నుంచి తొలగించారు. మరోవైపు, కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అయితే, అప్పటి నుంచి చిన్న మల్లయ్య అజ్ఞాతంలోకి వెళ్లారు. ముందస్తు బెయిల్ కోసం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు, సుప్రీంకోర్టులో పిటిషన్లు వేశారు. కోర్టుల నుంచి ఎదురుదెబ్బ తగలడంతో నిందితుడు అజ్ఞాతం వీడాల్సి వచ్చింది. అరెస్టు తప్పదని తెలుసుకున్న చిన్న మల్లయ్య నేడు వినుకొండ పోలీసుల ఎదుట లొంగిపోయారు.

# పాపం..దీదీ...
# నిట్టనిలువునా చీలనున్న పార్టీ



కోల్ కత్తా, జూన్ 5 రాజకీయాల్లో సొంతవాళ్ల తిరుగుబాటును ఎదుర్కోవడం ప్రత్యర్థులను ఎదుర్కోవడంకన్నా కష్టం. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి పదవిని కోల్పోయిన మమతా బెనర్జీ ప్రస్తుతం అలాంటి పరిస్థితినే ఎదుర్కొంటున్నారు. మూడు దశాబ్దాలుగా బెంగాల్ రాజకీయాల్లో అప్రతిహత శక్తిగా నిలిచిన ఆమెకు ఈసారి సవాలు సొంత పార్టీ నుంచే వస్తోంది. ఏకంగా పార్టీని నిట్టనిలువునా చీల్చేంతగా పెరుగుతోంది.ఇప్పటివరకు మమతా బెనర్జీ ఎదుర్కొన్న ప్రతి రాజకీయ సంక్షోభంలో ప్రత్యర్థి స్పష్టం. ఒకప్పుడు కమ్యూనిస్టులు, తర్వాత బీజేపీ. కానీ ఇప్పుడు ఆమె ఎదుట నిలబడిన వారు ఆమె స్వయంగా పెంచి పోషించిన నాయకులే. అందుకే 2026 సంక్షోభం మమత రాజకీయ జీవితంలో ఎదుర్కోబోయే అతిపెద్ద సవాలు కానుంది. మమతా బెనర్జీ రాజకీయ జీవితం భారత రాజకీయాల్లో అరుదైన కథ. కోల్‌కతాలోని సాధారణ మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన ఆమెకు రాజకీయ వారసత్వం లేదు. ఆర్థిక బలం లేదు. ఉన్నదల్లా అసాధారణమైన పోరాట పటిమ మాత్రమే.కాంగ్రెస్ విద్యార్థి విభాగంలో రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన మమత, ఓ దశలో ఆపార్టీ సీనియర్లతోనే విభేదించి పార్టీ నుంచి బహిష్కరణకు గురయ్యారు. ఆ గొడవలో మమతపై భౌతిక దాడికూడా జరిగింది. కానీ దేనికీ వెరవకుండా కాంగ్రెస్ కి ప్రత్యామ్నాయంగా ఎదిగారు. ప్రత్యక్ష ఉద్యమాలకు ప్రతీకగా మారారు. కమ్యూనిస్టు పాలనకు వ్యతిరేకంగా నిరంతరం పోరాడుతూ ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. 1998లో తృణమూల్ కాంగ్రెస్ పార్టీని స్థాపించినప్పుడు చాలామంది ఆమెను తేలిగ్గా తీసిపారేశారు. ప్రతిపక్షమంటే కాంగ్రెస్ కాదు తృణమూల్ కాంగ్రెస్ అనేలా ఎదిగారు . చివరికి 2011లో 34 ఏళ్ల కమ్యూనిస్టు పాలనకు ముగింపు పలికి చరిత్ర సృష్టించారు. అది కేవలం అధికార మార్పు కాదు. బెంగాల్ రాజకీయాల్లో ఓ సంచలన పరిణామం.మమత విజయానికి ప్రధాన కారణం ఆమె వ్యక్తిత్వం. కన్యాశ్రీ, విద్యార్థి స్కాలర్‌షిప్‌లు, ఆరోగ్య పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లో ఆమెపై ప్రత్యేకమైన అనుబంధాన్ని సృష్టించాయి. ప్రజలు తృణమూల్ కాంగ్రెస్‌ను కాకుండా "దీదీ"ని విశ్వసించారు. అదే సమయంలో పార్టీ నిర్మాణం కూడా మమత చుట్టూనే తిరిగింది. నిర్ణయాలు, వ్యూహాలు, అభ్యర్థుల ఎంపిక, రాజకీయ దిశ?అన్నీ దీదీ నే కేంద్రంగా పనిచేసాయి.ఈ విధానం అధికారంలో ఉన్నప్పుడు పార్టీకి బలంగా పనిచేసింది. ఇప్పుడు ఆమె నాయకత్వానకీ, నిర్ణయాధికారానకీ అదే సవాలుగా మారింది. వారసుడు అభిషేక్ బెనర్జీకి శాపంగా మారింది. మమత రాజకీయ జీవితంలో సంక్షోభాలు కొత్తవి కావు. విధ్యార్థినాయకురాలిగా రాజకీయ ప్రవేశం చేసినప్పటినుంచీ ప్రతీ స్థాయిలోనూ ఇదే ఆమెకు చివరి ఘట్టం అన్నంత పెద్ద సవాళ్లు ఎదురయ్యాయి. ప్రతీ సారీ ధైర్యగా ఎదుర్కొన్నారు. ప్రతీ సారీ మరో మెట్టు ఎదిగారు. సింగూర్ ? నందిగ్రామ్ ఉద్యమాల సమయంలో మమత మరీ పెట్టుబడులకు వ్యతిరేకంగాపోతున్నారు. కమ్యూనిస్టులే పరిశ్రమలను ప్రోత్సహిస్తుంటే భూములు, నిర్వాసితులు అనే నినాదం పనిచేయదు .. వ్యతిరేకత వస్తుందన్నారు. కానీ ఆపోరాటంతోనే కమ్యూనిస్టులను మట్టికరిపించారు.

నందిగ్రామ్ పరాజయం ? 2021 : తన రాజకీయ ప్రతిష్టకు ప్రతీకగా మారిన నందిగ్రామ్‌లో సువేందు అధికారికి ఓడిపోయినప్పుడు మమత రాజకీయంగా బలహీనపడతారని విశ్లేషణలు వచ్చాయి. కానీ అదే ఎన్నికల్లో తృణమూల్ 200కు పైగా స్థానాలు గెలుచుకుని అధికారాన్ని నిలబెట్టుకుంది. ఓటమిని విజయంగా మార్చుకోవడంలో మమత మరోసారి సత్తా చాటారు.

ఆర్జీ ఖర్ ఆస్పత్రి ఘటన : 2024లో జరిగిన వైద్య విద్యార్థిని హత్య కేసు రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టను తీవ్రంగా దెబ్బతీసింది. భారీ నిరసనలు జరిగాయి. అయినప్పటికీ మమత రాజకీయంగా నిలబడగలిగారు. అందుకే ఆమె రాజకీయ ప్రస్థానాని దగ్గరగాచూసిన వాళ్లు చెబుతారు.. సవాళ్లంటే మమతకు మరో మెట్టు అని.ఈసారి మమత ఎదుర్కొంటున్న సమస్య బయట శత్రువు కాదు.. పార్టీలో అంతర్గతంగా ఉన్న వ్యక్తులే.. గతంలో సువేందు అధికారి తనను ఎదిరించినప్పుడు, బీజేపీ 2021లోనే తన రాజకీయ పతనానికి అన్ని యత్నాలూ చేసినప్పుడు ఎదురొడ్డి నిలిచారు. కానీ ఈసారి సమస్య అత్యంత పెద్దది. పార్టీ ఎమ్మెల్యేలలో దాదాపు 60 మంది తిరుగుబాటు చేయడం బెంగాల్ రాజకీయాల్లో సంచలనంగా మారింది. ఏకంగా పార్టీ మొత్తాన్నే చీల్చేంతగా.. అసలు పార్టీనే మాది అనేంత పెద్దది. ఇది కేవలం నాయకత్వంపై అసంతృప్తి మాత్రమే కాదు. ఇది పార్టీ భవిష్యత్తుపై అనిశ్చితి. ఏడు పదులు దాటిన ఓ రాజకీయ యోధురాలి పోరాట పథమకు మరో పరీక్ష.

మరి ఈసారి తట్టుకుని నిలబడగలదా ?

బెంగాల్ రాజకీయాల్లో భావోద్వేగాలు, ప్రాంతీయ భావం, వ్యక్తిత్వ రాజకీయాలు ఇప్పటికీ కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ మూడు అంశాల్లోనూ మమత ఇప్పటికీ తిరుగులేని నాయకురాలే. బీజేపీ ప్రభుత్వం ప్రజల్లో అసంతృప్తిని కలిగించే నిర్ణయాలు తీసుకుంటే, ప్రతిపక్ష నాయకురాలిగా మమతకు మళ్లీ అవకాశాలు రావచ్చు. మైనారిటీల మద్దతు ఎప్పటికీ మమతకే అదే సమయంలో వయసు, పార్టీ విభేదాలు, అవినీతి ఆరోపణలు, నాయకత్వంపై ప్రశ్నలు ఆమెకు ప్రతికూలంగా మారే అవకాశం కూడా ఉందిఅందుకే బెంగాల్ రాజకీయాలను గమనిస్తున్న ప్రతి ఒక్కరి మదిలో ఒకే ప్రశ్న వినిపిస్తోంది? ఇది దీదీ రాజకీయ ప్రస్థానానికి అస్తమయమా? లేక మరోసారి ఆమె పునరాగమనానికి ముందు నిశ్శబ్దమా?

# ఆశలు రేపుతున్న చంద్రయాన్ రిపోర్ట్

బెంగళూరు, విజయవాడ, జూన్ 5 చంద్రయాన్-2 ల్యాండర్ ఫెయిల్ అయిందని ఒకప్పుడు నిరాశపడిన వారికి, అలాగే అంతరిక్ష రేసులో పోటీపడుతున్న ప్రపంచ దేశాలకు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ( మైండ్ బ్లాంక్ అయ్యే న్యూస్ చెప్పింది. ల్యాండర్ క్రాష్ అయినా, గత ఏడేళ్లుగా చంద్రుడి చుట్టూ సైలెంట్‌గా తిరుగుతున్న 'చంద్రయాన్-2 ఆర్బిటార్' ఇప్పుడు ఒక సంచలన విషయాన్ని కనిపెట్టింది. సౌర కుటుంబంలోనే అత్యంత రహస్యమైన, సూర్యరశ్మి అస్సలు పడక మైనస్ 248 డిగ్రీల గడ్డకట్టే చలి ఉండే చంద్రుని దక్షిణ ధ్రువంలో భారీగా మంచు నిల్వలు ఉన్నట్లు పక్కా ఆధారాలతో కనిపెట్టింది.అహ్మదాబాద్‌లోని ఫిజికల్ రీసెర్చ్ లాబొరేటరీ శాస్త్రవేత్తలు ఆర్బిటార్ పంపిన డేటాను లోతుగా విశ్లేషించి ఈ నిజాన్ని ప్రపంచం ముందుంచారు. చంద్రయాన్-2 ఆర్బిటార్‌లోని 'డ్యూయల్ ఫ్రీక్వెన్సీ సింథటిక్ అపెర్చర్ రాడార్' ఈ అద్భుతాన్ని సుసాధ్యం చేసింది. ఎల్-బ్యాండ్, ఎస్-బ్యాండ్ ఫ్రీక్వెన్సీలలో పనిచేసే ఈ అత్యాధునిక పరికరం చంద్రుడి ఉపరితలం కింది భాగంలోకి మైక్రోవేవ్ సంకేతాలను పంపి చీకటి గుట్టును రట్టు చేసింది. సాధారణ రాళ్లు, దుమ్ము కంటే మంచు ఈ రాడార్ సంకేతాలను భిన్నంగా వెనక్కి (పరావర్తనం) పంపుతుంది. దీని ఆధారంగా దక్షిణ ధ్రువంలోని డబ్లీ షాడోడ్ క్రేటర్ల కింద బిలియన్ల సంవత్సరాల నాటి మంచు ఉన్నట్లు స్పష్టమైంది.

శాస్త్రవేత్తలు పరిశోధించిన తొమ్మిది భారీ గుంతలలో.. 'ఫాస్టిని క్రేటర్' లోపల ఉన్న 1.1 కిలోమీటర్ల వ్యాసం గల ఒక చిన్న గుంతలో ఈ మంచుకు సంబంధించిన అత్యంత బలమైన ఆధారాలు లభించాయి. అయితే ఈ మంచు నేరుగా చంద్రుడి (ఓనీనీని) ఉపరితలంపై లేదు. భవిష్యత్తులో వ్యోమగాములు సులభంగా సేకరించడానికి వీల్లేకుండా, లోపల భూగర్భంలో భద్రంగా దాగి ఉంది.

కోట్ల ఏళ్ల క్రితం ఒక ఉల్క చంద్రుడిని బలంగా ఢీకొట్టినప్పుడు, లోపల ఉన్న మంచు నిల్వలు ద్రవరూపంలోకి మారి పక్కకు ప్రవహించి, మళ్లీ అక్కడే గడ్డకట్టుకుపోయినట్లుగా ఉన్న ప్రత్యేక ఆకారాన్ని శాస్త్రవేత్తలు గుర్తించారు.భూమి మీద నుంచి అంతరిక్షంలోకి నీటిని, ఇంధనాన్ని మోసుకెళ్లడం అత్యంత ఖర్చుతో కూడుకున్న పని. కానీ ఇప్పుడు చంద్రుడిపై (ఓనీనీని) దొరికిన ఈ మంచును రసాయన ప్రక్రియల ద్వారా స్వచ్ఛమైన తాగునీరుగా, వ్యోమగాములు పీల్చుకునే ఆక్సిజన్‌గా, చివరికి రాకెట్ ఇంధనంగా కూడా మార్చుకోవచ్చు! ఈ అద్భుతమైన అవకాశం వల్లే ఇప్పుడు అమెరికా నాసా (ఔయాం) ఆర్టెమిస్ ప్రోగ్రామ్, చైనా లూనార్ మిషన్లు అన్నీ కూడా చంద్రుని దక్షిణ ధ్రువంపైనే కన్నేశాయి.కానీ ఆ అగ్రరాజ్యాల కంటే ముందే అక్కడి అణువణువు రహస్యాలను ఇస్రో పసిగట్టి ప్రపంచ అంతరిక్ష రేసులో తన సత్తా చాటింది.

2023లో చంద్రయాన్-3 సృష్టించిన చారిత్రక (ఓనీనీని) ల్యాండింగ్ విజయానికి, ఇప్పుడు చంద్రయాన్-2 ఆర్బిటార్ అందిస్తున్న ఈ డేటా తోడవడంతో గ్లోబల్ స్పేస్ సెక్టార్‌లో భారతదేశం తిరుగులేని శక్తిగా అవతరించిందని విశ్లేషకులు అంటున్నారు.

# ఆపరేషన్ లోటస్ ప్రారంభం...

హైదరాబాద్, జూన్ 6, తెలంగాణలో బీజేపీ పుంజుకునే ప్రయత్నంలో పడింది. బీఆర్ఎస్, కాంగ్రెస్ లను తట్టుకుని తెలంగాణలో ముందుకు రావడం అంత సులువు కాదు. అందుకే రానున్న కాలంలో బీజేపీలో కీలక నేతలను ఆ పార్టీల నుంచి చేర్చుకునే అవకాశముంది. ఇప్పటి నుంచే నియోజకవర్గాల వారీగా తెలంగాణలో బీజేపీ సర్వేలు చేయిస్తుంది. ఎన్నికలకు ఇంకా సమయం ఉన్నప్పటికీ గెలుపు గుర్రాలకు మాత్రమే టిక్కెట్లు ఇవ్వాలని నిర్ణయించింది. అందుకోసం అవసరమైతే ఇతర పార్టీల నేతలను కూడా ఆహ్వానించి వారికి కండువా కప్పేయాలని డిసైడ్ అయింది. దక్షిణాదిన బలపడాలనుకుంటున్న బీజేపీ తెలంగాణను లక్ష్యంగా చేసుకుంది.వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో ఎలాగైనా అధికారంలోకి రావాలని భావించి పార్టీ కేంద్ర నాయకత్వం తరచూ రాష్ట్ర నాయకులతో సమావేశమవుతున్నారు. నేతలంతా సమైక్యంగా నిలిచి ఇతర పార్టీల నేతలను ఆహ్వానించేందుకు అవసరమైన స్కెచ్ లను రూపొందించాలని ఇప్పటికే రాష్ట్ర పార్టీ నేతలకు ఆదేశించినట్లు తెలిసింది. తెలంగాణలో గత శాసనసభ ఎన్నికల్లో ఎనిమిది స్థానాలను, పార్లమెంటు ఎన్నికల్లో ఎనిమిది స్థానాలను గెలుచుకున్న సంగతి తెలిసిందే. మరికొంత గట్టిగా ప్రయత్నిస్తే ఈసారి అధికారంలోకి రావడం ఖాయమని అంటున్నారు.బీఆర్ఎస్ లో కీలక నేతలను రప్పించడానికి కూడా కేంద్రం స్థాయిలో నేతలు పావులు కదుపుతున్నారన్న ప్రచారం ఇటీవల కాలంలో ఊపందుకుంది. ఇప్పటికే పార్టీ నాయకత్వంపైన, మరోసారి అధికారంలోకి వస్తామన్న నమ్మకం లేని కొందరు నేతలు బీజేపీ వైపు చూస్తున్నట్లు గుర్తించిన అధినాయకత్వం త్వరలోనే ఆపరేషన్ ను ప్రారంభించే అవకాశాలున్నాయని పార్టీ సీనియర్ నేతలు కూడా అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే కొందరు నేతలు బీజేపీ టాప్ లీడర్లతో టచ్ లోకి వెళ్లారని, అయితే సర్వే నివేదికలు వచ్చిన తర్వాత మాత్రమే వీరి చేరికలు ఉంటాయని చెబుతున్నారు. మొత్తం మీద తెలంగాణలో బీజేపీ భారీ స్కెచ్ తో ముందుకు వెళుతుంది. మరి చివరకు ఏం జరుగుతుందో చూడాలి.

నార్త్ తెలంగాణ...

ఉత్తర తెలంగాణ జిల్లాల్లో బీజేపీ ఒక నిశ్శబ్ద విప్లవానికి తెరలేపింది. గతంలో తాము జెండా పాతిన దుబ్బాక, హుజూరాబాద్‌లతో పాటు ఉమ్మడి నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల గ్రామీణ ప్రాంతాల్లో కాషాయ దళం ప్రయోగించిన హైపర్ లోకల్ గ్రౌండ్ స్ట్రాటజీ ఇప్పుడు రాష్ట్ర రాజకీయ నిపుణులను సైతం ఆశ్చర్యపరుస్తోంది. ప్రత్యర్థుల వ్యూహాలకు చిక్కకుండా, క్షేత్రస్థాయిలో ఓటు బ్యాంక్ పునాదులను కదిలించేలా బీజేపీ మాస్టర్ ప్లాన్ వేసింది.ప్రస్తుతం తెలంగాణ పల్లెల్లో ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులు, స్థానిక కమిటీల నియామకాలు, పాత సివిల్ వివాదాల చుట్టూ కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య తీవ్ర ఆధిపత్య పోరు నడుస్తోంది. ఈ రెండు పార్టీల గ్రూపు తగాదాలతో విసిగిపోయిన తటస్థ ఓటర్లను, ఏ వర్గంలోనూ చేరలేక ఇబ్బంది పడుతున్న సగటు గ్రామీణ యువతను బీజేపీ చాకచక్యంగా తన వైపు తిప్పుకుంటోంది.స్థానికంగా ఎవరు గెలిచినా పాత కక్షలు తప్పవని.. అదే కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీతో నడిస్తే పొలిటికల్ ప్రొటెక్షన్ ఉంటుందని వివరిస్తోంది. బలమైన భరోసాను ఇస్తూ కాంగ్రెస్, బీఆర్ఎస్ కేడర్ నైరాశ్యాన్ని క్యాష్ చేసుకుంటోంది. పెద్దగా ప్రెస్ మీట్లు పెట్టకుండానే, ఊళ్లల్లో ప్రత్యామ్నాయ శక్తులుగా బీజేపీ స్థానిక నాయకత్వం ఎదుగుతోంది.ఉత్తర తెలంగాణ రాజకీయాలను ఎప్పుడూ కుల సమీకరణాలే శాసిస్తాయి. దీనిని పక్కాగా అర్థం చేసుకున్న కాషాయ దళం.. ఈ సారి సరికొత్త సోషల్ ఇంజనీరింగ్‌కు తెరలేపింది. ఇందులో భాగంగా క్షేత్రస్థాయిలో కింది సామాజిక వర్గాలను టార్గెట్ చేసింది. బలమైన బీసీ సామాజిక వర్గాలైన మున్నూరు కాపు, పద్మశాలి, యాదవ, గౌడ, ముదిరాజ్ సంఘాలతో ప్రత్యేకంగా సమావేశమవుతోంది. దళిత, గిరిజన ఉపకులాల స్థానిక పెద్దలతో చర్చలు జరుపుతోంది.గ్రామంలో ఐదారు కుటుంబాలను లేదా కనీసం 10 ఓట్లను ప్రభావితం చేయగల సామర్థ్యం ఉన్న ఈ కీలక వ్యక్తులను బీజేపీ నేతలు నేరుగా కలిసి మాట్లాడుతున్నారు. వారి సామాజిక సమస్యల పరిష్కారానికి తాము ఉన్నామంటూ ఒక సామాజిక అనుబంధాన్ని ముమ్మరంగా పెంచుకుంటున్నారు. ఈ మైక్రో లెవెల్ ప్లానింగ్ వల్ల పైకి ఓటర్లు సైలెంట్‌గా ఉన్నా, లోపల మాత్రం కాషాయం వైపు మొగ్గు చూపుతున్నారు.గ్రామాల్లో ఉండే యువజన సంఘాలు, డిజిటల్ నెట్‌వర్క్‌లను బీజేపీ లీడర్లు అత్యంత చాకచక్యంగా వాడుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వ పతాక స్థాయి పథకాలు, ఉపాధి అవకాశాలను వివరిస్తూ వాట్సాప్ గ్రూపుల ద్వారా విస్తృతంగా ప్రచారం సాగిస్తున్నారు. వ్యవసాయ రంగంలో స్థానిక రైతు గ్రూపులతో మమేకమవుతూ.. పంటల కొనుగోళ్లు, స్థానిక మౌలిక వసతుల లోపాలను కాంగ్రెస్, బీఆర్ఎస్ వైఫల్యాలుగా ప్రాజెక్ట్ చేయడంలో సక్సెస్ అవుతున్నారు. ఫలితంగా, యూత్ క్లబ్‌లు, రచ్చబండల దగ్గర పొలిటికల్ డిస్కషన్స్ నెమ్మదిగా బీజేపీకి అనుకూలంగా మారుతున్నాయి.ఈ నిశ్శబ్ద ఆపరేషన్ అంతా తక్షణ హడావుడి కోసం కాదు, రాబోయే సార్వత్రిక ఎన్నికల నాటికి ఉత్తర తెలంగాణను బీజేపీకి బలమైన కోటగా మార్చడమే దీని ప్రధాన లక్ష్యం. కాంగ్రెస్ అధికార బలంతో, బీఆర్ఎస్ పాత క్యాడర్ బలంతో కొట్టుకుంటుంటే.. బీజేపీ ఏకంగా ఓటు బ్యాంక్ పునాదులనే మార్చేస్తోంది. క్షేత్రస్థాయిలో కుల సంఘాల మద్దతు, తటస్థుల భరోసా తోడైతే, రాబోయే రోజుల్లో ఉత్తర తెలంగాణలో బీజేపీని ఢీకొట్టడం ప్రత్యర్థులకు అంత సులువు కాదనేది రాజకీయ విశ్లేషకుల అంచనా.

# కలెక్టర్ కార్యాలయంలో ఆరోగ్య మిత్ర పరీక్ష...






సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 06(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:సంగారెడ్డి/శనివారం నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆరోగ్య మిత్ర నియామకానికి సంబంధించిన పరీక్షను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. కె. లలితా దేవి నిర్వహించారు,అనంతరం ఆర్.సి. పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి లేబర్ రూమ్, ప్రయోగశాల (ల్యాబ్), వ్యాక్సినేషన్ రూమ్‌ల నిర్వహణను పరిశీలించారు. ఆసుపత్రిలో పరిశుభ్రత, సేవల నిర్వహణ సంతృప్తికరంగా ఉండటంతో మెడికల్ ఆఫీసర్‌ను అభినందించారు,ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య మరింత పెరిగేలా ప్రజలను ప్రోత్సహించాలని సూచించారు,ఆసుపత్రిని నిర్దేశిత సమయాలకు అనుగుణంగా తెరిచి ఉంచాలని, విధులకు ఆలస్యంగా హాజరయ్యే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు,అలాగే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించి ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించాలని సిబ్బందికి సూచించారు.

# తెలంగాణలో కొత్తగా మరో రెండు జాతీయ రహదారులకు గ్రీన్‌సిగ్నల్

అదిలాబాద్, జూన్ 6, తెలంగాణలో కొత్తగా మరో రెండు జాతీయ రహదారులకు గ్రీన్‌సిగ్నల్ వచ్చింది. ప్రధాని మోదీ అధ్యక్షతన ఢిల్లీలో జరిగిన సీసీఈఏ (ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ) సమావేశంలో ఆమోదించారు. ఈ రెండు నేషనల్ హైవేలలో ఆర్మూర్-జగిత్యాల-మంచిర్యాల (ఎన్‌హెచ్-63), జగిత్యాల-కరీంనగర్ (ఎన్‌హెచ్-563) సెక్షన్ల అభివృద్ధి చేయనున్నారు. ఎన్‌హెచ్ఏఐ గత ఆర్థిక సంవత్సరంలో ఈ రెండు హైవేలకు సంబంధించిన పనులు ప్రారంభించేందుకు ప్రక్రియను పూర్తి చేసింది. సీసీఈఏ ఆమోదంతో ఈ ఏడాది పనులు ప్రారంభంకానున్నాయి. తెలంగాణలో రెండు కొత్త నేషనల్ హైవేల కోసం రూ.7,597.16 కోట్ల అంచనా వ్యయంగా నిర్ణయించారు. మూడు ప్యాకేజీలుగా విభజించి మొత్తం 190 కిలోమీటర్ల పొడవున నాలుగు లైన్లుగా అభివృద్ధి చేయనున్నారు.జగిత్యాల-కరీంనగర్ హైవేను బీవోటీ పద్ధతిలో నిర్మిస్తారు. ఆర్మూర్-జగిత్యాల-మంచిర్యాల (ఎన్‌హెచ్-63) పనులను హ్యామ్ పద్ధతిలో పూర్తి చేస్తారు. ఈ కొత్త హైవే అందుబాటులోకి వస్తే ఆర్మూర్-మంచిర్యాల మధ్య ప్రయాణ సమయం దాదాపుగా గంటన్నర వరకు తగ్గుతుందని చెబుతున్నారు. అలాగే జగిత్యాల-కరీంనగర్ మధ్య హైవేతో 45 నిమిషాలు తగ్గనుందంటున్నారు. ఈ రెండు జాతీయ రహదారుల్ని పీఎం గతిశక్తి పథకానికి అనుగుణంగా రూపొందిస్తున్నారు. ఈ రెండు నేషనల్ హైవేలను పలు ప్రాజెక్టులకు అనుసంధానం చేయనున్నారు. వీటిలో ఆర్థిక కేంద్రాలు, సామాజిక కేంద్రాలు, లాజిస్టిక్ కేంద్రాలు కూడా ఉన్నాయిఆర్మూర్-జగిత్యాల-మంచిర్యాల నేషనల్ హైవే 63 నిజామాబాద్, జగిత్యాల, మంచిర్యాల జిల్లాల మీదుగా వెళుతుంది. జగిత్యాల-కరీంనగర్ నేషనల్ హైవే విషయానికి వస్తే.. పోతారం, గంగాధర, కరీంనగర్ వరకు వెళుతుంది.

# మీ ఏరియా వాల్యూ ఎంతో తెలుసా

హైదరాబాద్, జూన్ 6, రాష్ట్రంలో వ్యవసాయ భూములు, ప్లాట్లు, అపార్టుమెంట్లు, ఇళ్లకు కొత్త మార్కెట్ విలువ శుక్రవారం నుంచి అమల్లోకి వచ్చింది. రాష్ట్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్లన్నీ 5వ తేదీ నుంచి కొత్త విలువ ఆధారంగానే జరగనున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా సాగు భూములు, ఖాళీ స్థలాలకు మార్కెట్ విలువను 50 నుంచి 100శాతంకు పెంచగా.. అపార్టుమెంట్లకు సంబంధించి 10 శాతం నుంచి 20శాతం వరకు పెంపుదల జరిగింది. కొన్ని ప్రాంతాల్లో పాత విలువనే కొనసాగించారు. అయితే, రాష్ట్రంలో కనిష్ఠంగా భూముల ధర ఇంతకుముందు ఎకరా రూ. 1.75 లక్షలు ఉండగా దాన్ని రూ. 2.75 లక్షలకు పెంచారు.

ఇలా చెక్ చేసుకోండి..

? తెలంగాణ రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ డిపార్ట్ మెంట్ వెబ్ సైట్ లోకి వెళ్లండి. ష్ట్రబిబిజూబ://తీవణతిబబితీజీబితినీని. బివశ్రీజీనిణజీనిజీ. ణనీల. తిని/

? అందులో ఆన్ లైన్ సర్వీసెస్ అనే విభాగంలో మార్కెట్ వాల్యూ సెర్చ్ అని ఉంటుంది. దానిపై క్లిక్ చేయండి

? భూముల విలువ చెక్ చేయాలంటే ఒజీనిట ఎజీశ్రీబీవ మీద క్లిక్ చేయండి

? మీరు చెక్ చేయాలనుకున్న జిల్లాను ఎంచుకోండి

? ఆ తర్వాత మీరు చెక్ చేయాలనుకున్న మండలం పేరును సెలక్ట్ చేయండి

? ఏ గ్రామం/ పట్టణంలో మీరు లాండ్ రేట్ చూడాలనుకుంటున్నారో ఆ పేరు సెలక్ట్ చేసి ాజఃఓమి క్లిక్ చేయండి

? మీకు కావాల్సిన డిటెయిల్స్ అన్నీ అక్కడ కనిపిస్తాయి. ఏ ఏరియాలో చదరపు గజం ఎంత ఉందో కనిపిస్తుంది.

అపార్ట్ మెంట్ మార్కెట్ వాల్యూ తెలుసుకోవాలంటే..

? అపార్ట్ మెంట్ మార్కెట్ విలువ చెక్ చేయాలంటే ంజూజీతీబిఎవనిబి ఎజీశ్రీబీవ అని ఉంటుంది. దాన్ని సెలక్ట్ చేయాలి.

? ఆ తర్వాత ఏ జిల్లానో సెలక్ట్ చేయాలి.

? ఆ తర్వాత మండలం పేరు ఎంచుకోవాలి.

? ఏ గ్రామం/ పట్టణంలో ఉందో అది సెలక్ట్ చేయాలి.

? మీకు కావాల్సిన డిటెయిల్స్ అన్నీ అక్కడ కనిపిస్తాయి. ఏ ఏరియాలో చదరపు అడుగు ఎంత ఉందో కనిపిస్తుంది.

? ప్రభుత్వ మార్కెట్ విలువ, బహిరంగ మార్కెట్ విలువ వేర్వేరుగా ఉంటాయి. రిజిస్ట్రేషన్ చేసేటప్పుడు ప్రభుత్వ మార్కెట్ విలువకు అనుగుణంగా రిజిస్ట్రేషన్ చార్జీలు చెల్లించాల్సి ఉంటుంది.

# అడుగంటుతున్న భూగర్భజలాలు

హైదరాబాద్, జూన్ 6 నగరంలో భూగర్భ జలాలు ముందు ఎప్పుడూ లేని విధంగా రికార్డు స్థాయికి పడిపోతున్నాయి. భూగర్భంలో దాగున్న నీటిని పైకి తీసుకురావాలనే తాపత్రయంతో నగరవాసులు వందలాది మీటర్ల లోతుకు బోర్ల తవ్వకాలు జరుపుతున్నారు. ఎటు చూసినా బోరుబావుల యంత్రాలు తిరుగుతూ విచ్చలవిడిగా కొత్త బోర్లు తవ్వేస్తున్నాయి. నివాస సముదాయాల్లో పాత బోరుబావులు ఎండిపోవడంతో, ప్రత్యామ్నాయంగా భూగర్భాన్ని జల్లెడగా మారుస్తూ కొత్తవాటిని వేయిస్తున్నారు. పగలు, రాత్రి అనే తేడా లేకుండా బోరింగ్ మిషన్ల శబ్దాలు మార్మోగుతున్నాయి. గత 15 రోజుల వ్యవధిలోనే నగర వ్యాప్తంగా సుమారు 2,500కి పైగా కొత్త బోర్లు వేసినట్లు అంచనా వేస్తున్నారు. ఈ పరిస్థితి ఇలాగే మున్ముందుకూ కొనసాగితే నగరంలో తీవ్రమైన జల సంక్షోభం తప్పదనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ సంవత్సరం మే నెలలో గరిష్ట స్థాయిలో నమోదైన తీవ్ర ఉష్ణోగ్రతల కారణంగా భూగర్భ జలాలు గతంలో కంటే సగటున 5 నుంచి 10 మీటర్ల మేర కిందికి దిగజారాయి. ముఖ్యంగా ఐటీ కారిడార్ పరిధిలోని గచ్చిబౌలి, మాదాపూర్, శేరిలింగంపల్లి ప్రాంతాలతో పాటు అమీర్‌పేట్, కూకట్‌పల్లి, ఉప్పల్ పరిసరాల్లో భూగర్భ జలాలు అత్యంత ప్రమాదకర స్థాయికి పడిపోయాయి. గత సంవత్సరం మే నెలతో పోల్చి చూస్తే.. ఈసారి దాదాపు 8 మీటర్ల లోతుకు నీటి మట్టాలు పడిపోయినట్లు భూగర్భ జల వనరుల శాఖ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. గతంలో వందల మీటర్లలో పడిన నీరు ఇప్పుడు కనీసం 1000 నుంచి 1500 మీటర్ల లోతుకు దాటిపోయింది. అయినా సరే కొన్ని చోట్ల చుక్క నీరు కూడా రావడం లేదు. నగరంలో ప్రస్తుతం పాత బోర్లు పూర్తిగా ఎండిపోవడంతో, నివాసితులు కొత్త బోర్ల వైపు మొగ్గు చూపుతున్నారు. బహుళ అంతస్తుల భవనాలు, అపార్ట్‌మెంట్లలో నీటి అవసరాలు తీరక రికార్డు స్థాయిలో లోతైన బోర్లు వేస్తున్నారు. నగరం తన పచ్చదనాన్ని కోల్పోయి కాంక్రీట్ వనంగా మారడమే ఈ ప్రస్తుత దుస్థితికి ప్రధాన కారణంగా మారుతోంది. ప్రతి ఇల్లూ, అపార్ట్‌మెంట్ చుట్టూ సిమెంటింగ్ చేయడంతో వర్షపు నీరు భూమిలోకి ఇంకేందుకు అసలు అవకాశం లేకుండా పోయింది. గతంలో చెరువులు, కుంటలు, ఖాళీ స్థలాలు వరద నీటిని పట్టి ఉంచి భూగర్భ జలాలను పెంచేవి. కానీ నేడు ఆ స్థలాలన్నీ బహుళ అంతస్తుల భవనాలుగా మారిపోవడంతో, పడే వర్షపు నీరంతా వృధాగా డ్రైనేజీల ద్వారా నాలాల్లోకి కొట్టుకుపోతోంది. ప్రభుత్వ అనుమతులు లేకుండానే రంగారెడ్డినగర్ వంటి ప్రాంతాల్లో గురువారం యథేచ్ఛగా బోర్ల తవ్వకాలు జరపడం ఇక్కడి పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.

# లిఫ్ట్ గుంతలో పడి ఒకరి మృతి



హైదరాబాద్ లిఫ్ట్ గుంతలో పడి మహిళ మృతి చెందిన ఘటన సైఫాబాద్ రాణా పరిధిలో జరిగింది. మనవడిని రక్షించి తాను ప్రాణాలు వదిలింది. పోలీసుల కథనం ప్రకారం, విశాఖపట్నానికి చెందిన కె. రాధ (57) ఆనంద్నగర్ కాలనీలో భావన అపార్ట్మెంట్ నాలుగో అంతస్తులోని 404 ఫ్లాట్లో ఉంటున్నారు. శుక్రవారం సాయంత్రం తన 15 నెలల మనవడు జాయ్ని ఎత్తుకుని కిందికి వెళ్లేందుకు లిఫ్ట్ వద్దకు వచ్చారు. లిఫ్ట్ నాలుగో అంతస్తులోనే ఉందనుకుని గ్రిల్స్ తెరచి అడుగు వేయగా గ్రౌండ్ ఫ్లోర్లో ఉన్న లిఫ్టులో పడిపోయారు. అగ్నిమాపక, డీఆర్ఎఫ్, పోలీసులు చేరుకుని వారిని బయటకు తీశారు. రాధను నిమ్స్కు, బాలుడిని కేర్ ఆసుపత్రికి తరలించారు. రాధ అప్పటికే మృతి చెందారు. గుంతలో నుంచి వెలికి తీసేటప్పుడు ఆమె మనవడికి ఏమీ కాకుండా పట్టుకుని ఉండడం కనిపించిందని స్థానికులు చెప్పారు.

# మార్కెట్లో నకిలీ విత్తనాలు...

అదిలాబాద్, జూన్ 6 ఆరుగాలం కష్టపడి రెక్కలు ముక్కలు చేసుకుని, ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చుకుని పంటలు పండించే రైతులకు చీడ, పీడలతోనే కాదు.. రైతు సమాజానికి చీడపురుగుల్లా దాపురించిన నకిలీ విత్తన విక్రేతలతోనూ ప్రమాదం ఏర్పడింది. వీరితో జాగ్రత్తగా లేకుంటే రైతుల వ్యవసాయానికి మొదటికే మోసం వచ్చేలా పరిస్థితులున్నాయని అధికారులంటున్నారు. తమ కంపెనీ విత్తనాలు వాడితే పంట సాగులో చీడ పీడల బెడద ఉండదని, వాటి నివారణ కోసం ప్రత్యేకంగా ఎలాంటి ఎరువులు వాడాల్సిన అవసరమే రాకుండా పంటలు సాగు చేయొచ్చనే ఆశలు చూపించి అమాయక రైతులను మోసం చేసేందుకు నకిలీ విత్తన విక్రేతలు మార్కెట్ లో చొరబడ్డారు. వారిని నియంత్రించేందుకు వ్యవసాయ శాఖ చర్యలు తీసుకుంది. కొత్త కొత్త బ్రాండ్లతో రైతులకు విత్తనాలను అంట గట్టేందుకు మహారాష్ట్ర లోని కొన్ని నాసిరకం విత్తన తయారీ సంస్థల్లో తయారైన విత్తనాలను జిల్లాలో మార్కెటింగ్ కోసం తీసుకొచ్చి జిల్లాలో కొందరు సీడ్స్ షాపులకు సప్లై చేస్తున్నట్లు తెలుస్తోంది. ఆయా కంపెనీల ప్రతినిధులు నేరుగా అయాయక రైతులకే అమ్ముతున్నట్లు రైతులు చెబుతున్నారు. నకిలీ విత్తన విక్రేతలు మార్కెట్ లోకి వచ్చేశారు. నేరుగా రైతులకే కాకుండా విత్తనాల డీలర్లకు కూడా ఎక్కువ మొత్తంలో కమిషన్ ఆశ చూపి తమ కంపెనీలకు చెందిన విత్తనాలను ఎక్కువ మొత్తంలో మార్కెట్లో విక్రయించేలా ప్లాన్ చేస్తున్నారు. అయాయక చిన్న సన్నకారు రైతులను ఈ నకిలీ విత్తన విక్రేతలు బురిడీ కొట్టించి నకిలీ విత్తనాలను అంటగట్టే ప్రమాదం పొంచి ఉంది. ఇప్పటికే కొన్ని కంపెనీల ప్రతినిధులు తమ కంపెనీకి చెందిన బ్రాండ్ల విత్తనాల గురించి గ్రామాల్లో ప్రచారం చేస్తూ సీడ్స్ మార్కెట్ చేస్తున్నట్లు రైతులు అంటున్నారు. దీంతో అధికారులు అప్రమత్తమై నకిలీ విత్తనాల విషయంలో ఓ పక్క రైతులను చైతన్యపరుస్తూనే, మరో పక్క నకిలీ విత్తనాల నియంత్రణ కోసం వ్యవసాయ శాఖ, పోలీస్, రెవెన్యూ తదితర ప్రభుత్వ శాఖల అధికారులతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ బృందాలతో జిల్లా వ్యాప్తంగా సీడ్స్ షాపుల్లో తనిఖీలు నిర్వహిస్తోంది. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లోనూ ఈ టాస్క్ ఫోర్స్ టీంలు విస్తృతంగా తిరుగుతూ ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తుండటంతో సీడ్స్ షాప్ నిర్వాహకులు ఆందోళనకు గురవుతున్నారు. జిల్లాలో 455 విత్తనాలు విక్రయించే రిజిష్టర్డ్ షాప్స్ ఉన్నాయి. రైతులు ప్రతి సీజన్ లో తమకు అందుబాటులో ఉన్న షాపుల్లో రెగ్యులర్ గా వెళ్లి విత్తనాలు కొనుగోలు చేస్తున్నారు. రిజిస్ట్రార్డ్ సీడ్స్ షాపుల్లో ప్రభుత్వ నిబంధనలకు లోబడి సీడ్స్ అమ్మకాలు జరపాల్సి ఉంది. కొన్ని షాపుల్లో ఎక్కువ మొత్తంలో కమిషన్లు చెల్లించే కంపెనీలకు చెందిన బ్రాండ్లు కూడా అమ్ముతున్నారనే ఆరోపణలున్నాయి. నిబంధలను విరుద్ధంగా అమ్మాల్సిన కొత్త కంపెనీలకు చెందిన విత్తనాలను షాపుల్లో కాకుండా ఇతర రహస్య ప్రాంతాల్లో ఉంచి వాటిని కావాలనుకున్న రైతులకు అమ్ముతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే జిల్లాలో వ్యవసాయ పనుల కోసం రైతులు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. వర్షాలు కురవడం ప్రారంభం కాగానే వ్యవసాయ పనులు కూడా ఊపందుకోనున్న తరుణంలో రైతులు ముందుగా విత్తనాలు కొనుగోలు చేసి సిద్ధంగా ఉంచుకుంటున్నారు. జిల్లా వ్యాప్తంగా నకిలీ విత్తనాల ఏరివేతకు, వాటి నియంత్రణ కోసం ప్రత్యేకంగా ఏర్పాటైన టాస్క్ ఫోర్స్ టీంలు అన్ని సీడ్స్ షాపుల్లో విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నాయి. ఎక్కడా ఏ షాపును వదలకుండా అన్ని షాపులను ఈ బృందాలు తనిఖీలు చేస్తున్నాయి. షాపుల్లో ఎలాంటి అనుమానాస్పద ప్రొడక్ట్ కనిపించిన.. అవి నకిలీ విత్తనాలని తేలినా చట్టపరమైన చర్యలు తప్పవని, షాపు లైసెన్సు కూడా రద్దు చేసి కేసులు నమోదు చేస్తామని అధికారులు హెచ్చరిస్తున్నారు. నకిలీ విత్తనాలు లేని జిల్లాగా రైతులు ఆరోగ్యకరమైన వ్యవసాయం చేసుకునే వాతావరణాన్ని కల్పించే దిశగా ప్రయత్నాలు చేస్తున్నట్లు జిల్లా వ్యవసాయాధికారి వీరాస్వామి అన్నారు. నకిలీ విత్తనాల విషయంలో రైతులు జాగ్రత్తగా ఉండాలని, ప్రతి మంగళవారం రైతు వేదికల్లో ఏర్పాటు చేస్తున్న సమావేశాల్లో కూడా రైతులకు నకిలీ విత్తనాలపై ఏడీఏలు, ఏఈఓలు అవగాహన కల్పిస్తున్నట్లు జేడీఏ తెలిపారు. అన్ని ప్రముఖ కంపెనీలకు చెందిన విత్తనాలు విక్రయించే షాపులన్నింట్లోనూ తనిఖీలు నిర్వహిస్తున్నటు తెలిపారు.

# స్కూలు 21ని సందర్శించిన ఏపీ విద్యా మంత్రి నారా లోకేష్

## మాస్కోలో టీచర్లు లేని వినూత్నమైన భవిష్యత్ పాఠశాల తోటి విద్యార్థులే అధ్యాపకులు...

ప్రాజెక్టు ఆధారిత పాఠాలుమాస్కో (రష్యా): మాస్కోలో స్బేర్ ఆధ్వర్యంలో నడుస్తున్న విభిన్నమైన పాఠశాల స్కూల్ 21ను ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సందర్శించారు. సాంప్రదాయ విద్యావిధానానికి భిన్నంగా అక్కడ అనుసరిస్తున్న విధానాలను నిర్వాహకులు, విద్యార్థుల ద్వారా ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. స్కూల్ 21 అనేది రష్యాలో స్బేర్‌బ్యాంక్ ప్రారంభించిన ఉచిత ప్రోగ్రామింగ్, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ విద్యా కార్యక్రమం. ఇక్కడ విద్యార్థుల నుంచి ఎటువంటి ట్యూషన్ ఫీజు వసూలు చేయరు. ఇది ఇంటర్నేషనల్ 42 నెట్‌వర్క్‌లో సభ్యత్వం కలిగి, స్వతంత్రంగా పనిచేస్తుంది, ఫ్రెంచ్ కోడింగ్ స్కూల్ అయిన ఎకోల్ 42




రూపొందించిన వినూత్నమైన "భవిష్యత్ పాఠశాల" విద్యా పద్ధతులను అనుసరిస్తుంది. స్కూల్ 21 ప్రధాన ప్రత్యేకతలు1. సాంప్రదాయ విద్యావిధానం లేదు: ఈ పాఠశాలలో ఉపాధ్యాయులు, అధికారిక ఉపన్యాసాలు, సంప్రదాయ గ్రేడ్‌లు ఉండవు. 2. సహచర విద్యార్థుల ద్వారా అభ్యసనం: విద్యార్థులు పూర్తిగా గేమిఫైడ్, ప్రాజెక్ట్-ఆధారిత సహకార పనుల ద్వారా నేర్చుకుంటారు, ఒకరి కోడ్‌ను మరొకరు మూల్యాంకనం చేసుకుంటారు. 3. ట్యూషన్-రహిత విధానం: స్బేర్‌బ్యాంక్ ఈ ప్రోగ్రామ్‌కు పూర్తిగా నిధులు సమకూరుస్తుంది, దీనివల్ల ఎంపికైన అభ్యర్థులు ఎటువంటి ఖర్చు లేకుండా ఐటీ, సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్ చదవడానికి అవకాశం కలుగుతుంది. 4. 24/7 సౌకర్యవంతమైన ప్రవేశం: క్యాంపస్‌లు నిరంతరం పనిచేస్తాయి, దీనివల్ల విద్యార్థులు తమ సొంత అధ్యయన వేగాన్ని, షెడ్యూల్‌లను నిర్వహించుకోవచ్చు. విభిన్నమైన ఎంపిక ప్రక్రియస్కూల్ 21లో ప్రవేశం కోసం ఎంపిక ప్రక్రియ వినూత్నంగా, విభిన్నంగా ఉంటుంది. గత విద్యా ప్రతిభ, డిగ్రీలు లేదా ముందస్తు కోడింగ్ పరిజ్ఞానాన్ని ఇక్కడ పరిగణనలోకి తీసుకోరు. సాధారణ నమోదుకు ముందు దరఖాస్తుదారులు ఆన్‌లైన్ కాగ్నిటివ్ పరీక్షను పూర్తి చేయాలి. దాని తర్వాత, సమస్య పరిష్కార నైపుణ్యాలను, అనుకూలతలను అంచనా వేయడానికి "పిసిన్" (స్విమ్మింగ్ పూల్) అని పిలువబడే, అనేక వారాల పాటు జరిగే ఒక ఇంటెన్సివ్ ఆన్-సైట్ ఎంపిక శిబిరంలో పాల్గొనాలి. అక్కడ వారు ఇచ్చిన టాస్క్ లపై ప్రత్యక్షంగా ప్రదర్శించిన తెలివితేటలను బట్టి ఎంపిక ప్రక్రియ ఉంటుంది.

# 60 తులాల బంగారం దోపిడీ కేసు ఛేదించిన మల్కాజిగిరి పోలీసులు

సికింద్రాబబాద్ మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలోని జవహర్నగర్ పోలీస్ స్టేషన్లో నమోదైన భారీ గృహ దోపిడీ కేసును పోలీసులు విజయవంతంగా ఛేదించారు. మే 12, 2026న కౌకూర్లోని మొహన్స్ గోల్ఫ్ ఎన్క్లేవ్లో నివాసం ఉంటున్న అంతర్జాతీయ ఆర్బిట్రేటర్ మురళీ మోహన్ నర్సిపురం ఇంట్లో దోపిడీ జరిగింది. ఇంట్లో పనిచేసే నేపాలీ కార్మికులు సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో పథకం రచించి ఈ నేరానికి పాల్పడ్డారు. ఇంటి పనిమనిషిగా సబీనా అలియాస్ సునీతను నియమించి, ఆమె భర్తగా రాజేష్ను పరిచయం చేశారు. తరువాత మే 11 రాత్రి పుట్టినరోజు వేడుక పేరుతో ఇంట్లోకి ప్రవేశించిన ఐదుగురు నిందితులు దంపతులను బంధించి, మత్తు పదార్థం ఇచ్చి అపస్మారక స్థితికి చేర్చారు. ఆ తర్వాత అల్మారాలు పగులగొట్టి సుమారు 60 తులాల బంగారం, 15 కిలోల వెండి వస్తువులు, 3 వేల అమెరికన్ డాలర్లు, రెండు మొబైల్ ఫోన్లు సహా విలువైన వస్తువులను అపహరించారు. కేసు దర్యాప్తు కోసం లా అండ్ ఆర్డర్, ఎస్ఓటీ, సీసీఎస్ విభాగాలకు చెందిన ఆరు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసిన పోలీసులు 255 సీసీ కెమెరాల ఫుటేజీలను విశ్లేషించారు. ఢిల్లీ, ముంబై, బెంగళూరు, లక్నోతో పాటు నేపాల్ సరిహద్దుల్లోనూ గాలింపు చేపట్టారు. నేరం జరిగిన ఐదు రోజుల్లోనే నలుగురు నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు, గత 20 రోజులుగా కొనసాగించిన సాంకేతిక నిఘా, ఫీల్డ్ ఇంటెలిజెన్స్ ఆధారంగా పరారీలో ఉన్న మరో నలుగురు ప్రధాన నిందితులను కూడా అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వద్ద నుంచి దోచుకున్న బంగారు ఆభరణాలు, వెండి వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన నిందితులలో కొందరికి గతంలో కూడా చోరీ కేసుల్లో సంబంధాలు ఉన్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఈ కేసును ఛేదించడంలో విశేష కృషి చేసిన పోలీసు అధికారులకు తగిన బహుమతులు సిఫారసు చేయనున్నట్లు మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి తెలిపారు.

అలాగే "మీ సురక్ష" కార్యక్రమం ద్వారా ఇంటి పనివారు, డ్రైవర్లు, వాచ్మెన్లు, కేర్టేకర్ల వివరాలను సేకరించి ధృవీకరించే ప్రత్యేక కార్యక్రమాన్ని మల్కాజిగిరి కమిషనరేట్ అమలు చేస్తోంది.

ఇప్పటివరకు 39,270 మంది గృహ సిబ్బంది వివరాలను నమోదు చేయగా, వారిలో 1,276 మంది నేపాలీ జాతీయులు ఉన్నారు. కేసును ఛేదించిన మల్కాజ్గిరి కమిషనర్ పోలీస్ సిబ్బందికి క్యాష్ రివార్డులను ఆమె చేతుల మీదుగా అందజేశారు.

# లిక్కర్ వ్యాను బోల్తా.. బాటిళ్ల కోసం ఎగబడిన జనం

చిత్తూరు జిల్లా ఎస్.ఆర్ పురం మండలం బసిరెడ్డిపల్లి వద్ద మద్యం వ్యాన్ బోల్తా పడింది. సుమారు రూ. 10 లక్షల విలువ చేసే మద్యం బాటిళ్లను స్థానికులు తీసుకెళ్లిపోయారు. చిత్తూరు నుంచి కార్వేటినగరం మండలానికి మద్యం లోడ్ తో వెళ్తున్న వ్యాన్ టైర్ పగిలిపోవడంతో వ్యాన్ బోల్తా పడింది. మద్యం సీసాలు రోడ్డుపై పడటంతో ఎగబడిన జనం, అందినకాడికి మద్యం బాటిళ్లను తీసుకుపోయారు. కొందరు బాక్సులు ఎత్తుకుపోగా, మరికొందరు లుంగీలు, టవళ్లలో తీసుకెళ్లరు.

## మానసిక వికలాంగ బాలిక పై పలు మార్లు అత్యాచారం...

## యువకుడిపై పోక్సో కేసు నమోదు

పల్నాడు పిడుగురాళ్లతుమ్మలచెరువు గ్రామానికి చెందిన యువకుడు, మండలంలోని ఓ గ్రామానికి చెందిన మానసిక వికలాంగ బాలికపై అత్యాచారం చేశాడు. బాలిక ఆరోగ్యం బాగోలేకపోవడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తీసుకెళ్లగా, ఆమె గర్భం దాల్చినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటనపై కుటుంబ సభ్యులు శుక్రవారం పట్టణ పోలీసుస్టేషన్లో ఫిర్యాదు చేయడంతో, ఎస్సై డి.శివనాగరాజు పోక్సో కేసు నమోదు చేశారు. గురజాల డీఎస్పీ మహేశ్వరరావు ఈ కేసుపై విచారణ చేపట్టారు. బాలికను నరసరావుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## లవ్ బ్రేకప్ చెప్పిందని ఆఫీస్లోనే ప్రియురాలి హత్య

ఛండీఘర్ కత్తితో యువతిని యువకుడు దారుణంగా పొడిచి చంపాడు. పంజాబ్ రాష్ట్రం మొహాలీలో ఘటన జరిగింది. ఒకే కంపెనీలో పనిచేస్తున్న డింపుల్(30), హర్జిందర్ సింగ్ (39) మూడేళ్లుగా ప్రేమలో ఉన్నారు. యువతి లవ్ బ్రేకప్ చెప్పడంతో ఆఫీసులోనే ప్రియుడు వెంటపడి కత్తితో దాడి చేసి చంపేసాడు. ఆ తర్వాత తనను తాను పొడుచుకొని సూసైడ్ అటెంప్ట్ చేసాడు.

## ఒంటరి మహిళపై అత్యాచారం

## నిందితులు ఇరువురు అన్నదమ్ముల అరెస్ట్

నకరికల్లు, పల్నాడు జిల్లా నకరికల్లు మండలం చేజర్ల గ్రామ శివారులో ఒంటరి మహిళపై పలుమార్లు అత్యాచారం చేసిన కేసులో నిందితులైన కొత్తపల్లి సుధాకర్, అతని సోదరుడు శ్రీనును పోలీసులు అరెస్ట్ చేశారు. సత్తెనపల్లి రూరల్ సర్కిల్ సీఐ పి. కిరణ్ ఆధ్వర్యంలో నిందితులను అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపరిచారు. ప్రధాన నిందితుడు సుధాకర్పై గతంలోనూ మహిళల వేధింపులు, మోసం కేసులు నమోదైనట్లు పోలీసులు తెలిపారు. మహిళలపై నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సీఐ కిరణ్ హెచ్చరించారు.

## 'దున్నేవాడిదే భూమి' నినాదాన్ని సాకారం చేసిన ప్రజానాయకుడు చంద్ర

### చంద్ర స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాడాలి : సీపీఐ

### సామాజిక న్యాయ సాధనకు చంద్ర ఆశయాలే మార్గదర్శకం

### నరసరావుపేటలో చంద్ర రాజేశ్వరరావు 112వ జయంతి సందర్భంగా ఘన నివాళులు

నరసరావుపేట, :చంద్ర రాజేశ్వరరావు ఆశయాలు నేటి సమాజానికి మార్గదర్శకాలని, యువత ఆయన స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని సామాజిక న్యాయం, ప్రజా హక్కుల సాధన కోసం కృషి చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మహంకాళి సుబ్బారావు పిలుపునిచ్చారు. భూ పోరాట యోధుడు, తెలంగాణ సాయుధ పోరాట నాయకుడు, భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి చంద్ర రాజేశ్వరరావు 112వ జయంతి సందర్భంగా శనివారం నరసరావుపేట పట్టణంలోని అవ్వారి భవన్నారాయణ భవన్ నందు సీపీఐ కార్యాలయంలో చంద్ర రాజేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మహంకాళి సుబ్బారావు మాట్లాడుతూ, పేదల హక్కులు, భూమిలేని రైతుల సంక్షేమం కోసం జీవితాంతం పోరాడిన మహానేత చంద్ర రాజేశ్వరరావు అని కొనియాడారు. "దున్నేవాడిదే భూమి" అనే నినాదంతో లక్షలాది ఎకరాల భూమిని పేదలకు అందించేందుకు ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందన్నారు. సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా 28 సంవత్సరాలపాటు సేవలందించి పార్టీ అభివృద్ధికి విశేష కృషి చేశారని గుర్తు చేశారు. అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన రాజేశ్వరరావు సామ్రాజ్యవాద వ్యతిరేక, శాంతి ఉద్యమాలకు నాయకత్వం వహించారని తెలిపారు. ఆయన సేవలకు గుర్తింపుగా "ఆర్డర్ ఆఫ్ లెనిన్" సహా పలు అంతర్జాతీయ పురస్కారాలు లభించాయని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరల పెరుగుదలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రైతు వ్యతిరేక విధానాలను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. చంద్ర రాజేశ్వరరావు ఆశయాలు నేటికీ సమాజానికి దిక్సూచిగా నిలుస్తున్నాయని, వాటి సాధన కోసం యువత ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. దేశంలో పెరుగుతున్న ధరలు, రైతు వ్యతిరేక విధానాలు, ప్రజా సమస్యలపై పోరాటాలను మరింత ఉధృతం చేయాల్సిన అవసరం ఉందని, పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించాలని కోరుతూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఈ నెల 9వ తేదీన నరసరావుపేట పట్టణంలో రాస్తారోకో జరిగే కార్యక్రమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీను నాయక్, ఎఐటియుసి సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, సిపిఐ పట్టణ కార్యదర్శి షేక్ చిన్న జాన్ సైదా, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఏరియా కార్యదర్శి చేపూరి నాగేశ్వరరావు, గిరిజన సమాఖ్య నాయకులు కొయ్య శీను, రాంబాబు నాయక్, సిపిఐ నాయకులు దుర్గి బ్రహ్మయ్య, ఎస్ శాంసన్, అబ్రహం, ముప్పాళ్ళ గురుస్వామి, గుందా మరియ బాబు, చందు, సూర్య, హేమంత్ తదితరులు పాల్గొన్నారు

## ఆక్వా రైతుల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు అవసరం

### వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడుకు

### వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్సీ సోము వీర్రాజు

అమరావతి, జూన్ 6: రాష్ట్రంలోని ఆక్వా రైతులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారం, ఆక్వా రంగ అభివృద్ధి మరియు రైతుల సంక్షేమానికి సంబంధించిన పలు కీలక అంశాలపై ఎమ్మెల్సీ సోము వీర్రాజు గారు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సోము వీర్రాజు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ఆక్వా రంగంలో అగ్రగామి రాష్ట్రంగా నిలిచి, ఏటా సుమారు రూ.40 వేల కోట్ల విదేశీ మారకద్రవ్యాన్ని సమకూరుస్తోందని తెలిపారు. రాష్ట్రంలో సుమారు 4.5 లక్షల ఎకరాల్లో ఆక్వా సాగు జరుగుతుండగా, 1.70 లక్షల మంది రైతులు, దాదాపు 20 లక్షల మంది కుటుంబ సభ్యులు ఈ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారని పేర్కొన్నారు. ఆక్వా రైతులకు డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ (డీబీటీ) విధానంలో నేరుగా ఇన్పుట్ సబ్సిడీలు అందించాలని, ఫీడ్ ధరలను నియంత్రించాలని, ఆక్వా ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించాలని ఆయన కోరారు.

అలాగే కొద్ది కంపెనీల గుత్తాధిపత్యాన్ని అరికట్టడంతో పాటు మార్కెట్ వ్యవస్థను పారదర్శకంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఆక్వా ఫ్రీజింగ్ యూనిట్లు, ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు ప్రోత్సాహకాలు అందించడం, జలాశయ స్థాయి కమిటీల ఏర్పాటు, ఆక్వా బీమా పథకాల అమలు, తక్కువ వడ్డీ రుణాల కల్పన వంటి అంశాలను ప్రభుత్వం ప్రాధాన్యంగా పరిగణించాలని సూచించారు.

ప్రకృతి వైపరీత్యాలు, వ్యాధుల కారణంగా నష్టపోతున్న రైతులకు తగిన పరిహారం అందించడంతో పాటు, ప్రతి జిల్లాలో ఆక్వా పరీక్షా ప్రయోగశాలలను ఏర్పాటు చేసి వ్యాధుల నిర్ధారణ, నీటి పరీక్షలు మరియు సాంకేతిక సహాయాన్ని రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధి, ఎగుమతుల పెరుగుదల మరియు లక్షలాది కుటుంబాల జీవనోపాధికి ఆక్వా రంగం కీలకంగా మారిన నేపథ్యంలో, రైతుల సంక్షేమం కోసం అవసరమైన విధానపరమైన నిర్ణయాలు తీసుకోవాలని మంత్రి అచ్చెన్నాయుడు గారిని ఎమ్మెల్సీ సోము వీర్రాజు కోరారు.

## రాజ్యసభ ఎంపి అభ్యర్థిగా లింగమనేని రమేష్ నామినేషన్

అమరావతి, 06, జూన్ : రాజ్యసభ ఎంపి అభ్యర్థిగా జనసేన పార్టీ తరుపున లింగమనేని రమేష్ నామినేషన్ దాఖలు చేశారు. ఈమేరకు శనివారం అమరావతి అసెంబ్లీ భవనంలో లింగమనేని రమేష్ తన నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్. వనితా రాణికి అందచేశారు. ఈ నామినేషన్ దాఖలు ప్రక్రియలో కూటమి పార్టీ నేతలు పాల్గొని ప్రతిపాదకులుగా సంతకాలు చేశారు. రాజ్యసభ ఎంపి అభ్యర్థిగా లింగమనేని రమేష్ ఒక సెట్ నామినేషన్ ను సమర్పించారు. ఈకార్యక్రమంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు ఎం. అఖిల్ కుమార్, పి.విజయ కుమారి,అదే విధంగా మంత్రి కొల్లు రవీంద్ర,ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు,ఎమ్మెల్యేలు నక్కా ఆనందబాబు,పులవర్తి రామాంజనేయులు(అంజిబాబు) ఎన్.ఈశ్వరరావుతో పాటు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు"

## – మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి ఆధ్వర్యంలో వైసీపీ నిరసన

దేవీపట్నం మండలం. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా స్థానిక మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి ఆధ్వర్యంలో శనివారం "చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు" పేరుతో వైసీపీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. దేవీపట్నం మండల కేంద్రంలో వందలాది మంది వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి మాట్లాడుతూ "ఎన్నికల ముందు సూపర్ సిక్స్ హామీల పేరుతో ఊదరగొట్టి, అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబు ప్రజలను నిలువునా మోసం చేశారు. తల్లికి వందనం ఏది? రైతు భరోసా ఏమైంది? ఉచిత బస్సు హామీ మరిచారా? ఫీజు రీయింబర్స్మెంట్, అమ్మ ఒడి పథకాలను నీరుగార్చి పేదలను రోడ్డున పడేశారు. ఇది ముమ్మాటికీ ప్రజలకు చేసిన వెన్నుపోటే" అని ధ్వజమెత్తారు. ఎన్నికల హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని ఆరోపిస్తూ కార్యకర్తలు ప్రభుత్వ మేనిఫెస్టో ప్రతులను దహనం చేశారు. "చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు" అని రాసి ఉన్న బ్యానర్లతో, ప్లకార్డులతో నిరసనకారులు ర్యాలీ నిర్వహించారు.

ధనలక్ష్మి డిమాండ్ చేస్తూ "పెరిగిన విద్యుత్ చార్జీలు, నిత్యావసర ధరలతో ప్రజలు అల్లాడుతున్నారు. ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలు వెంటనే అమలు చేయాలి. లేకపోతే వైసీపీ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తాం" అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు, మహిళలు, రైతులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిర్లక్ష్యం రైతు కనకయ్య ను బలి తీసింది..

### కనకయ్య మరణం కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి హత్యే?

### మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

సిద్దిపేట హరీష్ రావు మాట్లాడుతూ పండించిన పంటను 45 రోజులు గా కొనకుండా ఆలస్యం వర్షం లో వడ్లు తడిచిన ఆవేదన చెందిన కనకయ్య.తడిచిన వడ్లు కొనాలని ప్రాధేయ పడితే 40 సంచులు కట్ చేశారను రైతులకు, బంధువులకు చెపుతు కలత చెందిన కనకయ్యనేను మళ్ళీ గెలుస్తా తొక్కుతా పండబెడతా తొండల బాష, తొత్తిరి భాష మాట్లాడుతున్నావ్ రేవంత్,రైతు లకు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏంటో ఒక్కటి చెప్పాలి రేవంత్ రెడ్డి.ఎరువుల సరఫరా లో విఫలం రైతు బందు ఇవ్వడం లో ఫెయిల్, రైతులు చనిపోతే రైతు బీమా అందడం లేదురైతు లు పండించిన పంట కొనక రైతులను బలి తీసుకుంటున్నారు.రెండు నెలల నుండి కల్లాల వద్ద వడ్లు పోసుకొని ఎదురుచూస్తున్న రైతు ల గోస కనపడటం లేదా రేవంత్ రెడ్డి. దుబ్బాక నియోజకవర్గం చేర్వా పూర్ లో సంచులు ఎత్తకపోవడం తో చెదలు పట్టిన దుస్థితి.మంత్రి రాజనర్సింహ నియోజకవర్గం లోని వెంకటాపూర్ లో ఒక్క క్వింటాలు కొనలేమరణించిన కనకయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, ఎలాంటి కోతలు లేకుండా వడ్లను తక్షణమే కొనుగోలు చేయాలని మాజీమంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు డిమాండ్ చేశారు. కనకయ్య మృతి తీవ్రంగా కలిచి వేసిందని, కుటుంబానికి అండగ ఉంటానని హామీ ఇచ్చి ఆర్థిక సహాయం అందించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు గారు. నారాయణ రావు పేట మండలం కేంద్రం లో మృతి చెందిన రైతు కనకయ్య మృత దేహానికి నివాళు అర్పించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు.సిద్దిపేట నియోజకవర్గం నారాయణ రావు పేట మండల కేంద్రం కు చెందిన రైతు పల్లెవేని కనకయ్య గద్దర్, గుండె పోటు తో మృతి చెందగా మృత దేహానికి పూల మాల వేసి నివాళ్లు అర్పించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు



## ఈనెల 8 న మృగశిర కార్తె సందర్భంగా నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో ఏర్పాట్లను పర్యవేక్షించిన మంత్రులు పొన్నం ప్రభాకర్,వాకిటి శ్రీహరి

హైదరాబాద్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాజ్యసభ సభ్యుడుఅనిల్ కుమార్ యాదవ్, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, షాట్ చైర్మన్ శివసేనారెడ్డి,ఇతర అధికారులు.ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో చేప ప్రసాదం పంపిణీ కి సంబంధించి ఏర్పాటు చేసిన భారీకేడ్ లను పరిశీలించారు.చేప ప్రసాదం పంపిణీ ఈసారి 8 న రాత్రి 9 గంటలకు ప్రారంభం అవుతుండడంతో వచ్చే ప్రజలకు ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించిన మంత్రులు.క్యూలైన్ లలో తొక్కిసలాట జరగకుండా పోలీసులు అప్రమత్తంగా ఉండాలని శాంతి భద్రతలకి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని తెలిపారు.విద్యుత్ సరఫరా లో ఆటంకం లేకుండా చూసుకోవాలన్నారువేసవి కాలం ఉక్కపోత గా ఉండడంతో క్యూ లైన్ లు ఉన్న ప్రాంతాల్లో ఫ్యాన్ లు కూలర్ లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.చేప ప్రసాదం పంపిణీ పూర్తయ్యే వరకు అన్ని విభాగాల అధికారులు వాట్సప్ గ్రూప్ ద్వారా పర్యవేక్షణ చేయాలని ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో కంట్రోల్ రూమ్ ద్వారా మానిటరింగ్ చేయాలని ఆదేశించారు.శాంతి భద్రతలు,మౌలిక సదుపాయాలు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నాంచేప ప్రసాదంపై వందల సంవత్సరాలుగా ప్రజల విశ్వాసం ఉంది.

## భూ సమస్యల పరిష్కార వేదిక నిర్వహించిన డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు

బద్వేలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న "ఒక నెల ? ఒక నియోజకవర్గం ? నాలుగు సందర్శనలు" కార్యక్రమంలో భాగంగా బద్వేలు పట్టణంలో ప్రజా సమస్యల పరిష్కార సమావేశం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో ఉమ్మడి కడప జిల్లా డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు. బద్వేలు ప్రాంతంలో ప్రభుత్వ, డీకేటి భూములు అధికంగా ఉండటంతో భూ సంబంధిత సమస్యలు ఎక్కువగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ రెవెన్యూ యంత్రాంగం ప్రత్యేక చొరవ తీసుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషకరమని తెలిపారు.బద్వేల్ పట్టణంలోని రాఘవేంద్ర గ్రౌండ్లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చెరుకూరు శ్రీధర్ ,జాయింట్ కలెక్టర్ నిధి మీనన్ బద్వేల్ ఆర్డీవో చంద్ర మోహన్ తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నాలుగు వారాల వ్యవధిలో నమోదైన ప్రతి ఫిర్యాదును పూర్తిస్థాయిలో పరిష్కరించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించారని తెలిపారు.ఇప్పటివరకు 200కు పైగా వివిధ రకాల రెవెన్యూ సంబంధిత సమస్యలు నమోదు అయ్యాయని, వాటన్నింటినీ మరో మూడు వారాల్లో పరిష్కరించే విధంగా రెవెన్యూ అధికారులు కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రజలకు న్యాయం చేకూర్చే దిశగా అధికారులు సమర్థవంతంగా పనిచేస్తారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, రెవెన్యూ సిబ్బంది, స్థానిక నాయకులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మరో భూదొంగ అరెస్టు

హైదరాబాద్ : తెలుగు రాష్ట్రాలలో పెట్టుబడుల పేరుతో హైదరాబాద్ కొల్లూరులో వివాదాస్పద భూములు తమవంటూ ఫ్రీ లాంచ్ కింద సుమారు రూ.100 కోట్ల రూపాయలు వసూలు చేసి పరారీలో ఉన్న మెసార్స్ డెవలపర్ అధినేత మారెళ్ళ పెంచల సుబ్బారెడ్డిని మాదాపురం పోలీసులు అరెస్టు చేశారు.సుబ్బారెడ్డి శనివారం ఉదయం హైటెక్ సిటీలో ఒక హోటల్లో బ్రేక్ ఫాస్ట్ చేస్తుండగా సమాచారం తెలుసుకున్న బాధితులు, మాదాపురం పోలీస్ స్టేషన్ కు వెళ్లి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో సుబ్బారెడ్డి బ్రేక్ ఫాస్ట్ చేస్తున్న హోటల్ కి వెళ్లిన పోలీసులు, సుబ్బారెడ్డిని అరెస్టు చేశారు. ఏపీలో కూడా సుబ్బారెడ్డి పై కేసులు నమోదై ఉన్నాయి.నెల్లూరు జిల్లాలో పెంచల సుబ్బారెడ్డి పై పలు కేసులు నమోదయ్యాయి. తెలంగాణ రాష్ట్రం వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్పను కూడా కోటి రూపాయలు మోసం చేసిన దాంట్లో సుబ్బారెడ్డి పై గద్వాల పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయింది. ఇతను గత రెండేళ్లుగా వివాదాస్పద భూములపై ఫ్రీ లాంచ్ వెంచర్లంటూ అందమైన బ్రోచర్లతో వందలాదిమందిని ముంచి సుమారు 100 కోట్లకు పైగా దోచుకున్న విషయం అందరికీ తెలిసిందే. ఎట్టకేలకు బాధితులకు చిక్కిన మారెళ్ళ పెంచల సుబ్బారెడ్డి మాదాపురం పోలీసులు అదుపులో ఉన్నాడు. లేని భూమిని ఉన్నట్టు చూపించి కోట్ల రూపాయలు వసూలు చేసి పరారీలో ఉన్న సుబ్బారెడ్డి ఇప్పుడు అరెస్టు అయ్యాడు.

# ఉత్పత్తి, కార్మిక సంక్షేమం మెరుగు కోసం సింగరేణి

## – గుర్తింపు సంఘం, వివిధ విభాగాల అధికారులతో సమీక్ష చేసిన జియం లలిత్ కుమాం

**పెద్దపల్లి, జూన్ 6, ప్రజాబలం ప్రతినిధి :** రామగుండం ఏరియా 1 జియం కార్యలయం నందు గుర్తింపు సంఘం ప్రతినిధులతో మరియు ఆర్జీ.1 వివిధ విభాగాల విభాగాల అధికారులతో ఆర్జీ.1 జియం లలిత్ కుమార్ అధ్యక్షతన ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ ఏప్రిల్ నెలలో జరిగిన నిర్మాణాత్మక సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు కొన్ని పరిష్కారం అయినా మరిన్ని కావాల్సి ఉందన్నారు. కార్మికుల సమస్యలను సానుకూలంగా పరిష్కరించి, ఉత్పత్తి లక్ష్యాల సాధనతో పాటు కార్మిక సంక్షేమాన్ని మరింత మెరుగుపర్చేదిశగా యాజమాన్యం కట్టుబడి ఉందన్నారు. ఏప్రిల్ నెల స్ట్రక్చర్ కమిటీ డిమాండ్లు భద్రతా పరికరాలు : అన్ని గనులలో కార్మికులకు హ్యాండ్ గ్లాసులు వెంటనే సరఫరా చేయాలి. అండర్ గ్రౌండ్ గనుల్లో తగిన లైటింగ్ సౌకర్యం కల్పించాలి. జిడికె 2 ఇంక్లైన్: మెయిన్ గడ్డర్లు మార్చాలి. మైన్ పై భాగంలో వాటర్ స్ప్రే సిస్టమ్ ఏర్పాటు చేయాలి. జిడికె 2 ఇంక్లయిన్ లో జనరల్ అసిస్టెంట్ లకు చెందిన రెస్ట్ షెల్టర్ ను పైకి ఎత్తి, ఫ్లోరింగ్ చేపట్టాలి.జిడికె 11వ ఇంక్లైన్: మ్యాన్ రైడింగ్ డిప్ మరియు మ్యాన్ వే డిప్ గడ్డర్లు మార్చాలి. వాటర్ స్ప్రింక్లర్ సిస్టమ్ వెంటనే ఏర్పాటు చేయాలి. ఏరియా వర్క్ షాప్ ఛ కాలనీలు: వర్క్ షాప్కు రెండు పవర్ లిఫ్ట్ వ్యాగన్లు మంజూరు చేయాలి. కార్మికుల కాలనీలలో పవర్ సమస్యలు లేకుండా చూడాలి.ఓసిపి-5: నలుగురు



టెండాల్స్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. కోల్ మరియు ఓ.బి ట్రిప్పుల ఆధారంగా కార్మికులకు ఇన్సెంటివ్ అమలు చేయాలి. 50 కెఎల్ వాటర్ ట్యాంకర్ వెంటనే మంజూరు చేయాలి. డోజర్స్, లోడర్స్, షావల్స్ వంటి కొత్త మెషినరీ ఏర్పాటు చేయాలి. ఎలక్ట్రికల్ సూపరైజర్స్, ఈ.పి. ఎలక్ట్రిషియన్స్, ఈ.పి. పిట్టర్ పోస్టులను భర్తీ చేయాలి.ఏరియా హాస్పిటల్: పీఎంఈ కోసం వచ్చే కార్మికులను ఇబ్బందులు లేకుండా వెంటనే ఫిట్ చేయాలి. అదే విధంగా బీపీ మిషన్, ఈసీజీ మిషన్ లు కొత్తవి ఏర్పాటు చేయాలి. వర్క్స్ కమిటీలు: సివిల్, ఏరియా హాస్పిటల్, ఎస్డపిసి విభాగాల్లో వర్క్స్ కమిటీలు ఏర్పాటు చేసి క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించాలి. సి.ఎస్.పి 1: ఖాళీగా ఉన్న 3 టెండాల్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. జి.ఎం. కార్యాలయం మరమ్మత్తులు: అన్ని గదులలో జిప్సం షీట్లతో ఫాల్ సీలింగ్ ఏర్పాటు చేయాలి. గదుల లోపల మరియు బయటి ప్రదేశాలలో ఫ్లోర్ టైల్స్ మార్చాలి. లప్పం (పుట్టి) ఫినిషింగ్ గోడలకు రంగు వేయాలి/పెయింటింగ్ చేయాలి. అన్ని గదులలో కొత్త స్విచ్ బోర్డులతో పాటు కన్సీల్డ్ వైరింగ్ ఏర్పాటు చేయాలి, మరియు పర్సనల్ డిపార్ట్మెంట్ లో కొత్త కంప్యూటర్స్ ను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మడ్డి ఎల్లయ్య, రంగు శ్రీను, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి,ఎజియం ఐ.ఇ.డి ఆంజనేయులు, ఏజెంట్ చిలుక శ్రీనివాస్, ఎఐటియుసి నాయకులు మదమ మహేష్, వెంకట రెడ్డి, విజయ లక్ష్మి, ప్రసాద్ అధికారులు, డివై సియంవో డా: కారం పద్మ, వరప్రసాద్, జితేంద్ర సింగ్, నారాయణ మూర్తి, డి.రమేష్ బాబు, బి.మల్లేష్, యం జాన్సన్, సీనియర్ పివోలు శ్రావణ్ కుమార్, హన్మంత రావు, వీరారెడ్డి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లింసాన్‌పల్లి తండాలో పోచమ్మ బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్



ఆవేల్ ఘనపూర్, 06.06.2026: ఆవేల్ ఘనపూర్ మండలం లింసాన్‌పల్లి తండాలో శనివారం జరిగిన పోచమ్మ బోనాల ఉత్సవాల్లో గౌరవ మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మైనంపల్లి రోహిత్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు గ్రామ దేవత పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి, బోనం సమర్పించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ఎమ్మెల్యే గారిని ఘనంగా సత్కరించారు.ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ గారు మాట్లాడుతూ, "బోనాలు మన తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక. గ్రామ దేవతలను కొలిచే ఈ పండుగ ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకున్నాను. నియోజకవర్గ ప్రజలందరూ పాడిపంటలతో, సుభిక్షంగా ఉండాలని పోచమ్మ తల్లిని వేడుకున్నాను" అని అన్నారు.గ్రామస్థులతో కలిసి బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గారికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆవేల్ ఘనపూర్ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏటూరునాగారంలో ప్రమాదకర కల్వర్టు సమస్యకు పరిష్కారం నిర్మాణ పనులను ప్రారంభించిన సర్పంచ్ కాకులమర్రి శ్రీలత



**ప్రజాబలం ప్రతినిధి ఏటూరునాగారం** ఏటూరునాగారం మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని 7.వ వార్డులో ప్రజలను దీర్ఘకాలంగా వేధిస్తున్న కల్వర్టు సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. వార్డులో కల్వర్టు పూర్తిగా ధ్వంసమై, మురికి నీరు రాకపోకలకు తీవ్ర సమస్యగా మారిన విషయాన్ని స్థానిక ప్రజలు గ్రామ పంచాయతీ దృష్టికి తీసుకువచ్చారు

దీనిపై తక్షణమే స్పందించిన మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కాకులమర్రి శ్రీలత బిఆర్ఎస్ అధ్యక్షుడు లక్ష్మణ్ బాబు మురికి నీటి సమస్యను స్వయంగా గమనించి, ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తూ నూతన కల్వర్టు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారు.

సర్పంచ్ స్థానిక వార్డు ప్రతినిధులు, గ్రామ ప్రముఖులతో కలిసి సదరు ప్రాంతంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి, నిర్మాణ పనులను అధికారికంగా ప్రారంభించారుఈ కార్యక్రమంలో కాకుల మర్రి ప్రదీప్ కుమార్ మల్లారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కూనూరు అశోక్ గౌడు, తాడూరి రఘు, ఎండి ఖాజా పాషా,ఉప సర్పంచ్ పర్వతాల ఎల్లయ్య, వార్డు సభ్యులు మాదరి మధు, కుమ్మరి చంద్రబాబు, ఎండి బాబా, కొండాయి చిన్ని, పెద్దబోన బాలకృష్ణ,ఎర్రల సారయ్య,తదితరులు పాల్గొన్నారు

# లేబర్ కాంట్రాక్టు పనులు కేటాయించాలి: ఆల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ స్టేట్ కన్వీనర్ శనిగల శ్రీనివాస్




**పెద్దపల్లి, జూన్ 6, ప్రజాబలం ప్రతినిధి :** సింగరేణి ప్రభావిత గ్రామాల సొసైటీలకు లేబర్ కాంట్రాక్టు పనులను విడివిడిగా కాకుండా గతంలో ఉన్న పాత పద్ధతి ప్రకారమే యథావిధిగా కొనసాగించాలని ఆల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కన్వీనర్ శనిగల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం కార్మికులతో కలిసి ఆర్జీ-1 సివిల్ డీవైజీఎం కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా శనిగల శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఓసిపి-5, జిడికె-11 గనులపై క్లీనింగ్ పనుల కోసం పాత పద్ధతిలోనే స్థానిక సొసైటీలకు టెండర్లు ఇవ్వాలని కోరారు. పనులను విడివిడిగా విభజించడం వల్ల స్థానిక సొసైటీలు, కార్మికులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. సింగరేణి సంస్థ అభివృద్ధి కోసం భూములు, సర్వస్వం కోల్పోయిన ప్రభావిత గ్రామాల ప్రజలకు ఉపాధి కల్పించాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉందన్నారు. నిబంధనల పేరుతో కొత్త పద్ధతులను ప్రవేశపెట్టి స్థానిక సొసైటీల పొట్టగొట్టవద్దని ఆవేదన చెందారు. తక్షణమే స్పందించి పాత పద్ధతిలోనే టెండర్ల ప్రక్రియను నిర్వహించి, స్థానిక కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కార్మికులను ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రభావిత గ్రామాల సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

# ఘన వ్యర్థాల నిర్వహణలో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ గ్రామపంచాయతీగా చల్వాయి ఎంపిక




**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి జూన్ 6 గోవిందరావుపేట్**ములుగు జిల్లాలోనిచల్వాయి గ్రామపంచాయతీ బృందాన్ని అభినందించిన మంత్రి దనసరి అనసూయ సీతక్కప్రపంచ పర్యావరణ దినోత్సవం--2026 సందర్భంగా ఘన వ్యర్థాల నిర్వహణ విభాగంలో ఉత్తమ పనితీరు కనబర్చిన గ్రామపంచాయతీల ఎంపికలో భాగంగా ములుగు జిల్లా గోవిందరావుపేట మండలంలోని చల్వాయి గ్రామపంచాయతీ రాష్ట్రంలోని ఉత్తమ మూడు గ్రామపంచాయతీలలో ఒకటిగా ఎంపికై ప్రత్యేక గుర్తింపు పొందింది.

ఈ సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర అటవీ, పర్యావరణ మరియు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చల్వాయి గ్రామ సర్పంచ్ మేకల రాధ మరియు పంచాయతీ కార్యదర్శి బి. రాజశేఖర్లకు అవార్డును ప్రదానం చేశారు.

శనివారం ములుగు జిల్లాలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క చల్వాయి గ్రామపంచాయతీ సాధించిన ఈ ఘనతపై హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర స్థాయి అవార్డుకు చల్వాయి గ్రామపంచాయతీని నామినేట్ చేసి విజయవంతంగా ఎంపిక చేయడంలో కృషి చేసిన జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు.

అలాగే మండల అభివృద్ధి అధికారి, మండల పంచాయతీ అధికారి, పంచాయతీ కార్యదర్శి తదితరులను మంత్రి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే స్థాయిలో పనితీరు కనబర్చుతూ స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణ, గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సీహెచ్ మహేందర్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, జిల్లా పంచాయతీ అధికారి కె. వెంకయ్య, గోవిందరావుపేట ఎంపీడీవో వరుణ్ కుమార్, మండల పంచాయతీ అధికారి మమత తదితరులు పాల్గొన్నారు

# ధర్మ రక్షణ కోసమే రథయాత్ర -అవధూత గిరి మహారాజ్



**జహీరాబాద్, జూన్ 6 ప్రజాబలం ప్రతినిధి:** సనాతన ధర్మ రక్షణ, దేవాలయాల పరిరక్షణ కోసం తెలుగు రాష్ట్రాల్లో "ఆదిశంకరాచార్య వైభవం" పేరుతో రథయాత్ర నిర్వహిస్తున్నట్లు బర్దిపూర్ ఆశ్రమ పీఠాధిపతి అవధూత గిరి మహారాజ్ పేర్కొన్నారు. శనివారం ఆశ్రమ ఆవరణంలో రథయాత్రకు సంబంధించిన బుక్‌లెట్‌ను విడుదల చేశారు. గత ఏప్రిల్ 21న హైదరాబాద్‌లోని తాడ్‌బండ్ హనుమాన్ దేవాలయంలో మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా ఈ యాత్ర ప్రారంభమైందని, త్వరలోనే ఉమ్మడి మెదక్ జిల్లాలో ప్రవేశించనున్నట్లు తెలిపారు.

ప్రతి గ్రామంలో ధర్మం, దేవాలయాలు, భారతీయ సంస్కృతి-సంప్రదాయాల పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించడమే రథయాత్ర ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అలాగే, ఆదిశంకరాచార్యుల విగ్రహాల ఏర్పాటుకు సంబంధించిన కార్యక్రమాలు ముమ్మరంగా కొనసాగుతున్నట్లు తెలిపారు. హిందూ ధర్మం సత్యం, అహింస, దయ, సేవ, పరస్పర గౌరవం వంటి విలువలను బోధిస్తుందని, సమాజంలో నైతిక విలువలు పెంపొందించడంలో ధర్మం కీలక పాత్ర పోషిస్తుందని అవధూత గిరి మహారాజ్ అన్నారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ వేదభారతి వ్యవస్థాపకులు డాక్టర్ రేమెళ్ల అవధానులు, ఆధ్యాత్మికవేత్త ప్రసాద్, ఆనందగిరి మాత, నందినిగిరి మాత, వైదిక పాఠశాల విద్యార్థులు, భక్తులు పాల్గొన్నారు.

# పొట్పల్లి లో వ్యక్తి ప్రాణాలను కాపాడిన పోలీసులు




**జహీరాబాద్, జూన్ 6 ప్రజాబలం ప్రతినిధి:** జహీరాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పొట్పల్లి గ్రామంలో ఓ వ్యక్తి ప్రాణాలను పోలీసులు కాపాడారు. గ్రామానికి చెందిన గంగారం అశోక్ అనే వ్యక్తి కుటుంబ కలహాలతో విసుగుచెంది ఆత్మహత్య కు పాల్పడేందుకు వెళ్తున్నాడన్న సమాచారంతో పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని అతని కాపాడి పోలీస్ స్టేషన్కు తరలించారు. ఎస్సై కాశీనాథ్ అతనికి కౌన్సిలింగ్ నిర్వహించి పెద్దలకు అప్పగించినట్లు తెలిపారు. తక్షణమే స్పందించి వ్యక్తి ప్రాణాలను కాపాడిన పోలీసులను గ్రామస్తులు అభినందించారు.

# ఓటమి గెలుపుకు తొలిమెట్టు

# మంత్రి వాకిటి శ్రీహరి.







హైదరాబాద్ ఓటమి గెలుపుకు తొలిమెట్టని అన్నారు రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి. గచ్చిబౌలి లో దాదాపు నెల పైగా సాగిన వేసవి శిక్షణా శిబిరం ముగింపు వేడుకలకు మంత్రి ముఖ్య అతిథి గా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి గారు మాట్లాడుతూ....

ఏప్రిల్ 24 నుండి జూన్ 7 వరకు జరిగిన ఈ సమ్మర్ క్యాంపు లో 600 మంది విద్యార్థులు పాల్గొనడం అభినశీదనీయమన్నారు.

ప్రతీ సంవత్సరం వేసవి శిక్షణా తరగతులు నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు.

చిన్న చిన్న సమస్యలకు విద్యార్థులు మానసికంగా కుంగి పోతున్నారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు క్రీడలు మాత్రమే మానసిక, శారీరక ధ్రుడత్వాన్ని కలగ జేస్తాయని తెలిపారు. ఓటమికి కుంగిపోకుండా మళ్ళీ ఎలా విజయం సాధించాలనే కసి విద్యార్థులకు పెరగాలన్నారు.

విద్యార్థులు ఫోన్ లకు అలవాటు పడకుండా మైదానాలకు అలవాటు పడాలని హితబోధ చేశారు.

మత్తు వదలి మైదానాలు చేరాలనే నినాదం తో ఈ ప్రజా ప్రభుత్వం ముందుకెళ్తుందని తెలియజేశారు.

ప్రభుత్వం స్పోర్ట్స్ పాలసీ ద్వారా రాష్ట్రంలో ఉన్న అన్నీ మైదానాలను అభివృద్ధి చేసి మంచి నైపుణ్యం ఉన్న కోచ్ లను నియమించనున్నట్లు మంత్రి తెలిపారు. ఈసారి క్రీడలకు బడ్జెట్ లో అధిక నిధులు కేటాయించిందని స్పష్టం చేశారు. సీఎం కప్ సెకండ్ ఎడిషన్ లో భాగంగా దాదాపు 3 లక్షల మంది పిల్లలు గ్రామీణ,మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయి లో క్రీడలు ఆడారని మంత్రి పేర్కొన్నారు .

ఇప్పుడు 3వ ఎడిషన్ లో 5 లక్షల క్రీడాకారులను పాల్గొనేలా చేయడమే ధ్యేయం గా పెట్టుకున్నామని మంత్రి వాకిటి శ్రీహరి వెల్లడించారు. ఈ సందర్భంగా సమ్మర్ క్యాంపు లో శిక్షణ పొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు.

ఈ కార్యక్రమంలో మంత్రి తో పాటు తెలంగాణ స్పోర్ట్స్ అకాడమీ చైర్మన్ శివసేనా రెడ్డి, ఎంవీర్ గ్రూప్ చైర్మన్ వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు మిత్రులకు రెయిన్‌కోట్లు పంపిణీ చేసిన

# జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్




**కామారెడ్డి ప్రజాబలం ప్రతినిధి** కామారెడ్డి జిల్లా శనివారం వర్షాకాలంలో విధులు నిర్వహించే జర్నలిస్టులకు ఉపయోగపడేలా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ రెయిన్‌కోట్లను పంపిణీ చేశారు.

శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు రెయిన్‌కోట్లు అందజేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎండలు, వర్షాలు, ఇతర ప్రతికూల పరిస్థితుల్లోనూ ప్రజలకు సమయానుకూలంగా సమాచారాన్ని చేరవేస్తూ జర్నలిస్టులు కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని అన్నారు.

వర్షాకాలంలో వార్తల సేకరణ కోసం క్షేత్రస్థాయిలో పర్యటించే మీడియా ప్రతినిధులకు రెయిన్‌కోట్లు ఉపయుక్తంగా ఉంటాయని తెలిపారు.

జిల్లా అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ప్రజా సమస్యలను ప్రజల దృష్టికి తీసుకురావడంలో మీడియా పాత్ర ఎంతో ముఖ్యమని కలెక్టర్ పేర్కొన్నారు.

జిల్లా పరిపాలనకు మీడియా ఎల్లప్పుడూ సహకరిస్తోందని, అదే స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ NV గిరి, DPRO తిరుమల, DPO మురళి, జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు, ప్రింట్ అండ్,ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, సమాచార శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అర్థరాత్రి లో గోవుల తరలింపు

## చెక్ పోస్ట్ నిర్వాహకుల చేతివాటంతోరాత్రి వ్యాపారం



**ఏటూరునాగారం డివిజన్ ప్రజాబలం ప్రతినిధి జూన్ 6** గోవుల అక్రమ రవాణా ములుగు జిల్లాలో మితిమీరి పోయింది ప్రతిరోజు రాత్రి 11 నుంచి తెల్లవారు ఆరు వరకు బొలెరో వాహనాలలో

డీసీఎం వ్యాన్లలో వందలాది గోవులను హైదరాబాద్ తరలిస్తున్న పలుమార్లు పోలీసులు భారీ వాహనాలతో పాటు భారీ గోవులను పట్టుకొని కేసులు నమోదు చేశారు అయినా ఈ వ్యాపారం కోట్ల రూపాయలు సంపాదించే వ్యాపారంగా ములుగు జిల్లాలో మారింది ప్రతిరోజు చతిస్గడ్ చెర్ల వాజేడు వెంకటాపురం మండలాల నుంచి బొలెరో వాహనాలలో డీసీఎం వ్యాన్లలో వందలాది పశువులను తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు పోలీస్ అధికారులు ఎన్నోసార్లు ఏటూరు నాగారం పోలీస్ స్టేషన్ తాడ్వాయి పోలీస్ స్టేషన్ పసర పోలీస్ స్టేషన్ ములుగు పోలీస్స్టేషన్లో చాలామంది వ్యాపారులపై కేసులు నమోదైన మరల ఇదే వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారంటే దానిపై ఎంత లాభం చేగురుతుందో అర్థమవుతుంది ఈ వ్యాపారం అర్ధరాత్రి వేళలో చెక్ పోస్టుల వద్ద డ్యూటీలో ఉన్న వ్యక్తులు కూడా ఇలాంటి వాహనాలను చూచి చూడకుండా వారి వద్ద కొంత డబ్బు తీసుకొని వదిలేస్తున్న సందర్భాలు మనకు చాలా సందర్భాలలో కనబడుతున్నాయి గోవుల అక్రమ రవాణా చట్టరీత్య నేరమని తెలిసిన అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంపై వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారుశుక్రవారం రాత్రి 12 గంటల సమయంలో బొలెరో వాహనంలో గోవుల తరలింపు సమాచారం స్థానిక ఎస్సై మహేష్ కు తెలియడంతో. గోవుల విక్రయ మాఫియాపై పోలీసుల మెరుపుదాడి చేసి బొల్లోరా వాహనం (టూ 03ఖణ 1632) ను ఆపి పరిశీలించగా, అందులో గోవులను అమానుషంగా తరలిస్తున్నట్లు గుర్తించారు. వెంటనే వాహనాన్ని స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు సంబంధిత వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు.

# అరణ్యంలో చెక్ పోస్ట్

## నిబంధనలకు విరుద్ధంగా ఫారెస్ట్ అధికారుల పనితీరు

## ఫాస్ట్ ట్రాక్ పేరుతో ఫారెస్ట్ చెక్ పోస్టుల లో దందా

**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి జూన్ 6 ములుగు**వన్యప్రాణి సంరక్షణ కేంద్రం అంటూ



వాహనదారులకు బాదుడే బాదుడు రావడానికి 200 పోవడానికి 200 లారీ డ్రైవర్ల ఆవేదన ఏటూరు నాగారం నుంచి హనుమకొండ వెళు ్ళతున్న కారు 50 రూపాయలు తిరిగి వచ్చేటప్పుడు 50 రూపాయలు వసూలు చేసిన సొమ్మంతా ఏక్కడికి వెళుతుంది ఏమి అభివృద్ధి చెందుతుంది వన్యప్రాణుల సంరక్షణ కేంద్రం అంటూ వన్యప్రాణులకు నీళ్ల లేని నీడలేని పరిస్థితి నేషనల్ హైవే రోడ్డుకు ఇరువైపులా ఎండిన చెట్లు ఏ ప్రమాదం ఎక్కడ నుంచి సంభవిస్తుందో తెలియని అయోమయంలో వాహనదారులు

ఫాస్ట్ ట్రాక్ పేరుతో వసూలు చేస్తున్న డబ్బులతో వాహనదారులకు దాహం తీర్చలేని పరిస్థితి వేసవికాలంలో రోడ్డునా వెళ్లే బాటసారులకు విశ్రాంతి తీసుకోవడానికి వసతులు కూడా కల్పించలేని దుస్థితి ప్రకృతినీ కాపాడండి అంటూ పర్యాటక ప్రాంతాలని వందల చెట్లను నేలమట్టం చేస్తున్న ఫారెస్ట్ అధికారులు.

ఏటూరు నాగారం నుంచి పసర వరకు రోడ్డుపై కోతులు ఆహారం లేక తల్లడిస్తున్న పట్టించుకోని ఫారెస్ట్ అధికారులు ప్రతిరోజు వాహనాల క్రింద పడి రోజు వందలాది కోతులు మృత్యువాత పడుతున్న పట్టించుకోని అధికారులు వీటిని మాత్రం దూరం పెడుతూ చెక్ పోస్ట్ ల పేరుతో వాహనదారుల జెబులు కొడుతున్న వైనం

ఫాస్ట్ ట్రాక్ పేరుతో ములుగు జిల్లాలో ఫారెస్ట్ చెక్ పోస్ట్ ల వద్ద వసూలు చేస్తున్న డబ్బులపై ఆరా తీయాలని ఏసీబీ అధికారులను కోరుతున్న వాహనదారులు

# బహిరంగ ప్రదేశంలో చెత్త వేస్తే జరిమానా.. మేయర్ మహంకాళి స్వామి



**పెద్దపల్లి, జూన్ 6, ప్రజాబలం ప్రతినిధి :** బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేసినవారికి జరిమానా విధించాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి ఆదేశించారు. వార్డు సందర్శనలో భాగంగా శనివారం 56 వ డివిజన్లో డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య, స్థానిక కార్పొరేటర్ కొమ్ము స్వప్న వేణు తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలువల్లో పూడిక తీస్తున్న క్రమంలో ఎక్కువగా ఇంట్లో నుండి వెలువడుతున్న చెత్త కనిపిస్తున్నాదని అన్నారు. పరుపులు, టైర్లు ఇతర వస్తువులు పడవేస్తుండడంతో అడ్డుపడి నీరు సాఫీగా ప్రవహించకుండా నిలిచిపోతున్నదని అన్నారు. తద్వారా ఇళ్లలోకి వరద నీరు వస్తున్నదని అన్నారు. వరద ముప్పు నివారించడానికి కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి డ్రెయిన్లు నిర్మిస్తున్నా ఇంట్లో నుండి వెలువడుతున్న చెత్త అడ్డుపడి ప్రయోజనం లేకుండా పోతున్నదని అన్నారు. మెప్మా ఆర్ పి లు, స్వశక్తి మహిళలు చెత్త బయట పడవేయకుండా ఇంటింటా అవగాహన కల్పించాలని అన్నారు. కాగా ఈ సందర్భంగా శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ చేపటీ తిలక్ నగర్ లో ప్రవహిస్తున్న మేజర్ నాలాలో పూడిక తొలగించారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు ,నగర పాలక సంస్థ టి పి ఎస్ నవీన్, సూపర్ వైజర్ సంపత్ , మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను పరిశీలించిన

# పంచాయతీ సెక్రెటరీ మధుకుమార్



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి జూన్ 06 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:** పుల్కల్ మండల పరిధిలో గల ఎస్,ఇటిక్యాల, గ్రామపంచాయతీ కార్యదర్శి అరవింద్, బదిలీ పైన కల్లేరు, మండలం కోనాపూర్, గ్రామానికి వెళ్లడంతో, పుల్కల్ మండల్ ముదిమాణిక్యం, గ్రామంలో ఇప్పటివరకు పంచాయతీ కార్యదర్శి గా పనిచేసినటువంటి,మధు కుమార్, బదిలీపైన యస్, ఇటిక్యాల,గ్రామానికి రావడం జరిగింది, అయితే ఆయన గ్రామ ప్రజలను కలిసి మాట్లాడుదామంటే, గ్రామంలోని ప్రజలు, ఉపాధి హామీ పనులకు వెళ్లడం వలన అతనికి వీలుపడనందున, తానే స్వయంగా, ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రదేశానికి వెళ్లి, ఉపాధి హామీ, కూలీలతో మాట్లాడి తనను పరిచయం చేసుకొని, కూలీలతో మాట్లాడుతూ, ఎవరైనా గ్రామంలోని పింఛన్ల కొరకు దరఖాస్తు చేసుకొని వారు ఉంటే, దరఖాస్తు వెంటనే చేసుకోవాలని, నేను ప్రతిరోజు గ్రామపంచాయతీ వద్ద మీకు అందుబాటులో ఉంటానని కాబట్టి ఎవరైనా దరఖాస్తు చేసుకొని వారు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ మధుకుమార్,తో పాటు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ జి, సూర్రెడ్డి మరియు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు...

# పర్యావరణ పరిరక్షణ పై ర్యాలీ...




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 06(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/తారా ప్రభుత్వ కళాశాల,సంగారెడ్డిలో 99 రోజుల ప్రజా పాలన –ప్రగతి ప్రణాళిక లో భాగంగా రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు సహకారంతో కళాశాల ఎన్.ఎస్.ఎస్,ఎన్సిసి విభాగాలు మరియు జిల్లా కాలుష్య నియంత్రణ బోర్డు సంయుక్త ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ,సింగిల్ ప్లాస్టిక్ నియంత్రణ అనే అంశము పై ప్రజలలో అవగాహన కల్పించుటకు ర్యాలీని నిర్వహించడం జరిగిందని కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జగదీశ్వర్ మరియు జిల్లా కాలుష్య నియంత్రణ మండలి అధికారి,జిల్లా ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ ఎన్.విజయలక్ష్మి ఒక సంయుక్త ప్రకటనలో తెలిపినారు,ప్రజలలో ఘన వ్యర్థాల నిర్వహణ,సింగిల్ యూస్ ప్లాస్టిక్ పూర్తిగా నిషేధించడానికి సంబంధించి మరియు పర్యావరణంలో సమతుల్యతకు సంబంధించి ప్రజలలో అవగాహన కలిగించుటకు సంగారెడ్డి పట్టణంలో వివిధ కంపెనీలలో పనిచేసే సిబ్బంది, కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ,ఎన్సిసి క్యాడెట్లు తో అవగాహన ర్యాలీని నిర్వహించడం జరిగిందని జిల్లా కాలుష్య నియంత్రణ బోర్డు అధికారి ఎన్ విజయలక్ష్మి తెలిపినారు,జిల్లా కాలుష్య నియంత్రణ మండలి అధికారి ఎన్. విజయలక్ష్మి మాట్లాడుతూ భూమిపై ప్లాస్టిక్ వినియోగము పెరగడం వల్ల జంతు,జీవ,వృక్ష జాతులకు ప్రమాదం ఏర్పడి జీవరాశి మనుగడనే ప్రశ్నార్థకము అయిందని, సింగిల్ యూత్ ప్లాస్టిక్ పూర్తిగా మనము వాడకుండా ఉండి, భూమిలో సులభంగా కలిసిపోయే వస్తువులతో తయారయ్యే బ్యాగులను, ఇతర వస్తువులను వాడాలని తెలిపినారు. ప్రతి ఒక్కరూ చెట్లను నాటడం బాధ్యతగా పెట్టుకుని వాటిని సంరక్షించాలని,చెట్లు ప్రమాదకరమైన, క్యాన్సర్ కారకాలైన క్లోరో ఫ్లోరో కార్బన్లు, కార్బన్ మోనాక్సైడ్ వంటి విషవాయువులను పీల్చుకొని, జీవరాశికి మనుగడకు కావలసిన ఆక్సిజన్ ను వదులుతాయని, చెట్లను పెంచడం ద్వారా మాత్రమే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని తెలిపినారు. కొనసాగించగలిగే అభివృద్ధిలో భాగంగా మనం చెట్లను పెంచి, పర్యావరణాన్ని పరిరక్షించి, భవిష్యత్తు తరాలకు అందించాలని, అప్పుడే ఈ భూమిపై జీవరాశి మనుగడ కొనసాగలుగుతుందని తెలిపినారు .ఈ అవగాహన ర్యాలీలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ మరియు ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ జగదీశ్వర్, జిల్లా కాలుష్య నియంత్రణ మండలి అధికారి ఎన్. విజయలక్ష్మి, జిల్లా కాలుష్య నియంత్రణ మండలి అసిస్టెంట్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శిరీష, అసిస్టెంట్ ఎన్విరాన్మెంట్ సైంటిస్టులు శ్రీమతి పద్మ, సౌమ్య భవాని మరియు అపిటోరియా, కోవలంట్, హానర్స్ ల్యాబ్ ప్రైవేట్ లిమిటెడ్, ఎం.ఎస్. ఎన్. కంపెనీలకు సంబంధించిన సిబ్బంది, కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఎన్సిసి క్యాడెట్లు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు సైకిళ్ళు అందజేసిన జగ్గారెడ్డి...



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 06(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యం లో చిన్నారులకు విడతలవారీగా సైకిళ్ళ పంపిణీ కార్యక్రమం కొనసాగుతోంది,ఇప్పటి వరకు 400 మంది చిన్నారులకు సైకిళ్ళు పంపిణీ చేసిన జగ్గారెడ్డి శనివారం మరో 210 మంది చిన్నారులకు సైకిళ్ళు పంపిణీ చేశారు,చిన్నారుల్లో ఉత్సాహం,ఆరోగ్యం, చదువు పట్ల ఆసక్తి పెంచడమే లక్ష్యంగా జగ్గారెడ్డి ఈ కార్యక్రమం చేపడుతున్నారు,స్థానిక పిఎస్సార్ గార్డెన్ లో ఈ సైకిళ్ళ పంపిణీ కార్యక్రమం జరిగింది,ప్రతీ ఒక్క చిన్నారికి జగ్గారెడ్డి స్వయంగా సైకిల్ అందజేశారు,ఐదు సంవత్సరాలు మొదలుకుని 15 సంవత్సరాల వరకు ఉన్న పిల్లలకు సైకిళ్ళు అందజేశారు,చిన్నారులకు,బాలురకు, బాలికలకు ప్రత్యేకంగా సైకిళ్ళు అందజేశారు,గత వారం టోకెన్ లు ఇచ్చిన వారికి శనివారం సైకిళ్ళు పంపిణీ చేశారు,టోకెన్ లు లేని చిన్నారుల కు మరోసారి సైకిల్ లు పంపిణీ చేసేందుకు వీలుగా అందరి చిన్నారుల ఆధార్ కార్డు, పేరెంట్స్ ఫోన్ నెంబర్స్ తో కూడిన వివరాలు తీసుకోవాలని జగ్గారెడ్డి నిర్వాహకులకు సూచించారు. సైకిళ్ళు రాని చిన్నారులు ఎవరు ఆందోళన పడవద్దని, పేర్లు నమోదు చేసుకున్న వారందరికీ సైకిళ్ళు పంపిణీ చేస్తానని జగ్గారెడ్డి హామీ ఇచ్చారు,ఈ కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జార్జ్, టౌన్ ప్రెసిడెంట్ కిరణ్ గౌడ్,నాయకులు కూన సంతోష్, మహేష్ ,సుదీప్ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల సామాగ్రి భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా చూడాలి...

## ఈవీఎంల భద్రతకు అత్యంత ప్రాధాన్యత:: రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 06(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:** సంగారెడ్డి/ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, విశ్వసనీయత మరియు భద్రతను మరింత బలోపేతం చేయడంలో భాగంగా జిల్లా కేంద్రంలోని పాత డీఆర్డీఏ కార్యాలయ ఆవరణలో ఉన్న ఈవీఎం (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్లు) గోడౌన్‌ను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి శనివారం త్రైమాసిక తనిఖీ నిర్వహించారు,ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,అదనపు కలెక్టర్ టి.ఎల్. సంగీత పాల్గొన్నారు,గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఎన్నికల సంఘం నిబంధనల మేరకు గోడౌన్ సీళ్లను తెరిపించి,ఈవీఎంలు,బ్యాలెట్ యూనిట్లు,కంట్రోల్ యూనిట్లు,వీవీప్యాట్ యంత్రాలు మరియు ఇతర ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను క్షుణ్ణంగా పరిశీలించారు,యంత్రాల భద్రత, నిల్వ విధానం,రికార్డుల నిర్వహణ,భద్రతా ప్రమాణాల అమలు తదితర అంశాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు,ఈ సందర్భంగా సీఈవో సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల సామాగ్రి భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గోడౌన్ వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా పర్యవేక్షించాలని, భద్రతా సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు,ఈవీఎంలు మరియు ఇతర ఎన్నికల పరికరాల నిర్వహణలో ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని తెలిపారు,జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఈవీఎం గోడౌన్ నిర్వహణ,భద్రతా ఏర్పాట్లు,మాస మరియు త్రైమాసిక తనిఖీలు క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని తెలిపారు,ఎన్నికల సామాగ్రి భద్రతకు జిల్లా యంత్రాంగం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాజేందర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, తహసీల్దార్ జైరాం నాయక్, పోలీసు శాఖ, అగ్నిమాపక శాఖ అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సహజ ఉత్పత్తుల వినియోగంపై అవగాహన




**ములుగు జిల్లా ప్రజా బలం ప్రతినిధి జూన్ 06 ములుగు** 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక “ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక”లిలో భాగంగా, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి నోడల్ అధికారి శ్రీమతి వి. అరుణా దేవి,
ములుగు జిల్లా, ఎన్ఎస్ఎస్ జిల్లా కన్వీనర్‌తో సమన్వయంతో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల కలిగే హానికర ప్రభావాలపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి మరియు ఎస్ యు పి లకు ప్రత్యామ్నాయంగా సహజ ఉత్పత్తుల వినియోగాన్ని ప్రోత్సహించడానికి
6 జూన్ శనివారం ములుగు జిల్లాలో ర్యాలీ నిర్వహించారు.
ఈ ర్యాలీలో ములుగు జిల్లా ఎన్ఎస్ఎస్ కన్వీనర్ శ్రీ చ. ప్రసన్ కుమార్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీమతి ఉదయశ్రీ, ములుగు జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రోగ్రామ్ ఆఫీసర్ మహ్మద్ రఫీద్దీన్, జూనియర్ కళాశాల సిబ్బంది, విద్యార్థులు మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చురుకుగా పాల్గొన్నారు.
ప్రభుత్వ ఏరియా హాస్పిటల్, ములుగు జిల్లాకు చెందిన సుమారు 50 మంది సభ్యులతో ర్యాలీ నిర్వహించబడింది.
ర్యాలీ ములుగు బస్టాండ్ మరియు కలెక్టరేట్ మీదుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు వివిధ ప్రజా ప్రదేశాల గుండా సాగింది.
ఈ సందర్భంగా ప్లాస్టిక్ వ్యర్థాలపై ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు.

# అభివృద్ధి పథంలో యస్, ఇటిక్యాల గ్రామ పంచాయతీ



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి జూన్ 06 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా :** పుల్కల్ మండల పరిధిలో గల ఎస్, ఇటిక్యాల, గ్రామ పంచాయతీని, గ్రామ సర్పంచ్ కలాలి స్వప్న, సురేందర్ గౌడ్, గత గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం, గ్రామాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తున్నారు, గత (బిఆర్ఎస్) ప్రభుత్వం హయాంలో జరగని అభివృద్ధి పనులు గ్రామంలో ఇప్పుడు ఈ ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అభివృద్ధి పనులు జరుగుతున్నాయి, గ్రామంలోని మహిళలకు మహిళా సమైక్య సంఘ (డ్వాక్రా) భవన నిర్మాణం, అలాగే స్కూలు ప్రహరీ గోడ, అంగన్వాడి భవన నిర్మాణం, ముఖ్యంగా గ్రామంలోని సిసి రోడ్లు డ్రైనేజ్, పనులు, వీధి విద్యుత్ దీపాలు అలాగే గ్రామంలో త్రాగడానికి ఐజాల్ ఫిల్టర్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు, ,ఎప్పటికప్పుడు గ్రామంలోని డ్రైనేజీ శుభ్రత, ఇందిరమ్మ ఇండ్లు, ఇవన్నీ ప్రస్తుతం పనులు జరుగుతున్నాయి గ్రామ సర్పంచి స్వప్న సురేందర్ గౌడ్, గ్రామంలో కలియ తిరుగుతూ, గ్రామంలో ఎక్కడ ఏ సమస్య ఉన్నా వాటిని ప్రభుత్వ అధికారులసహకారంతో,పరిష్కరించే దిశగా ముందుకు సాగుతున్నారు

# ఏటూరునాగారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్ ప్రచారం




**ప్రజాబలం ప్రతినిధి జూన్ 6** ఏటూరునాగారం ప్రభుత్వ జూనియర్ కళాశాల గౌరవ ప్రిన్సిపాల్ బాదావత్ అశోక్ గారి సూచన మేరకు అధ్యాపక బృందం ఇంటర్ ప్రవేశాల కోసం విస్తృత ప్రచార కార్యక్రమం చేపట్టింది. ఈ సందర్భంగా అధ్యాపకులు ఊరుకొండ వెంకటేశ్వర్లు, బుర్రి రాజు, దొంతుల కృష్ణమూర్తి, పంది ఉపేందర్, మర్రి రాంబాబు గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి విద్యార్థులు, వారి తల్లిదండ్రులను కలుసుకున్నారు. కళాశాలలో అందుబాటులో ఉన్న విద్యా సౌకర్యాలు, అనుభవజ్ఞులైన అధ్యాపకులు, మెరుగైన ఫలితాలు, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు తదితర అంశాలను వివరించి కళాశాల ఔన్నత్యాన్ని తెలియజేశారు. అనంతరం ఆసక్తి గల విద్యార్థులకు ఇంటర్మీడియట్ ప్రవేశాలు కల్పిస్తూ అడ్మిషన్ ప్రక్రియను నిర్వహించారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసు

## విచారణకు హజరయిన ఎంపి చామల

హైదరాబాద్ ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో భాగంగా భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్రెడ్డి శనివారం సిట్ అధికారుల ఎదుట హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. “2023 జులైలో నేను టీపీసీసీ మీడియా కమిటీ ఛైర్మన్గా ఉన్న సమయంలో నా ఫోన్ ట్యాప్ అయిందని అధికారులు చెప్పారు. అప్పుడు పీసీసీ చీఫ్ రేవంత్రెడ్డికి సన్నిహితంగా ఉన్నాను. ఆయన టీమ్ సభ్యుడిగా ఉన్నందుకు నా ఫోన్ ట్యాప్ చేశారు.

# పేదల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోంది





**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి జూన్ 6 వెంకటాపురం**

అర్హులందరికీ సంక్షేమ పథకాల అమలు
భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే లక్ష్యం
వడ్డీ లేని రుణాలు, ఉపాధి అవకాశాలతో మహిళల స్వయం సమృద్ధి
మంత్రి దనసరి అనసూయ సీతక్క

99 రోజుల ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం బూర్గుపేట గ్రామంలోని ఆశ్రమ పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమంలో బూర్గుపేట, లక్ష్మీపురం, చక్రవర్తిపల్లి, అడవి రంగాపూర్, మల్లయ్యపల్లి గ్రామాల ప్రజల నుంచి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి లెనిన్ వత్సల్ టోప్పోతో కలిసి దరఖాస్తులను స్వీకరించారు.

ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం, భూ సమస్యల పరిష్కారం, మహిళల ఆర్థిక సాధికారత లక్ష్యంగా అనేక సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. గతంలో రేషన్ కార్డుల కోసం ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని, అర్హత కలిగిన కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసి సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కూడా విజయవంతంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.

భూ భారతి కార్యక్రమంలో భాగంగా వెంకటాపూర్ మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి భూ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టామని తెలిపారు. రామచంద్రాపురం ప్రాంతంలో దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న సుమారు 10 వేల ఎకరాల భూములకు సంబంధించిన సర్వే ప్రక్రియ పూర్తయిందని, అర్హులైన రైతులకు త్వరలోనే పట్టాలు అందజేయనున్నట్లు వెల్లడించారు. తిమ్మాపురం, పట్వారీపల్లె ప్రాంతాల భూ సమస్యలను కూడా త్వరితగతిన పరిష్కరించేలా అధికారులకు ఆదేశాలు ఇచ్చామని పేర్కొన్నారు.

మహిళల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, మహిళా సంఘాలకు రూ.10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని తెలిపారు. మహిళా సంఘాల ద్వారా ఆదాయ వనరులు పెంపొందించే కార్యక్రమాలకు ప్రోత్సాహం అందిస్తున్నామని పేర్కొన్నారు.

మహిళా సంఘాల బలోపేతానికి ప్రతి మండల సమాఖ్యకు బస్సులను అందించే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని, వాటి ద్వారా వచ్చే ఆదాయాన్ని గ్రామ స్థాయిలో మహిళలకు ఉపయోగపడే విధంగా వినియోగించుకోవచ్చని తెలిపారు. మహిళలే గ్రామాభివృద్ధికి ప్రధాన శక్తిగా నిలుస్తారని పేర్కొన్నారు.

ప్రజా దర్బార్‌లో అందిన ప్రతి దరఖాస్తును అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన వారికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్లు, సామాజిక భద్రతా పెన్షన్లు, రేషన్ కార్డులు, విద్యుత్, తాగునీరు, ఉపాధి హామీ, అంగన్‌వాడీ సేవలు వంటి అంశాలకు సంబంధించిన సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరిస్తున్నామని చెప్పారు. ప్రజా దర్బార్ ద్వారా అందిన దరఖాస్తులకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ అర్హులైన లబ్ధిదారులకు ఇళు ౣ, పెన్షన్లు మంజూరు చేస్తున్నామని వెల్లడించారు.

ఈ సందర్భంగా ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి లెనిన్ వత్సల్ టోప్పో మాట్లాడుతూ ప్రజల వద్దకే పాలనను తీసుకెళ్లాలనే ఉద్దేశంతో మండల స్థాయిలో ప్రజా దర్బార్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఐటిడిఏ పరిధిలో పరిష్కరించగల సమస్యలను ప్రాధాన్యత ఆధారంగా వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఐటిడిఏ ఆధ్వర్యంలో పలు నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. బ్యూటీషియన్, డేటా ఎంట్రీ ఆపరేటర్, స్టిచింగ్ అండ్ ఎంబ్రాయిడరీ వంటి కోర్సుల్లో శిక్షణ అందిస్తున్నామని, ఏటూరునాగారం, జాకారం, వరంగల్‌లోని యూత్ ట్రైనింగ్ సెంటర్లలో శిక్షణ తరగతులు కొనసాగుతున్నాయని వివరించారు.

శిక్షణ పొందే అభ్యర్థులకు ఉచిత వసతి, భోజన సౌకర్యాలు కల్పించడంతో పాటు శిక్షణ అనంతరం పరిశ్రమలు, ప్రైవేట్ సంస్థలతో అనుసంధానం కల్పించి ఉపాధి అవకాశాలు కూడా కల్పిస్తున్నామని తెలిపారు. గిరిజన యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సీహెచ్ మహేందర్ జీ., సంపత్ రావు, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, పంచాయతీరాజ్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, మండల తహసీల్దార్, ఎంపీడీవో, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ములుగు జిల్లాలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి సీతక్క

## ములుగును ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దడమే లక్ష్యం





**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి జూన్ 06**

ములుగుశనివారం ములుగు పట్టణంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో సీఆర్ఆర్ 2025-26 నిధులతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ములుగు పట్టణ పరిధిలో జాతీయ రహదారి-163 నుండి ఎరుకలవాడ వరకు రూ.6 కోట్ల 50 లక్షల వ్యయంతో రోడ్డు విస్తరణ, డివైడర్, సెంట్రల్ లైటింగ్ నిర్మాణ పనులకు, జాతీయ రహదారి-163 నుండి ఎస్సీ కాలనీ వరకు రూ.5 కోట్ల 75 లక్షల వ్యయంతో రోడ్డు విస్తరణ, డివైడర్, సెంట్రల్ లైటింగ్ నిర్మాణ పనులకు, అలాగే ములుగు పట్టణ తూర్పు ప్రాంతంలో రూ.5 కోట్ల 95 లక్షల వ్యయంతో అంతర్గత సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం ములుగు మున్సిపాలిటీ పరిధిలో పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నగరాభివృద్ధి నిధుల ద్వారా రూ.50 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న కల్వర్టుల నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ, ములుగు మున్సిపాలిటీగా ఏర్పడినప్పటి నుంచి పట్టణాన్ని మరింత సుందరంగా, ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

ములుగు పట్టణాన్ని అందంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దే లక్ష్యంతో చేపట్టిన మున్సిపల్ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పర్యాటకులను ఆకట్టుకునే విధంగా రామప్ప, జంగాలపల్లి, మేడారం ప్రాంతాల్లో అభివృద్ధి చేసిన జంక్షన్ల తరహాలో గట్టమ్మ జంక్షన్‌తో పాటు ములుగు బస్టాండ్, ప్రభుత్వ ఆసుపత్రి పరిసరాలు, ఎంఆర్‌ఓ కార్యాలయం, కలెక్టరేట్ ఎదురుభాగం వంటి కీలక ప్రాంతాల్లో జంక్షన్ అభివృద్ధి పనులను చేపట్టనున్నట్లు తెలిపారు.

పట్టణ అభివృద్ధికి అనుగుణంగా భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని రింగ్ రోడ్ నిర్మాణ ప్రతిపాదనపై పరిశీలన జరుగుతోందని, కలెక్టరేట్, యూనివర్సిటీ, దేవగిరిపట్నం ప్రాంతాలను అనుసంధానించే రింగ్ రోడ్ మార్గాలపై పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖల అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించి అనుకూలమైన మార్గాన్ని ఎంపిక చేయాలని సూచించారు.

రైతులకు, ప్రజలకు, గృహాలకు నష్టం కలగకుండా రహదారి అభివృద్ధి చేపట్టడం ద్వారా పట్టణంలో భారీ వాహనాల రద్దీని తగ్గించడంతో పాటు ప్రత్యేక సందర్భాల్లో ట్రాఫిక్ మళ్లింపులకు కూడా సౌలభ్యం కలుగుతుందని పేర్కొన్నారు.

ప్రజాప్రతినిధులు, మున్సిపల్ కౌన్సిలర్లు తమ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ప్రత్యేక శ్రద్ధ చూపి, నాణ్యతతో సకాలంలో పూర్తి అయ్యేలా సహకరించాలని కోరారు.

ములుగు జిల్లా పర్యాటక ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని పట్టణాన్ని ఆధునిక మౌలిక వసతులతో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, మున్సిపాలిటీ చైర్‌పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, మున్సిపల్ కమిషనర్ సంపత్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఆసియా షాహిన్, కౌన్సిలర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, కో-ఆప్షన్ సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బుట్టాయిగూడెం గ్రామ పంచాయతీలో మండల అధికారులతో కలిసి గ్రామ సభ నిర్వహించిన బుట్టాయిగూడెం సర్పంచ్ జాడి రాంబాబు





**ఏటూరు నాగారం డివిజన్ ప్రజాబలం ప్రతినిధి జూన్ 06** 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈరోజు కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెం గ్రామ పంచాయితీలో మంత్రివర్యులు సీతక్క గారి ఆదేశాల మేరకు మండల అధికారతో కలిసి గ్రామ సభ నిర్వహించిన బుట్టాయిగూడెం సర్పంచ్ జాడి రాంబాబు

ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా మండల స్పెషల్ ఆఫీసర్ వెంకట్ నారాయణ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సర్పంచ్ జాడి రాంబాబు మాట్లాడుతూ ఈ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బుట్టాయిగూడెం గ్రామ పంచాయతీలో అన్ని డిపార్ట్మెంట్స్ అన్ని రంగాలలో అభివృద్దే ధ్యేయంగా మంత్రివర్యులు సీతక్క గారి చొరవతో అన్ని శాఖలో బుట్టాయిగూడెం గ్రామ పంచాయతీ ముందుకు వెళ్తుంది అన్నారు మహిళ సమాఖ్య భవనం, అంగన్వాడీ భవనాలు రోడ్స్, బుట్టాయిగూడెనికి కేటాయించడం జరిగింది ప్రజల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ప్రజా ధర్బార్ 99 రోజుల ప్రజా పాలనా నేరుగా అధికారులను ప్రజల దగ్గరకు పంపించి ప్రజల సమస్యను తెలుసుకోవడం ప్రభుత్వం మంచి కార్యక్రమం పెట్టడం చాలా మంచి కార్యక్రమం అని ప్రభుత్వనికి మరియు మంత్రివర్యులు సీతక్క గారికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసారు.

అంగన్వాడీ మరియు బడి బాట ర్యాలీ తియ్యడం జరిగింది

అంగన్వాడీ కేంద్రాలు ద్వారా చిన్నారులు, గర్భిణీలు,బాలింతలకు అంగన్వాడీ లబ్ధిదారులకు అందించే పోషకహారాలను మరింత నాణ్యమైన పోషకహారం పెట్టలని ప్రభుత్వం అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటుంది, క్షేత్రస్థాయిలో ఎలాంటి లోపాలకు తావులేకుండా చర్యలు తీసుకోవాలి మంత్రివర్యులు సీతక్క (డి డబ్ల్యు ఓ)లతో వీడియో కాన్ఫిరెన్స్ సమీక్షలు చేస్తున్నారు అని అన్నారు

అలాగే 05 సంవత్సరాలు నిండిన చిన్నారులు ప్రతి ఒక్కరు బడి బాట పట్టేలా తల్లితండ్రులు చూడాలి విధ్యా పట్ల ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రేద్దతో ఒక శిత్తశుద్ధితో విధ్యపై విద్యార్థుల చదువుకై అన్ని రకలుగా ప్రభుత్వం సకరిస్తుంది అని 5 సం"నిండిన ప్రతి ఒక్క చిన్నారులను బడికి పంపాలని బుట్టాయిగూడెం లో ర్యాలీ తియ్యడం జరిగింది.

ఈ కార్యక్రమం మండల స్పెషల్ అధికారి వెంకట్ నాయకులు, డిప్యూటీ తహసీల్దార్, ఏపీవో పాఠశాల హెచ్ఎం, ఏ ఈ ఓ కళ్యాణి, సూపెర్వేజర్ ,బుట్టాయిగూడెం పంచాయతీ సెక్రటరీ, మేడారం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ గంగలక్ష్మి,గ్రామ వార్డు మెంబెర్స్, ఆశ వర్కర్స్, అంగన్వాడీ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది, ఖీూ,గ్రామ పెద్దలు, గ్రామ యువకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com